ఆంధ్ర సచిత్ర వారపత్రిక

8-4-83
150 పైసలు




ప్రకృతి గాలి కదలికలను
పొందికగా అమర్చాం వేం
ప్రకృతి యొక్క వరం :
అందాల ఆకర్షణల పోలార్ ఫ్యాన్
మీకు ఇస్తుంది ప్రకృతి యొక్క తాజా
గాలులను. ప్రకృతి గాలుల అనుగుణాల
తయారింపు వలననే ఈ మందమంద
మైన గాలి సంచలిస్తుంది.
పనితనంలో సామర్ధ్యత :
దీనిలో ప్రతి విడి భాగం అత్యధిక
జాగ్రత్తలతో ఎంచబడింది, దృఢ
నిశ్చయంతో ఇది అమర్చబడుతుంది.
మరియు కనీసం 101 కఠిన
నిర్ధారణ చేయబడిన తరువాతనే ఈ
ఫ్యాన్ మీకు అందించబడుతోంది—
కలకాలం మీకు స్నేహితునిగా
ఉండాలని.
రెండు బాల్ బేరింగుల అమరికతో శక్తి
సామర్థ్యమైన మోటార్, (పింపిరి)
త్రుప్పు పట్టని అల్యూమినియమ్ బ్లేడులు
మరియు మంచి నాణ్యమైన రెగ్యులేటర్
—సంవత్సరం పొడుగునా బహుగా
అత్యంతంగా పనిచేసే హామీ నిస్తుంది.
పోలార్

Artex-M-PF



పెంపుడు కొడుకు

నటి "ముచ్చెర్ల అరుణ" ముఖ చిత్రం ముగ్ధ మనోహరంగావుండి మా మనసుల్ని రంజింపచేసింది "పెంపుడు కొడుకు" కథ మాకు నచ్చింది

జి వి కృష్ణారావు ,శర్మ (రాజమండ్రి)

జీవిత సమరం

18—3—83 నాటి అరుణ ముఖ చిత్రం ఎంతగానో ఆకట్టుకొంది జీవిత సమరం సీరియల్ ను మంచి రసవత్తరంగా కొనసాగించుచున్న వరలక్ష్మి దేవి గార్కి మా హృదయ పూర్వక కుసుమాంజలి

ద్విభాష్యం కామేష్ బాబు (మొగల్తూరు)

ముగింపు బాగుంది

18—3—83 వ తేదీ పత్రిక ముఖచిత్రం నటి అరుణ ముచ్చటగా ఉంది పెద్దకథ అడ్డదారులు ముగింపు చాలా బాగుంది

కొడాలి వెంకటేశ్వరరావు (ముదినేపల్లి)

కొత్త గొంతులు

"క్రొత్త గొంతులు" చాల బాగుంది దిగంబర కవిత్వం గురించి చాలా చక్కగా వర్ణించారు

ఎస్ వి శ్రీనివాస రావు (శ్రీకాకుళం)

ఏ జాతి నాగరికతో

18 3—83 "ఆంధ్ర సచిత్రవారపత్రిక" కథల్లో "ఏజాతి నాగరికతో" చిన్నదైనా అర్థవంతంగా వుంది

వి నాగేష్ (ఖుర్దారోడ్)

హిందూ ముస్లింల దర్గా

18—3—83 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముచ్చెర్ల అరుణ ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో హిందూ ముస్లిమ్ల దర్గా వ్యాసం ప్రశంసనీయకంగా ఉంది ఈ వ్యాసం చాలా బాగుంది వ్యాసకర్తకు మా అభినందనలు

విశాఖ, ఇతరులు (విశాఖపట్నం)

న్యూఢిల్లీ లేఖ

18—3—83 నాటి ఆంధ్ర సచిత్రవార పత్రిక ముఖచిత్రం నటి "అరుణ" చాల ఆకర్షనీయముగా, కన్నుల పండుగగా యున్నది పత్రిక తెరవగానే చదివిన "న్యూఢిల్లీ లేఖ" చాలబాగుంది

పుష్పా, డి రవిప్రసాద్ (కేసముద్రం)

* * *

18—3—83 వ తేదీతో వెలువడిన "ముచ్చెర్ల అరుణ" పత్రిక ముఖచిత్రం ఎంతో "నయనానందకరంగా" ఉండి, ముచ్చట గొలిపింది భారత దేశ సంఘటిత చరిత్రను, రాజకీయ దుర్యోధనులను దులిపేస్తున్నది డా జయ్ దుభాషి ఎలా ఉంటారన్న, నా కోర్కెను మీరు నెరవేర్చినందులకు అభినందనలు న్యూఢిల్లీ లేఖ "మెదడుకు మేత" వంటిది

పెన్మెత్స సూరిబాబు, ప్రభాకర్ రాజు (హైదరబాదు)

* * *

డాక్టర్ జయ్‌దుబాషి గారి "న్యూఢిల్లీ లేఖ" చాలా ఆసక్తికరముగా ఉన్నది ఎన్నో తెలియని విషయాలు తెలుసుకుంటున్నాము

ఎమ్ ఆర్ కె పరమహంస (కాకినాడ)

తీరని లోటు

"డోలాయమాన స్థితిలో ఉన్న మన సమాజం" డాక్టర్ జయ్‌దుబాషిగారి న్యూఢిల్లీ లేఖ చాలా వాస్తవంగా వుంది

ఆంధ్రుల అభిమాన రచయిత్రి శ్రీమతి మాదిరెడ్డి సులోచన, రచయిత శ్రీ పాలగుమ్మి పద్మరాజు గార్ల మరణాలు పాఠకలోకానికి తీరని లోటు

గట్టి విజయలక్ష్మి (నర్సిపూడి)

ఇ 'వేమన' పద్యాలు

"ఇ" వేమన పద్యాలు వ్యంగ్యంగాను, అర్థవంతంగా ఉంటున్నాయి

బిరుదురాజు సతీష్‌కుమార్‌భట్ (కాజీపేట)

* * *

ఈ వారం "ఇ" వేమన పద్యాలు కార్టూన్ ఎంతో నీతిని, పిసినారి లోభిత్వాన్ని కలిపి హర్షింపదగినదిగా వుంది

షేక్ మస్తాను (ముమ్మలనేనివారిపాలెం)

* * *

"ఇ" వేమన పద్యాలు "వ్యక్తిగతం" శీర్షికలు నన్ను ఎంతో ఆకట్టుకున్నవి

పి వి సూర్యనారాయణ (వెదురుపాక)

తొయ్యలి కట్టిన తొలిచీర

కలవకొలను సదానందగారి రచన "తొయ్యలి కట్టిన తొలిచీర" కథ బాగుంది

"లియో" టి ఆర్. విజయ చంద్రా రెడ్డి (పేలేరు) *

త్వరలో ప్రారంభం!

కొత్త సీరియల్ నవలలు

తిరుచరణాలు

రచన:

లల్లాదేవి

*

ఇది మేఘసందేశమా...

రచన:

వక్కలంక పద్మావతి

ఆంధ్రసచిత్రవారపత్రిక


వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం. 8–4–'83
దుందుభినామ సం॥ ఫాల్గుణ శు॥ దశమి
సంపుటము 75 : సంచిక 32
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
విడి ప్రతి వెల	రు	1–50
ఆరుమాసాల చందా	రు	42–90
పోస్టులో ఏడాది చందా	రు	85–80

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

(ఫోటో: పి. రవిచందర్)

* లోకంపోకడ — డామెక్ *



అంతా నాయకులే, అన్నీ సమస్యలే...

న్యూఢిల్లీ లేఖ



డా॥ జయదుబాషి

"ఏమిటి హరేకృష్ణ వాళ్లు ఢిల్లీ వచ్చారా ?" అనుకున్నాను. ఎక్కడ చూసినా తటస్థదేశాల సమావేశం పోస్టరులే హరేకృష్ణ వాళ్లకి మార్చి నెల ప్రాంతంలో ఏదో హడావుడి చెయ్యటం పరిపాటే. ఈ కాలంలో ఉత్సవాలు, భజనలు కొంచెం అధికంగానే ఉంటాయి. ఈ చలికాలంలో చురుకుగా ఉంటే దేహానికి మంచిది కదా ?

కాదు. హరేకృష్ణ ఉద్యమం కాదు హరేకృష్ణ వాళ్లని అరెస్టు చేసి ఊరి బయటికి పంపేశారు అలాగే చాలా మందిని పంపేశారు హరేకృష్ణ వాళ్ల బదులు ఎవరో 4000 మంది రాజధానికి వచ్చి ఒక శిఖరాగ్ర సమావేశంలో పాలుగొంటున్నారట వస్తున్నారు బాగానే ఉంది కాని, ఎందుకు వస్తున్నారు ? వాళ్లు ఇళ్లు వదిలి ఇంత దూరం రావటానికి కారణం ఏమిటి ? ఇంటి పోరు ఎక్కువగా ఉందా ? లేకపోతే ఇన్‌కమ్‌టాక్స్ వాళ్ల బెడదా ? అడిగి తెలుసుకుందాములే — అనుకుని విజ్ఞాన్‌భవనానికి బయలుదేరాను.

మొట్టమొదట నాకు కనిపించిన ఆయన జియా-ఉల్-హక్ అప్పుడే ఒక కోడిని పూర్తి చేసి పళ్లెం నిండా అయిస్‌క్రీమ్ పెట్టుకుని తినటానికి సిద్ధంగా ఉన్నారు

"మీ రంతా ఎందు కిక్కడికి వచ్చారు ? మీ ఇంటిలో పేచీలేమయినా వచ్చాయా ?" అని అడిగాను

"అదేమీలేదు అసలు, పాకిస్తాన్‌లో మేమే ఒక తటస్థ ఉద్యమాన్ని నడుపుతున్నామే ! మేము మా ప్రజల విషయంలో పూర్తిగా తటస్థంగా ఉంటాము కదా ! ఒకళ్లతో ఒకళ్లు మాటలాడవే మాటలాడుకోము కదా ! నేను ఎవరినయినా కలిసే చాలా కాలం అయింది నేను టెలిఫోన్‌లో మాత్రమే మాటలాడుతాను అదీ స్పెషల్ టెలిఫోన్‌లో ఆ టెలిఫోన్‌లో నేను మాటలాడేది అవతలి వాళ్లు వింటారు కాని వాళ్లు చెప్పేది నాకు వినపడదు ! అందుకని నేను చెప్పినట్లు వాళ్లు వినాలి అంతా బాగా ఉంది"

"మా దేశం లాగే ఉందే !" అన్నాను "శ్రీమతి గాంధీ అందరితో మాటలాడరు ఒక్క విదేశాల వాళ్లతో మాత్రమే అప్పుడప్పుడు వెళ్లి వోటుల కోసం ప్రచారం చేసి వస్తూ ఉంటారు తరుచు ఓడిపోవడంతో ఇదీ అంత సరదాగా ఉన్నట్లు అనిపించదు..."

"ఆవిడ మా పద్ధతి అనుసరించాలి పాకిస్తాన్‌లో ఎన్నికలే లేవు కదా ? ఈ ఎన్నికలు జనానికి అసలు అనవసరం వాటి వల్ల పేచీ తప్ప ఇంకేమి లేదు. ఈ ప్రపంచంలో కెల్లా ఎక్కువ ప్రజాస్వామ్యం కల సోవియెట్ యూనియన్‌లో ఎన్నికలే లేవు తెలుసా ? ఉండండి శ్రీమతి గాంధీతో చెబుతాను మేమంతా కలిసి ఎన్నికలని శాశ్వతంగా రద్దు చెయ్యాలని ఒక తీర్మానం చేసుకుంటాము అప్పుడు క్యూబాలాగ అసలయిన ప్రజాస్వామ్యం కాగలము. ఇంగ్లాండు లాగ దొంగ ప్రజాస్వామ్యం కాము. ఇంగ్లాండులో తరచు ఎన్నికలు పెడతారు. అది మంచి పని కాదు"

అప్పుడే కాస్‌త్రో లోపలికి వచ్చారు ఆయన కాల్చే చుట్ట పొగ వింత ఉందంటే ఆయన గడ్డం అంటుకుందనుకున్నాను

"కాస్‌త్రోగారూ, మీరు ఇక్కడికి ఎందుకు వచ్చారో చెప్పగలరా ?" అని అడిగాను.

"నా సమస్య పంచదారే"

"డయాబెటిస్ వచ్చిందా ?" అని ప్రశ్న వేశాను.

"అదేమీలేదు మా పంచదార నిలవలు పెరిగిపోయాయి కాని కొనేవాళ్లే లేరు"

"టీలో చక్కెర వేసుకుని తాగితే ?"

"టీ తాగరు"

"అదేమి ?"

"ఏమో ఎందుకో ! అందరూ ఇదే తంతు ఏమిటి ? ఎందుకు ? బాధ పడలేకనే భారతదేశానికి వచ్చాను ఇక్కడ అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ, అణ్వస్త్ర నిషేధం వగయిరాలని గురించి ఎంతసేపు మాటలాడినా ఎవరూ అడ్డురారు మా దేశంలో అయితే రొట్టె, పంచదార, వస్త్రాలు, ఇళ్ళని గురించి అడుగుతారు వాళ్లది చాలా సంకుచిత దృష్టి"

నేను వెళిపోతూ ఉండగా ఒక మనిషి ఎదురయ్యారు నేనే ఆంఫిబియా దేశం అధిపతిని, అన్నాడాయన ఆయన పట్టు, బంగారం బట్టలు వేసుకుని ఉన్నారు వేళ్ళకి ఓ డజను బంగారు ఉంగరాలు (మన జగన్నాథ్ మిశ్రా లాగే) తల మీద వెంట్రుకలే లేవు. మా దేశం జనాభా 20 అన్నారు

"20 మిలియన్‌లు కాదూ ?" అన్నాను

"కాదు, కాదు వట్టి 20 మాత్రమే మావి 4 ద్వీపాలు. ఒక్కొక్క లంకకీ 5 మంది జనాభా"

"ఇంతదూరం వచ్చారెందుకు ?"

"మాకు రవణా సమస్య ఒకటి వచ్చింది విమానం కొనుక్కుందామని వచ్చాము"

"మేము విమానాలు తయారు చెయ్యమే!"

"చెయ్యరని నాకూ తెలుసు అసలు నేను ప్రపంచ బాంకుకి వెళ్ళాను ఆ తర్వాత అంతర్జాతీయ ద్రవ్యనిధికి వెళ్ళాను మిమ్మల్ని కలుసుకోమన్నారు. మీరు తీసుకున్నంత అప్పు ఇంకెవరూ తీసుకోలేదుట అప్పి లోతులూ మీకు తెలుసుట కదా ?"

"సరేకాని అప్పుని ఎలాగ తీరుస్తారు ?"

"మీరెలాగ తీరుస్తారు ? మీ దగ్గరా ధనం లేదు, మా దగ్గరా లేదు అందుకనే ఈ తటస్థదేశాల సమావేశంలో కూర్చుని ఏమిచెయ్యాలో తేల్చుకుందాము ఎవరిదగ్గరా

న్యూఢిల్లీ లేఖ

ధనంలేదు కాని, అందరికీ విమానాలు, చోదితాస్త్రాలు, మిలిటరీ నావలు, ఉపగ్రహాలు కావాలి వర్తమానదేశాల మేమో ఇవన్నీ మనకి ఎంతయినా అవసరం !"

అప్పుడే శ్రీమతి గాంధీ వచ్చారు తటస్థ దేశాల సమావేశం ముగిసిన తరువాత వెలువరించే ప్రకటన పాఠం ఆమె చేతిలో ఉంది అందరికీ దానిని చూపించి వాళ్ళ సంతకాలు తీసుకుంటున్నారు.

"నాకూ ఆ పాఠం చూపిస్తారా ?" అని అడిగాను దానిని తయారు చేసిన వారు నట్వర్ సింగ్ కాదు. ఈ సభ కోసం అదెకి తీసుకున్న ఒక విదేశీ కంప్యూటర్ వాడి దానిని తయారుచేశారు. అందులో తటస్థవిధానం గురించి, ఇతరుల వ్యవహారాలలో కలుగచేసుకోరాదన్న సిద్ధాంతాన్ని గురించి ఏమీలేదు. అందులో ఉన్న దాని సారాంశం ఇది

"ఇక్కడ మాకు సరదాగా గడిచింది. ఆహారం బాగా ఉంది కావాలిసినంత సావాసం వాతావరణం బాగా ఉంది. అన్నిటి కన్నా ముఖ్యం — భారతదేశం అన్ని కర్చులూ భరించింది పీటికోసం అంతర్జాతీయ ద్రవ్యనిధి వారు ఇంకొక పెద్ద ఋణం ఇస్తారని ఆశిస్తున్నాము."

వెండికంచం

అవధానుల విజయలక్ష్మి



సంధ్య చీకట్లు ముసురు కొంటున్నాయి.

"ఈయనింకా రాలేదేమిటి చెప్మా!" అనుకొంది సుశీల వీధి గది కిటికీలోంచి రోడ్డు మీదికి చూపు సారిస్తూ.

అల్లంత దూరంలో నీరసంగా సైకిలీడ్చు కొంటూ వస్తున్న గోపాలాన్ని చూడగానే తేలిగ్గా శ్వాస వదిలింది.

కిటికీ దగ్గర్నుంచి వెళ్లి తలుపు తీసింది. గోపాలం సైకిల్ని గది ముందున్న చిన్న వరండాలో పెట్టేసి లోపలికొచ్చి అక్కడున్న చెక్క కుర్చీలో అలసటగా వాలిపోయాడు. అతని మొహం చూడగానే తెలిసిపోయింది వెళ్ళిన పనేమయిందో.

"ఏమండీ ఎక్కడా అప్పు దొరకలేదా?" ఆశగా అడిగింది అతను లేదంటాడని తెలిసినా

"తెలిసిన వాళ్ళందర్నీ అడిగాను సుశీ! ఇప్పటికే సగం మంది స్నేహితుల దగ్గర అప్పు చేసేశాను. వెలాఖరు రోజులు కదా! అందరి దగ్గరా జేబులు ఖాళీయే" దిగులుగా చెప్పాడు

నిట్టూర్పు నణుచుకొంది సుశీల

"అత్తయ్యగారి మందులయిపోయి అప్పుడే వారంరోజులకి పైనే అయిపోయింది. డాక్టరు చెప్పినట్లు మనం టానిక్కులూ, పళ్లూ, పాలూ కూడా ఇవ్వకపోతే ఎలాగండీ!" వణుకుతున్న గొంతుతో అంది సుశీల

ఆమె వైపు చూడానికి మొహం చెల్లనట్లు వెనక్కు తిరిగి చొక్కా విప్పి మేక్కు తగిలించే పనిలో మునిగిపోయాడు గోపాలం

గదిలోకి పరుగెత్తుకొచ్చింది ఆరేళ్ళ పాప.

"అమ్మా ఇవాళైనా మజ్జిగన్నం పెడతావా లేదా? రోజూ ఆ వెధవ చారూ అన్నం చికాకేస్తోంది" బుంగమూతి పెట్టి గట్టిగా అంది

చప్పున పాప నోరు మూసేసింది సుశీల. కాని ఆ మాటలు ఎవరికైతే వినపడ కూడదనుకొందో వారికి వినపడనే వినపడ్డాయి — పక్కగదిలో నులక మంచం మీద పడుకొన్న పార్వతమ్మ నిట్టూర్చింది

"మా పాప మంచిది కదూ! ఇవాళ ఎంచక్కా చారూ అన్నం తినేస్తుందట. ఇవాళ కొత్తిమీర, ఇంగువ వేసి ఎంత బాగా పెట్టాననుకొన్నావ్! నీకు బాగా నచ్చుతుంది రేపట్నించి మజ్జిగ వేస్తానుగా" పాపని దగ్గరకు తీసుకొని బుజ్జగిస్తూ అంది

"పో అమ్మా వారం రోజుల్నుంచి ఇలాగే అంటున్నావ్! ఇవాళ మా టీచరేమందో తెలుసా! 'నీకు మీ అమ్మ సరిగా తిండి కూడా పెట్టదేంటి ఇంత సన్నగా ఉన్నావు! రోజూ పాలు తాగు' అంది తెలుసా! నువ్వేమో మజ్జిగైనా పొయ్యవు మా స్కూల్లో పిల్లలందరూ నా బట్టల్ని చూసి ఎంత వెక్కిరిస్తున్నారో తెలుసా! నా కివాళ బోల్డు ఏడుపొచ్చింది" ఏడుపు గొంతుతో గబగబా చెప్పేసింది పాప

సుశీల గాభరాగా చూసింది పక్కగదిలో అత్తగారికి ఈ మాటలు వినబడకూడదు!

"ష్ మెల్లిగా మాట్లాడమ్మా! అవతలి గదిలో నాయనమ్మ పడుకొన్నారు"

పాప కోపంతో కాళ్లు తపతప కొట్టుకొంటూ బయటకు పరుగెత్తింది

సుశీలా, గోపాలం ఒకరి మొహం ఒకరు చూసుకొన్నారు మనస్సులో సుళు తిరిగే బాధని అణిచేసుకోడానికా అన్నట్లు ఇద్దరు ఒక్కసారే నిట్టూర్చారు

సుశీల గది బయటకు నడిచింది — అత్తగారికి భోజనం పెట్టడానికి.

వంటింట్లో పీటవేసి తళతళ తోమిన ఇత్తడి గ్లాసుతో నీళ్ళు పెట్టింది ఆ తర్వాత

కిడగ్గదిలోని పాతచెక్క బీరువా లోంచి వెండికంచం తీసి పైటతో తుడిచి వంటింట్లో పీట ముందు పెట్టింది

"అత్తయ్యా భోజనానికి లేవండి" అంది మృదువుగా అత్తగారు పడుక్కున్న మంచం దగ్గరికొచ్చి

నీరసంగా లేచి కూర్చుంది పార్వతమ్మ. ఆవిడ రెండు భుజాల కింద చేతులు వేసి వంటింట్లోకి నడిపించుకెళ్ళింది సుశీల.

వంటింట్లో పీటమీద కూర్చోందిక్కూడా ఓపిక లేనట్లు గోడకి నీరసంగా చేరబడి పోయింది పార్వతమ్మ సుశీల వేడి వేడి అన్నం రెండు గరిటెలు కంచంలో వడ్డించి చారు పోసింది

అన్నం కలుపుకొని ముద్ద నోట్లో పెట్టుకొని అంది పార్వతమ్మ "ఇవాళ చారు బ్రహ్మాండంగా ఉందే అమ్మాయి."

అలా అంటే దానికర్థం సుశీలకు తెలుసు. జాలిగా ఆవిడ మొహం వైపే చూస్తూ విసినకర్రతో విసరసాగింది

చారు అన్నం అయిపోయింది. మళ్ళా అన్నం వడ్డించి చిన్న గిన్నెలో మజ్జిగ తెచ్చింది

"ఇవాళ చారు బాగుందన్నాను కత్తల్లీ! మరోసారి తినాలని బుద్ధి పుడుతోంది ఇవాళ్టికి మజ్జిగొద్దులే. మళ్ళా చారు పొయ్యి"

నిస్సహాయంగా చూసింది సుశీల.

"ఇలా మొండికేస్తే ఎలా అత్తయ్యా? డాక్టరేం చెప్పారు! వేడిచేసే పదార్థాలు ఎక్కువగా తినొద్దని చెప్పలేదూ? రోజూ ఎక్కువగా మజ్జిగన్నం తినమని చెప్పలేదూ!" బతిమాలుతున్న కంఠంతో అంది సుశీల

"ఏది మంచిదో ఏది చెడ్డదో నాకు తెలుసునే తల్లీ! నువ్వింకా బలవంతం చేస్తే ఈ అన్నం కూడా తినడం మానేస్తాను" ధృఢంగా అంది పార్వతమ్మ ఆవిడ పట్టుదల సుశీలకి తెలుసు అందుకే చేసేదిలేక మళ్ళా చారు పోసింది చారు కలుపుకొంటూ ఆజ్ఞాపిస్తున్నట్లు అంది పార్వతమ్మ

'చూడూ! ఆ కాస్త మజ్జిగలోనూ నీళ్ళు కలిపేసి రేపు ఏ మజ్జిగ పులుసో చేస్తే ఊరుకోను ఇవాళ అదంతా పాపకు వెయ్యాల్సిందే!"

అలాగే అన్నట్లు తలూపింది సుశీల. అలా తలూపుతున్నప్పుడు కళ్ళలో నిలిచిన కన్నీటి బొట్లు ఎక్కడ ఆ చిన్న మజ్జిగగిన్నెలో పడతాయోనని చప్పున మూత పెట్టేసింది, ఆ మూత మీదే రాలాయి టప్‌టప్ మని రెండు బొట్లు

*　　*　　*

"ఇక లాభం లేదండీ, నేను కూడా ఏదో విధంగా సంపాదిస్తేకాని సంసారం హాయిగా గడిచేట్టు లేదు" అంది సుశీల రాత్రి గోపాలానికి పక్కమీద దుప్పటి దులిపి పరుస్తూ.

"కుట్టుమిషన్ గురించేగా నువ్వంటున్నది?" అడిగాడు గోపాలం పక్కమీద నడుం వాలుస్తూ

"అవునండీ సంపాదించిన డిప్లొమా ఊరికే పడుంది కుట్టు నేర్చుకొనే రోజుల్లో నా పనిని అందరూ ఎంత మెచ్చుకొనేవారో! ఇప్పుడా విద్యంతా వృథాగా పోతోంది ఇక్కడ దగ్గర్లో ఎవరూ మంచి టైలర్ లేడు కూడానూ అందరూ టెయిలర్ గురించి టవునుకెళ్తూ ఎన్ని బాధలు పడుతున్నారో మొన్న పక్కింటి మీనాక్షమ్మ ఏకరువు పెట్టింది, ఫాంట్లు షర్టులతో సహా అన్నీ బాగా కుట్టగలను కదా! ఒక్క కుట్టుమిషన్ పెట్టుకుంటే చాలు హాయిగా నెలకో రెండు వందలైనా కళ్ళజూడొచ్చు" సుశీల గొంతులో ఆశ తళుక్కుమంది

"నాకు తెలుసు సుశీ! పెళ్ళయిన దగ్గర్నుండీ దాని గురించి ఎంత ప్రయత్నిస్తున్నానో నీకూ తెలుసుగా! నా కొచ్చే నాలుగొందలూ ఇంటి ఖర్చులకే బొటా బొటిగా సరిపోతున్నాయి ఇంక మిషన్ గురించి పన్నెండు వందలెక్కడనుంచి తేను పోనీ ఏ బంగారమో కుదువ పెట్టడమో అమ్మడమో చేద్దామన్నా ఇంట్లో చిన్నమెత్తు బంగారం కూడా లేదాయె! పాప పుట్టినప్పుడు సిజేరియన్ ఆపరేషన్‌కు, హాస్పిటల్ ఖర్చులకు అమ్మ మెడలో ఉన్న గొలుసు అమ్మేయవలసొచ్చింది కదా! నీ కున్న ఒక్క గాజుల జత పాపకి సీరియస్ చేసినప్పుడు ఖర్చయిపోయింది ఇక ఏం పెట్టి మిషన్ కొంటాం చెప్పు?"


"పోనీ ఈజీ ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో కొంటె?"

"దానికైనా మొదట అయిదువందలు కట్టాలి"

"ప్చ్! మిషన్ గురించి ఎన్ని కలలు గంటున్నానో అంతలా దూరమయి పోతోంది. నాకే సరదాలూ అక్కర్లేదు ఆ మిషన్ మీద ఏవో నాలుగు డబ్బులు సంపాదిస్తే అటు అత్తయ్యకీ మంచి మందు లిప్పించవచ్చు, ఇటు పాపకీ మంచి బట్టలవీ కొనొచ్చు. అత్తయ్య అలా రోజంతా మంచం మీద పడుక్కొని ఉంటే నా గుండె తరుక్కుపోతోందండీ! ఆవిడ మళ్ళా లేచి నిండుగా ఇంట్లో తిరుగుతూ ఉంటే నాకు నిశ్చింతగా ఉంటుంది" నేలమీద చాప పరిచి దాని మీద బొంత పరుస్తూ అంది సుశీల.

"ఏం చెయ్యడం మన ఖర్మ ఇలా ఉంది" విసుగ్గా అన్నాడు గోపాలం

"అలా విసుక్కోకండి! అత్తయ్య వింటే బాధ పడతారు. పోనీ ఏవో పి ఎఫ్ లోన్లూ అవీ ఉంటాయిగా!"



గ మ ని క

పాఠకులు పడ్డ వంటలే పడితే "ఎప్పుడూ అవే" వంటలా ? అంటారు కనుక 'వంటలు' పంపే వారు ఓసారి పాత సంచికలు తిరగేసి అందులో లేనివి వ్రాసి పంపమని—సాధ్యమైనంత క్లుప్తంగా వ్రాయమని మనవి.

సం.

'వెండి కంచం'

ఫక్కున నవ్వాడు గోపాలం

"ఆ చిన్న కంపెనీలో పీఎఫ్ఫే లేదు ఇక లోన్స్ కూడానా! "తుమ్మితే ఊడే ముక్కులాటి ఉద్యోగం . ఏ క్షణంలో పీకేస్తారో తెలియదు ఉద్యోగం పీకేయకుండా ఉంటే లోన్నిచ్చినంత ఫలం !" విషాదంగా నవ్వుతూ అన్నాడు గోపాలం

"సర్లెండి దాని గురించి అట్టే ఆలోచించి మనసు పాడుచేసుకోకండి ఇంట్లో ఏవైనా అమ్ముకోగలిగిన వస్తువులున్నాయేమో రాత్రి నేను ఆలోచిస్తాను"

* * *

రాత్రి పన్నెండయినా గోపాలానికి నిద్ర పట్టలేదు - మంచంమీద అశాంతిగా దొర్లాడు సుశీల మాటలే ఇంకా మనస్సులో గింగురుమంటున్నాయి పెళ్ళయిన దగ్గర్నుండీ ఈ రోజు వరకు సుశీల ఓ చీర కొనమనిగాని, నగ కొనమని గాని అడగలేదు తాను తెచ్చినది ఆమె చేతిలో పోస్తే దాంతోనే ఎంతో పొదుపుగా సంసారం చేస్తోంది ఈ నాడు సుశీల కోరిన ఆ ఒక్క కోరికా తన గురించి కాదు! కాని ఆ ఒక్క కోరిక్కూడా తీర్చలేని అసమర్థుడు తాను

నిజమే! సుశీల చెప్పినట్లు అమ్మ అలా మంచంలో పడి ఉండటం తాను కూడా చూడలేక పోతున్నాడు కాని ఎలా ? డాక్టరు రాసిచ్చిన మందులన్నీ వాడకపోతే అమ్మ ఎక్కువరోజులు బతకదేమో !

అమ్మే లేకపోతే ?!

గోపాలం గుండె ఝల్లుమంది. నుదుట చెమట పట్టింది

అమ్మ! . తనకి ఆరేళ్ళప్పుడే తండ్రి పోతే వాళ్ళింట్లోనూ వాళ్ళింట్లోనూ పిండి దంపుతూ, అప్పడాలొత్తుతూ, వాటికి చిన్న పొలమ్మీద వచ్చే కాసిని డబ్బులూ జతపెట్టి తన రక్తం ధారపోసి పెంచిన అమ్మ!

తనని పట్నంలో చదివించడం కోసం ఉన్న కాసింత పొలాన్ని అమ్మేసి పల్లెలో సుఖాలన్నీ ఒదులుకొని పట్నాని కొచ్చేసి అమ్మ! తను ఎస్సెల్సీలో ఉండగా ఒక్కసారిగా అన్ని ధరలూ స్కూలు ఫీజులూ పెరిగిపోగా తాను ఒక్కపూట మాత్రమే భోంచేస్తూ, ఆ విషయం తనకి తెలియ

(60వ పేజీ చూడండి)

ప్రేతాత్మలతో వైర్‌లెస్ సంబంధాలు!



మరో లోకంలోని ప్రేతాత్మలతో సంభాషణలు జరుపుతున్న ఫిడెలియో కోబెర్లీ

మనుషుల కెప్పుడూ పునర్జన్మ ఉన్నదా? లేదా? అన్నది విస్మయం కలిగించేదిగానే ఉంటున్నది చావనేది మనిషి జీవితానికి అంతమా? లేక వేరే రకం జీవితానికి ఆరంభమా?

ఆధునిక మానవుడు తన ఆయు ప్రమాణాన్ని పెంచుకోగలడు చంద్రమండలానికి వెళ్ళగలడు ఇంకా దూరంగా ఉన్న గ్రహాలకు ప్రయాణం చేయనూ గలడు

మనిషి కృత్రిమమైనటువంటి జీవితాన్ని సృష్టించగలడు, ప్రకృతినే మార్చగలడు మరో ప్రపంచంతో సంబంధ బాంధవ్యాలు పెంపొందించుకోవడం అన్నది అతని ప్రస్తుత ఆలోచన!

ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీలో మరణించిన బంధువుల ప్రేతాత్మల గొంతులు రికార్ చేయడానికి వేలాదిమంది సాంకేతిక విజ్ఞానంతో కొత్త ప్రయోగాలు చేస్తున్నారు

టేపు చేయబడిన ధ్వనులని పరిశోధించే టేపు రిసర్చ్ అసోసియేషన్‌లోని సభ్యులు ప్రేతాత్మలతో వైర్‌లెస్ ద్వారా అనేక విధాలుగా సంబంధ బాంధవ్యాలు పెట్టుకోవచ్చని చెపుతున్నారు శూన్యంలోంచి టేపుమీదకు ధ్వనులని ఎలా సేకరించాలో ఆ సభ్యులు అనేక సూచనలు చేస్తున్నారు

విరామ సమయాల్లో ఉపన్యాసాలు, సంగీతంవంటి టివి కార్యక్రమాలు ప్రేతాత్మల గొంతులతో క్రమం తప్పకుండా వస్తున్నాయని వాటిని ఎక్కడైనా వినవచ్చు, టేపు చేయవచ్చు అని క్లబ్ సభ్యులు చెపుతున్నారు

శిక్షణ పొందిన మానసిక శాస్త్రవేత్త ఫిడెలియో కొబెర్లీ 1969లో రోజుకి ఓ గంట చొప్పున ట్యూనింగ్ చేస్తూ టేప్‌రికార్డింగ్‌చేసే తన ప్రయోగాలని ప్రారంభించాడు కాని మొదటి 6 నెలలు ఆయనకి ఏమి వినపడలేదు అప్పుడు "ఇది నీవు వినగలవా" అన్నట్లు ఏదో నాకు విన్పించినట్లు అనిపించింది అది నన్ను ప్రోత్సహించింది అప్పుడు నేను ఆ మాట్లాడినవారిని "ఎటువంటి టేపురికార్డరుని నేను కొనుక్కోను" అని అడిగాను "య హెచ్ ఇ ఆర్ కొనుక్కో" అని బిగ్గరగా, స్వచ్ఛంగా సమాధానం వచ్చింది అంటే ప్రేతాత్మల లోకంలోకూడ టేపురికార్డర్లకి సంబంధించిన ప్రచారం ఉందన్నమాట

మరో ప్రపంచంలో ఉన్నవాళ్ళు సంభాషించడానికి ఎల్లవేళలా దొరకరని తెలుస్తోంది "చనిపోయిన మీ బంధువులతో ఎప్పుడైనా సంభాషించారా?" అని అడిగినపుడు కొబెర్లీ — అవునంటున్నాడు కాని, ఒకసారి సంభాషణ విఫలమైనపుడు మరొకగొంతు కలుగజేసికొని "ఆమె పడిపోయింది! ఇక మాట్లాడలేదు" అని వివరించింది

రికార్డు చేయబడిన ఆ గొంతులు సేకరించడంలో డ్యూసెల్ డార్ఫ అసోసియేషన్ శ్రద్ధ వహిస్తోంది ఆసక్తి ఉన్నవారికి రికార్డు చేయబడిన కేసెట్‌లను అమ్ముతోంది

తరచుగా మాట్లాడే ఈ గొంతులు కీచుమని, కంగారుగా ఉన్నట్లు వినిపిస్తుంటాయి

సరైన సంభాషణలుఎన్నడూ లభించలేదు కొందరు కొవ్వొత్తి వెలుగులోను, మరికొందరు ఆకుపచ్చ వెలుగులోను ట్యూన్ చెయ్యడాన్ని ఇష్టపడతారు

అనుభవజ్ఞులైన టేప్‌రికార్డర్ ధ్వని పరిశోధకులు ఈ విధంగా సలహా ఇస్తున్నారు— 'మర్యాదపూర్వకమైన పద్ధతిని ప్రేతాత్మలు ఇష్టపడతాయి''

మనం పిలిచినపుడు మనతో సంబంధం పెట్టుకోగల అశరీర మేధావులు ఉన్నారని అతను చెప్పినపుడు తనని శాస్త్రవేత్తలు నమ్ముతారని హెర్ కొబెర్లీ ఆశించాడు

మామూలు టెలిఫోన్ ఉపయోగించినట్లు ప్రియతమ ప్రేతాత్మలతో టేపుమీద అన్నీమనం వినగలిగినట్లయితే టేపురికార్డు తయారీ దారులకి కనక వర్షం కురుస్తుంది అనేక వేలమందికి ఉద్యోగాలు వస్తాయి


టేపు రికార్డరు "ధ్వని పరిశోధనలో"పోప్ ఆసక్తి, అభిరుచి కలిగి ఉన్నారని ఇటీవల యూరోపియన్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ వారు చేసిన ప్రకటనను ఆయన తిరస్కరించారు మాట్లాడిన మాట శబ్దతరంగాలద్వారా అమిత వేగంతో అంటే సెకనుకు 3,00,000కి మీ దూరంప్రయాణిస్తుంది అంటేఆశబ్దంఇక్కడినుంచి సూర్యుడిని చేరడానికి ఎన్నో నిమిషాలుపడుతుంది

ప్రపంచంలో ఒక మూలనుంచి వేరొక ప్రపంచానికి ఒక శబ్దం ప్రయాణించడానికి లక్షల కోట్ల సంవత్సరాలు తీసుకుంటుంది!

ఫిడెలియో కొబెర్లీని "నీవువేసే ప్రశ్నలకు ప్రేతాత్మలు జవాబు ఇవ్వడానికి నీవు ఎంతసేపు వేచివుండాలి?"అనిఅడిగినప్పుడు"ఒక్కొక్కప్పుడు నేను ప్రారంభించక ముందే" అని ఆయన సమాధానం చెప్పారు ★

జీవిత సమరం

సీరియల్



యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

13

(గత సంచిక తరువాయి)

డాక్టరు కృష్ణ, బంగారయ్య ఆ మరునాడు ఆ పట్నంలోని లీడింగ్ క్రిమినల్ అడ్వకేట్ దామోదరంగారి దగ్గరకు వెళ్ళేరు దామోదరంకు చాల మంచి పేరుంది ఎంతటి ఉద్దండుడో అంతటి నిజాయితీపరుడు కూడ తప్పుడు కేసులు చేపట్టడు అతడి ఫీజు చాల యెక్కువ అలాగని ఖూనీ చేసినవాడు అని తెల్సినా ఖూని చేయలేదని వాదించడు అట్లాంటి కేసుల్ని చేపట్టడు అమాయకుని ధనవంతుడు తప్పుడు కేసులో ఇరికిస్తే ఒక రూపాయి నామినల్ ఫీజు తీసుకుని ఆ అమాయకుణ్ని రక్షిస్తాడు కోర్టులో తన నైపుణ్యాన్నంతట్నీ ప్రయోగించి అతడెప్పుడు న్యాయవాదే ఆ విషయం చాలమంది సెషన్సు జడ్జీలకు కూడ తెల్సును

"నమస్కారమండి దామోదరంగారు," అన్నాడు డాక్టరు కృష్ణ

"నమస్తే — రావోయి డాక్టరు మీ అమ్మగారు కులాసాయేనా ?"

"దేముడి దయవల్ల కులాసాగానే ఉన్నారండి"

"అతనెవరు — అలా కూర్చోండి"

"అతను బంగారయ్యగారు విశాఖపట్నం నివాసి మేము ఒక కేసు నిమిత్తం వచ్చేం ఆ కేసును మీరు చేపట్టాలని కోరడానికి వచ్చేం"

"నేనిప్పుడు చాల కేసుల్లో తలమునకలై ఉన్నాను మరో కేసును తీసుకోడం కుదరదేమో"

"అలా లనేయకండి ఇది నా స్వంత విషయం— మీరు నా కుటుంబంమీద అభిమానం కలవారు మీరు కాదనరన్న నమ్మకంతోనే వచ్చేను"

"ఇంతకీ ఏమా కేసు ?"

"మా హాస్పిటల్‌లో ఓ యువకుడు, అతడి భార్య కాల్పులతో ఎడ్మిట్ అయేరు సుమారు వారం రోజుల క్రితం ఆ యువతి ఈ బంగారయ్యగారి కుమార్తె ఆ యువకుడు తల్లి కథనం ఏమిటంటే ఆ అమ్మాయి సాయంత్రం కాఫీ తయారుచేస్తుంటే ఆ స్టౌవ్ మంటలు ఆమె చీరకు అంటుకుని కాలిపోయిందని ఆ కోడల్ని రక్షించడానికి ఆమె కొడుకు ప్రయత్నించగ అతడి చేతులు కాలేయని ఆ కోడలు ఆ మరునాటి రాత్రికి చనిపోయింది చనిపోయేముందు నర్సు నీరజ కోరగ ఒక స్టేటుమెంటిచ్చింది ఆ స్టేటుమెంటుని నేనిచ్చిన టేపు రికార్డరులో నర్సు నీరజ టేపు చేసింది ఆ టేపులో ఆమె స్వరం చాల బలహీనంగ నుండడంవల్ల చాల అస్పష్టంగానుంది చనిపోతూ ఆ యువతి వసుమతి ఏమి చెప్పిందంటే తన అత్త, తన మొగుడు తనను చాల బాధలు పెట్టేరని ఎప్పుడూ డబ్బును పుట్టింటి నుండి తెమ్మనేవారని, తన పెండ్లికిచ్చిన పన్నెండు వేల కట్నాన్ని, ఇతర కానుకల్ని తన ఒంటిమీదున్న పది తులాల బంగారు నగల్ని ఖర్చు చేసేసేరని, తన భర్త పతి వ్యభిచారి, త్రాగుబోతు, జూదగాడని, దానికే అతనికి ఎక్కడలేని డబ్బు చాలదని, తను చస్తే మరొకర్తె మళ్ళీ కట్నం పుచ్చుకుని పెండ్లి చేసుకునేందుకు తన అత్త, మొగుడు తన మీద కిరసనాయిలు పోసి నిప్పంటించి కాల్చి చంపేరని చెప్పింది"

"పాపం ! ఎంత దారుణం !"

"వసుమతి చనిపోతున్నప్పుడు నేను పోలీసు ఇన్‌స్పెక్టర్ను పిలవడానికి వెళ్ళేను అతడు ఆ రాత్రి వేళ లేచి డ్రస్సు వేసుకుని వచ్చేసరికి వసుమతి చనిపోయింది ఈలోగా జరిగిందేమంటే ఆ నర్సు నీరజ విషాన్ని సిరంజిలోకి ఎక్కించి వసుమతి భర్తకు ఇంజక్షనుగా ఇచ్చింది అతడు నిద్ర నుండిలేచి చూస్తే నీరజ కోపంగ అసలు విషయం చెప్పింది ఆ యువకుడి పేరు మోహనరావు బాబ్జీ అతడు మొదటి భార్యను బలవంతాన్న నూతిలో త్రోసి చంపేసేడుట రెండవ భార్య మా ఆసుపత్రిలోని నర్సు నీరజ ఈవిడను చంపబోతే ఎలాగో తప్పించుకుని పారిపోయి వచ్చింది ఇక్కడకు ఆవిడ చనిపోయిందనుకుని ఈ అమ్మాయి వసుమతిని పెండ్లాడి ఈమెనిలా చంపేడు అతడు బహుక్రూరమైన హంతకుడు అతడ్ని వదలిపెడ్తే ఇంకా ఎంత మందిని కట్నం డబ్బులకోసం వివాహం చేసుకుని హత్య చేస్తాడో అన్న భయంతో తన కక్షను సాధించడం కోసం ఈ నీరజ విషమిచ్చి ఆ మోహనరావుని చంపేసింది నీరజ మోహనరావుకి తనెవరో జ్ఞప్తిచేసి తనెందుకు అతడికి విషమిచ్చిందో వివరంగ ఆ మోహనరావుకి చెప్తుంటే నేను,ఆ పోలీసు ఇన్‌స్పెక్టరు విన్నాం ఆ మోహనరావు చనిపోగానే ఆ ఇన్‌స్పెక్టరు నీరజను అరెస్టుచేసి తీసుకుని పోయేడు"

"ఆహా! అయితే ఇప్పుడా నీరజ ఎక్కడుంది ?"

"జ్యుడిషియల్ కస్టడీలో ఉంది సబ్‌జైల్‌లో ఉంది"

"పోలీసులకు ఏమైనా స్టేటుమెంటు వ్రాతమూలంగ ఇచ్చిందా"

"ఆహా ఇచ్చింది"

"చాల ఇంటరెస్టింగు కేసు"

"మీరు దయచేసి ఈ కేసుని తీసుకోవాలి"

దామోదరంగారు కాస్సేపు ఆలోచించేరు చిన్నగ నవ్వుతు డాక్టరు కృష్ణను ప్రశ్నించేరు

"డాక్టరు ! నీకీ కేసులో ఆసక్తి ఎందుకు ? ఆ నర్సు నీరజ నీకేమైన అవుతుందా ?"

"చాల అవుతుంది తండ్రిలాంటి వారు మీ దగ్గర దాపరికం దేనికి నీరజను నేను ఎంతగా ప్రేమించేను ఆమెకు ఇంతకు ముందు వివాహమైందని నాకు తెలియదు ఆమె ఒప్పుకుంటే వివాహం కూడ చేసుకుందామనుకున్నాను నీరజ చాల మంచి మనిషి ఏదో ఆవేశంలో అలా చేసుంటుంది గాని ఆమెది హత్యచేసే మనస్తత్వం కాదు ఈ బంగారయ్యగారు ఆ మోహనరావు మూలకంగ చాల వ్యధకు గురయ్యేరు ఇతను చేద్దామనుకున్న పని, నీరజచేసింది కనుక ఆమెకు ఋణపడి ఉన్నట్లు అతను భావిస్తున్నారు ఈ కేసుకు సంబంధించిన ఖర్చు నంత అతను భరిస్తానన్నారు అతను భరించకపోయినా అప్పోసప్పో చేసి నేను భరిద్దామనుకున్నాను"

"గుడ్ ! మీరు ఏమీ దాచకుండ నిజంచెప్పేరు గనుక ఆ నీరజ మీ ఇద్దరికీ ఏమీ కాకపోయినా ఆమె తరఫున మీరు నిల్చుని ఆమెను రక్షించడానికి ప్రయత్నిస్తున్నారంటే ఆ నీరజ మంచి మనిషే అయుండాలి సరే ఈ కేసుని నేను టేకప్ చేస్తాను"

"చాల థాంక్సండి," అని ఇద్దరు నించుని దామోదరంగార్కి నమస్కరించేరు

"అయితే నన్నేం చేయ మంటారు ?"

"ఏమిటంటే నీరజను శిక్ష పడకుండా విడుదల చేయించాలి అది కుదరకపోతే ఎంత తక్కువ జైలుశిక్ష పడితే అంత తక్కువ శిక్షతో వదిలించాలి అంతేకాని ఆమెకు ఉరిశిక్ష పడకూడదు," అన్నాడు కృష్ణ

జరిగిన కథ — 8 . నీరజ ఓ హాస్పటల్‌లో నర్సు అదే హాస్పటల్‌లో పనిచేస్తున్న డాక్టర్ కృష్ణ నీరజ గతం ఏమైనప్పటికీ ఆమెను పెండ్లి చేసుకొంటానని చెప్తాడు ఫైర్ ఆక్సిడెంట్‌లో వళ్ళుకాలి ఆ హాస్పటల్‌లో జేరిన వసుమతినుంచి సమాచారం సేకరించటానికి నిర్ణయించుకొంటుంది నీరజ వసుమతికి స్పృహ వస్తుంది ఆమె తనకు జరిగిన అన్యాయాన్ని నీరజతో చెప్పుకొని కన్ను మూస్తుంది గతంలో ఆ బాబ్జీ అనే మోహనరావే తన అమ్మతో కలిసి ఇదే విధంగా నీరజను చంపబోతే తప్పించుకొంటుంది ఇక అతన్ని వదిలిపెడితే మరో ఆడదానికి అన్యాయం జరుగుతుందని మోహనరావ్‌ని చంపేసి జైలుకెళ్తుంది నీరజ ఆమెను ఉరికంబం నుండి తప్పించడానికి డా॥ కృష్ణ, వసుమతి తండ్రి బంగారయ్య ప్రయత్నిస్తుంటారు

"సార్! మీరు మరో ఉపకారం చేయాలి ఆ హంతకురాలు అదే సుబ్బాయమ్మ తన కొడుకుతో కలిసి ఈ చంపడాలు చేసింది కనుక ఆమెకు శిక్ష పడాలి," అని కోరేడు బంగారయ్య

"అది నీరజ కేసు విచారణవుతుంటే అన్ని వివరాలు బయట పడతాయి కదా ఆ వివరాలను ఆధారం చేసుకుని తరువాత పోలీసులే ఆమెపైన గవర్నమెంటు తరఫున కేసు పెడ్తారు నేను పోలీసులతో మాట్లాడుతానులెండి ఈ విషయమై మీరు ఓ కంప్లైయింట్ నేనుచెప్పినట్లు తరువాత రాసి పోలీసులకు ఇద్దురుగాని "

"సరేలెండి— మీరెలా చెప్తే అలా చేస్తాం "

"మీరు ఎల్లుండి పొద్దున్నకు వస్తే పూర్తిగ వివరాలు తెలుసుకుని కేసు కాగితాలు తయారు చేస్తాను "

"దామోదరంగారు! నీరజను బెయిల్‌పై విడుదల చేయడానికి వీలుంటుందా పాపం ఆ జైలులో ఏమి ఇబ్బంది పడ్తోందో "

"ఆ అమ్మాయి తనకు తానుగా హత్య చేసినట్టు ఒప్పుకున్నది గనుక ఈ కేసును సి ఆర్ పి సి 300, 302 క్రింద తీసుకుంటారు అంటే మర్డర్ దట్ ఈజ్ కల్పబుల్ హోమిసైడు సాధారణంగా ఇట్లాంటి కేసుల్లో బెయిల్ ఇవ్వడానికి మెజిస్ట్రేటు అంగీకరించడు ఇక్కడ మనం మరో విషయం ఆలోచించుకోవాలి మీరు చెప్పిన విషయాల్ని బట్టి ఆలోచిస్తే ఆ అమ్మాయి నీరజ చాలా సున్నితమైన మనస్సు కలది అని తట్తోంది అట్లాంటి వ్యక్తిని మనం బెయిల్‌పైన తీసుకుని వచ్చినా ఆ వ్యక్తి ఈ జీవితంమీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవచ్చు అప్పుడు మనకు మరిన్ని కాంప్లికేషన్సు కల్గుతాయి ఆమె సబ్‌జైల్‌లోనే ఉండనీండి నేను కోర్టువారి అనుమతి పొంది మీరు ఆమెకు కావల్సిన భోజనం పంపేటట్లు చేయిస్తాను— సరేనా "

"చాలా థాంక్సు సార్— దయచేసి ఈ అయిదు వందల రూపాయల్ని మీ రిటైనర్ క్రింద ఉంచండి" అని బంగారయ్యగారు అయిదు వంద రూపాయల నోట్లను టేబిలుపైన ఉంచేరు

"ఇప్పుడు థాంక్సు చెప్పడం నా వంతు," అని దామోదరంగారు ప్లీడరు గుమాస్తా వైపు తిరిగి — "గోపాలం! అతనికి అయిదువందల రూపాయలకు రశీదు వ్రాసివ్వు," అని చెప్పేరు

తరువాత బంగారయ్య, డాక్టరు కృష్ణ అతనికి నమస్కారాలు చెప్పి వచ్చేసేరు రెండురోజులనంతరం బంగారయ్య, డాక్టరు కృష్ణ మళ్ళీ అడ్వకేటు దామోదరంగారి దగ్గరకు వెళ్ళేరు అడ్వకేటు వారి వద్ద వారికి తెల్సిన వివరాలన్ని సేకరించేరు అవన్ని నోటు చేసుకున్నారు

"మీ నర్సు నీరజను జెయిల్లో కల్సుకోవాలి ఆమె వద్దనుండి మరికొన్ని వివరాలను తెల్సుకోవాలి ఆ హతుడి మొదటి భార్య తండ్రిని కోర్టుకు రప్పించాలి అలాగే నీరజ బంధువుల్ని, అతడి మూడవ భార్య తండ్రి బంగారయ్యగారు ఉండనే ఉన్నారు వాళ్ళను డిఫెన్సు తరఫున సాక్షులుగా రప్పించాలి డాక్టరు కృష్ణ! మీరు మీ పెద్ద



డాక్టరు మధుసూదనరావుగారుకూడ మీ వాఙ్మూలం యిచ్చారు నేను ఇవాళే దోషిని జైలులో ఆమె తరపు న్యాయవాదిగ కలుసుకునేందుకు అనుమతి కోసం కాగితం పెట్టాను రేపు మధ్యాహ్నం మీరిరువురు కోర్టుకు వస్తే అక్కడనుంచి అలాగే సబ్‌జైలుకి వెళ్ళి నీరజను కలుద్దాం ''

వారిరువురు అడ్వకేటుకు నమస్కారం చెప్పి వచ్చేసేరు, బంగారయ్యగారి లాడ్జికి మిగతా విషయాల గురించి ఆలోచించేందుకు

* * *

నీరజ అత్తగారు సుబ్బాయమ్మ కొడుకు చనిపోయేడని తెలియగానే గుంటూరులోనున్న తన వేలు విడిచిన మేనమామ అదే ఆ దూరపుబంధువు రంగనాధంకు, టాటానగర్‌లోనున్న పెద్దకూతురుకి టెలిగ్రాఫ్‌లు పంపింది బ్యాంకులో బాఫ్జీలో పని చేస్తున్న తోటి గుమాస్తాల సహాయంతో ఆ దుర్వార్తతెలిసి ఆ మరునాటికి రంగనాధం, కూతురు, అల్లుడు వచ్చేరు మోహనరావు చనిపోయినందుకు చాల దుఃఖించేరు

అల్లుడు సుబ్బారావుకి ఆ కుటుంబంమీద అంత సదభిప్రాయం లేదు అతడు ఆ నోటా ఈ నోటా తన బావమరిది వ్యసనపరుడని, భార్యల్ని హింసిస్తాడని విన్నాడు భార్యయి కాపురంకు వచ్చిం తరువాత మూడేళ్ళు నిండకుండానే చనిపోవడం, వాళ్ళు చనిపోయి సంవత్సరమేని తిరక్కుండ తన అత్తగారు ఆ సుపుత్రుడికి మళ్ళ పెళ్ళి చేయడం చాల ఆశ్చర్యము, జుగుప్స కలిగించేవి అందుకే తన భార్యను తప్పనిసరయితే పుట్టింటికి పంపించేవాడు కాదు తను పొరబాటున కూడ అత్తవారింటికి వెళ్ళేవాడు కాదు అతడికి తెల్సు తన భార్య చాల నీతి, నిజాయితీకలదని ఆ ఇంట్లో తప్పపుట్టిందని ఆ బావమరిది చనిపోయేడనితెల్సి తప్పనిసరిగ భార్యను తీసుకుని వచ్చేడు ఈ దుఃఖ సమయంలో అత్తగారు ఎంత దుష్టురాలైన ఆమెను ఆదుకోవడం తన బాధ్యతని వచ్చేడు

* * *

అడ్వకేటు దామోదరం, మెజిస్ట్రేటు అనుమతి తీసుకుని బంగారయ్యను, డాక్టరు కృష్ణను వెంట రమ్మని జైలులోని నీరజను కలిసేడు

''నీరజ ! ఇతను అడ్వకేటు దామోదరంగారు, ఇతను వసుమతి తండ్రి బంగారయ్యగారు నీతో మాట్లాడడానికి వచ్చేము ''

''నమస్కారమండి,'' అందరికి నమస్కరించింది

''అడ్వకేటుగారు నీ తరపున కోర్టులో వాదించ బోతున్నారు బంగారయ్యగారు నిన్ను ఈ కేసు నుండి రక్షించడానికి నాతో ఎంతగానో తోడ్పడు తున్నారు ''

నీరజ అనాసక్తిగ, నిర్లిప్తంగ వారిరువుర్ని చూసింది

''అమ్మాయి నీరజ ! నేను కొన్ని వివరాలు నీ నుండి తెల్సుకోవాలని వచ్చేను నువ్వు నిజంగ నీ భర్తకు విషమిచ్చేవా?''

''ఇచ్చేను ''

''ఏమిటది — ఎలా ఇచ్చేవు ?''

జీవిత సమరం

''అది మార్ఫిను పాయిజను సిరంజిలోకి ఎక్కించి ఇంజక్షను ఇచ్చేను ''

''దేనికని ఇచ్చేవు ?''

''అతడ్ని చంపడానికి ''

''ఎందుకు చంపాలనుకున్నావు ?''

''అతడు దుర్మార్గుడు, హంతకుడు కట్నం డబ్బులకోసం కన్యలను వివాహం చేసుకుని రెండేండ్లు నిండకుండానే ఒకర్తెను బావిలో తోసేసి, మరొకర్తెను కిరసనాయిలుపోసి నిప్పంటించి కాల్చి చంపేసేడు నన్ను కాల్చి చంపాలనుకున్నాడు కాని నేనెలాగో తప్పించుకుని వాడి బారినుండి పారిపోయేను ''

''ఇంజక్షను ఇచ్చిన రాత్రికి ముందు నువ్వతడ్ని చంపాలనుకున్నావా ?''

''లేదు ''

''ఎందుకని ?''

''ఏనాం నుండి నేను పారిపోయి వచ్చింది ఆ యముడికి తెలియకుండ నా బ్రతుకు నేను బ్రతుకుదామనే అందుచేత అతడికి ఎదురు పడుదామని గాని అతడ్ని చంపుదామని గాని అనుకోలేదు హాస్పిటల్‌లో చేరింతరువాత కూడ వసుమతి బ్రతికుంటే నాకా అవసరం కలుగకపోను కాని ఆమెను కాల్చిచంపేడని తెల్సుకోగానే వాడు శిక్షపడకుండ మరి తప్పించుకొని పోకుండ నేనే వాడికి తగిన శిక్షను వేసేను లేకుంటే వాడు ఇంకెందరు కన్యల్ని బలి తీసుకోనుండునో ''

' వాడికి తగిన శిక్షను వేయడానికి కోర్టులు, కేసు పెట్టడానికి పోలీసులుండగ నువ్వెందుకు ఆ బాధ్యతను తీసుకున్నావు ?''

''నేను వాడి దౌర్జన్యానికి గురైన దాననే పైగా వాడు ఒక భార్యను బావిలోకి తోసి చంపి ఎలా పోలీసులనుండి తప్పడు సాక్ష్యంతో తప్పించుకున్నాడో అలాగే వసుమతి హత్యకేసు నుండి కూడ తప్పించుకుని పోతాడని భయపడి ఆ అవకాశం కల్గకుండ నేనే వాడ్ని చంపేను ''

''మరిప్పుడు హంతకురాలివయ్యేవుగదా మరి నీ గతి ఏంకాను?''

అంతర్జాతీయ విశ్వవిద్యాలయం !

అంతర్జాతీయంగా జపాను ప్రాముఖ్యత పెరుగుతున్నది జపానులో ఇటీవల ఒక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు వివిధ దేశాలకు చెందిన విద్యార్థులకు ఇందులో ప్రవేశం కల్పిస్తారు అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఇందులో విద్యార్థులకు శిక్షణ నిస్తారు తరగతులను ఇంగ్లీషులోనే నిర్వహిస్తారు విదేశీ విద్యార్థులకు ఉపకార వేతనాల సౌకర్యాన్ని కల్పిస్తారు రెండు సంవత్సరాల కోర్సు తరువాత విద్యార్థులకు అంతర్జాతీయ సంబంధాలతో ఎమ్. ఏ. డిగ్రీ ఇస్తారు ఈ విశ్వవిద్యాలయం ఏప్రిల్ నుండి పనిచేయటం ప్రారంభిస్తుంది

''చూడండి లాయరుగారు! నేను బ్రతుకు చెడినదాన్ని నా యీ మనస్సు, ఈ శరీరం ఆ మోహనరావు సంపర్కంతో మలినమయేయి నాకు బ్రతుకుమీద తీపి మరికలేదు వాడ్ని చంపి నా హృదయారాటాన్ని పోగొట్టుకున్నాను నాలో ఇప్పుడు యెంతో శాంతి నేనేమైపోయినా నాకు ఫరవాలేదు '

''అలాగనకు నీరజ ! నువ్వు నాకోసమైనా బ్రతకాలి నువ్వు నిరాశ చేసుకోకు ఎడ్వకేటు దామోదరంగారు నీ తరపు వాదించేరంటే నీక విడుదల తప్పదు,'' అన్నాడు డాక్టరు కృష్ణ

''నీరజమ్మ ! నువ్వు ఆ రాక్షసుడ్ని చంపి నా ప్రతీకారాన్ని తీర్చేవు నువ్వు జైలుపాలయితే నేను పొందిన శాంతి పోతుంది మేం ముగ్గురం నీకు రక్షతగా ఉన్నాం నువ్వేమి అధైర్యపడకు ''

నీరజ అందరివైపు చూచి చాల పేలవంగా నవ్వింది ఆ నవ్వులో ఆమె నిర్లిప్తత ఎంతగానో తెలుస్తూంది ఆమెకు జీవితంమీద నిరాసక్తకత ఎంత గల్గిందో తెలియవస్తూంది

''చూడమ్మా నీరజ ! నేనీకేసు వాదించడానికి నాకు చాల వివరాలు కావాలి ఆ మోహనరావు మొదట ఎవర్ని పెళ్ళాడింది— ఆ వివరాలు కావాలి''

నీరజ తను ఆ దూరపు బంధువు రంగనాధం గారి ద్వారా తెల్సుకున్న వివరాలు చెప్పింది ఆ మొదటి మామగారు విజయవాడలో ఉన్న విషయం చెప్పింది మోహనరావు నిడదవోలు పని చేస్తున్నప్పుడు ఆ మొదటిభార్య చనిపోయిన వైనం తెలియజేసింది తను విన్న విధంగా

''నీరజ! నీ వివాహం, నీ సంసారిక జీవితం, నిన్ను వాళ్ళెలా చంపజూసింది తెలియజేయమ్మా ''

నీరజ చాల సౌమ్యంగ తన జాలి కథనంతా చెప్పింది అడ్వకేటు ఆమె చెప్తున్న వివరాలన్నిట్నీ తను తెచ్చిన పుస్తకంలో గబగబ వ్రాసుకోడం చేసేడు మధ్య మధ్యన తనకు కల్గిన సందేహ నివృత్తి చేసుకున్నాడు

ఆఖరికి నిలబడి— ''చూడమ్మ నీరజ ! నీ చరిత్ర చాల విషాదభరితంగ వుంది నువ్వు ఆ మోహనరావుని చంపకుండ ఉండవల్సింది నువ్వు చెప్పిన వివరాలనుబట్టి వాడ్ని ఇక్కేట్టే ఉరికంబం ఎక్కించవచ్చు నీకీ బాధ తప్పను ''

నీరజ మౌనంగా ఊరుకుంది,

''అమ్మా ! మరి వెళ్ళొస్తాం నా శాయ శక్తుల ప్రయత్నిస్తాను నిన్ను విడుదల చేయించ డానికి,'' అని వెళ్ళబోయేడు

''లాయరుగారు ! నాదో చిన్న కోరిక,'' అంది నీరజ కళ్ళల్లో కాస్త జీవం పోసుకుని

''చెప్పమ్మా ''

''ఆ మోహనరావు ఎంత క్రూరుడో అంతటిది ఆ సుబ్బాయమ్మ కూడ ఈ హత్యలలో ఆమెకు కూడా చాలా ముఖ్యమైన పాత్ర ఉంది ఆవిడని నాతో బాటు ఉరికంబం యెక్కేటట్లు చేస్తే నా మనస్సుకు ఎంతో ఊరట కల్గుతుంది మీకు ఎంతో కృతజ్ఞురాల నవుతాను ''

''చూడమ్మా ! నువ్వు ఉరికంబం యెక్కవల్సిన అవసరం ఏ మాత్రం లేదు ఆ సుబ్బాయమ్మ సంగ తంటావా ఈ కేసు పరిష్కారమయేసరికి ఆవిడ

భారతి

సాహిత్య మాసపత్రిక

తెనుగువారి
సంస్కృతికి
ప్రతిబింబం

జైలు పాలవడం తప్పదు అంతవరకు నేను నీకు మాటిస్తున్నాను ''

''చాల థ్యాంక్సండి,'' అని చేతులు జోడించి నమస్కరించింది

ఆ ముగ్గురు లాయరుగారి ఆఫీసుకు వచ్చిం తరువాత దామోదరంగారు ఆ మూడో పెండ్లి వివరాలన్ని, ఆ వసుమతి కాపురం గురించి బంగారయ్యగారి వద్ద నుండి తెల్సుకున్నాడు

''చూడండి బంగారయ్యగారు! ఈ కేసును మాటిగ వాదించి ప్రయోజనమట్టే ఉండదు నీరజ వాడిని హత్య చేయడానికి ముందు జరిగిన సంఘటలన్నింటిని మనం సాక్ష్యాధారలతో కోర్టు వారి ముందుంచాలి లప్పడే ఆమె చేసిన కృత్యం అంత దారుణంగ గోచరించదు అందుకే డాక్టరు కృష్ణ కొద్ది రోజులు శలవు పెట్టి ఎజయవాడ, నిడదవోలు, ఏనాం వెళ్ళి అక్కడి మనుష్యులను కలుసుకుని ఈ కేసులో సాక్ష్యమివ్వడానికి వాళ్ళను వప్పించి రావాలి— ఏం కృష్ణ అలా చేయగిలవా ?''

''నీరజ విడుదలవడానికి ఏం చేయమన్నా చేస్తాను ''

''గుడ్ !''

14

''సుబ్బులు ! ఇప్పుడేడ్చి ప్రయోజనమేముంది? నీకానాడే ఏనాంలో హెచ్చరించేను నువ్వానాడు నాకు చెప్పినవేవి నిజం కాదు తరువాత కొన్నాళ్ళకు నువ్వు నీ కొడుక్కి మళ్ళీ వివాహం చేసేవని తెల్సి చాల భయపడ్డాను ఇదేదో విపరీతానికే దారి తీస్తుందని నేను సందేహించినట్టుగానే అయింది ''

మేనమామ రంగనాథం సుబ్బాయమ్మను ఓదార్చడానికి ప్రయత్నించేడు సుబ్బాయమ్మ ఏమీ మాట్లాడలేదు సన్నగ యేడుస్తూంది ఆ సమయానికి ఆమె కూతురు, అల్లుడు బజారుకు ఏదో పనుండి వెళ్లేరు

సుబ్బాయమ్మ కొడుకు చనిపోయిం తరువాత కూతురుకు, మేనమామకు టెలిగ్రాంలు పంపింది వెంటనే రమ్మని టెలిగ్రాం అందుకుని ముందుగా వచ్చేరు కూతురు, అల్లుడు సుబ్బాయమ్మ వాళ్ళని చూడగానే ఘొల్లుమంది

''అదెమిటే అమ్మా— తమ్ముడికి ఏక్సిడెంటులో కాస్త చేతులు కాలేయి లని రాసేవు అంతలోనే తమ్ముడు చనిపోయేడని టెలిగ్రాం పంపేవు — ఏమయిందే?'' అని ఏడుస్తు అడిగింది దూరంగ స్టూలు మీద కళ్ళు రుమాలుతో ఒత్తుకుంటూ అల్లుడు కూర్చున్నాడు

''కోడలుపిల్ల వసుమతి సాయంత్రం కాఫీ చేద్దామని స్టౌవ్ ముట్టించింది బాబ్జి వంటింటి గుమ్మంవద్ద నుంచున్నాడు నేను జ్వరంగ ఉంటే ఆ ప్రక్క గదిలో పడుకున్నాను వసుమతి వాడితో మాట్లాడుతూ వెనుకకు తిరిగింది చూసుకోలేదు చీరకు మంట అంటింది నైలాక్సు చీర కనుక వెంటనే మంటలు క్రమ్మేసేయి బాబ్జి దాన్ని రక్షించడానికి లోపలికి వెళ్ళి తువ్వాలుతో మంటల్ని ఆర్పడానికి ప్రయత్నించేడు ఆ విధంగా తన చేతుల్ని కాల్చుకున్నాడు వాళ్ళ కేకలు విని నేను వంటగది దగ్గరకు వచ్చేను ఇంకేముంది గదంత మంటలే

నేను అరుస్తే బాబ్జి మరి లాభంలేవని బయటకు వచ్చేసేడు అది ఆ మంటల్లో కాలిపోతూ కూలిపోయింది గదిలోంచి పెద్ద కంబళి తెచ్చి దానిమీద వేసి మంటల్ని ఆర్పేం ఒక్కరోజు బ్రతికి హాస్పిటల్లో చనిపోయింది ''

''మరీ తమ్ముడికి చెతుల మాత్రమే కాలేయి కదా— మరి ఎలా చనిపోయెడే — ఎప్పుడు చనిపోయేడు ?''

''వాడు చనిపోలేదే— వాడ్ని ఆ ముండ చంపింది ''

''ఎవరే ?''

''అదే ఆ రెండోభార్య నీరజ— ఏనాం నుండి పారిపోయింది అదె '' ఆశ్చర్యంతో కూతురు,అల్లుడు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు

''అమ్మా ! అది చనిపోయిందనికదే బాబ్జికి మళ్ళీ పెండ్లి చేసేవు ?''

''అది చనిపోయిందనుకున్నాము నువ్వు పెండ్లికి వస్తే అన్ని వివరంగ చెప్దామనుకున్నాను మీరిద్దరు మరి రాలేదు ''

దాంతో అల్లుడికి కాస్త కోపం వచ్చింది,

''అవునండి మీరు మీ అబ్బాయికి మూడేసి సంవత్సరాలకు ఒకసారి చెప్పన పెండ్లిండ్లుచేసుకుని పోతుంటే ఎన్ని పెండ్లిండ్లకని రమ్మంటారు?!''

''మేమేం చేస్తాం— ఆ ముండలు చచ్చి పోతుంటే ''

''అత్తగారు !— వాళ్ళు పాపం పోయేసరికి పునిస్త్రీలుగానే పోతున్నారు అందుకే బ్రతికి పోయినవారే ఆ బిరుదుకు అర్హులు,'' కోపంగా అన్నాడు అల్లుడు

అతడు అల్లుడు గనుక జవాబు చెప్పలేక పోయింది సుబ్బాయమ్మ

''అమ్మా ! ఆ నీరజ తమ్ముణ్ణి ఇన్నేళ్ళ తరువాత ఎందుకు చంపిందే ?''

''అది గోదావరిలో ప్రయాణం చేస్తుంటే పడవ మునిగిపోయింది మూడు రోజుల తర్వాత కొన్ని శవాలు దూరంగ ఒడ్డున అక్కడ ఇక్కడ దొరికేయి వాటిని అమలాపురం ఆసుపత్రి ఆవరణకు చేర్చి బంధువులకు కబురుచేసేరు శవాల్ని పోల్చమని అందులో ఒక స్త్రీశవానికి నీరజ ఆనాడు కట్టుకున్న చీర చుట్టుంది, ఆకారం సుమారుగ అలాగే ఉంది ముఖం చేపలు కొరికి ఉబ్బిపోయి పోల్చుకోలేని

మోజు కాదు...

ముత్యం తెస్తుందని కాదు
ముత్యపు చిప్పపై నాకు మోజు !
మల్లెపువ్వులా
మెరిసిపోయే దాని మనసును చూచి !
యుగాల పర్యంతం
స్వాతి చినుకుకై నిరీక్షించే దాని
మమతను చూచి !

డాక్టర్ గుమ్మమూరు రమేష్‌బాబు



ఢిల్లీ ఆంధ్ర సంఘం వారు ప్రచురించిన సారస్వత త్రైమాసికని ఆవిష్కరించిన డా దాశరథిని, తొలిప్రతిని అందుకుంటున్న డా ఇలపావులూరి పాండురంగారావు, వేదికపై ఆశీనులైన డా బెజవాడ గోపాలరెడ్డి, డా బుర్రా వెంకటప్పయ్యగార్లని చిత్రంలో చూడవచ్చు

స్థితిలో ఉంది ఆ చీరను బట్టి మొత్తంమీద ఆ ఆకారాన్నిబట్టి నీరజనుకున్నాం ఆ శవానికే దహన సంస్కారాలు చేసేం దాని అన్న జబల్‌పూర్‌లో ఎక్కడో ఉన్నాడుట వాడి అడ్రసు సరిగ తెలీక వాడికి కబురు పెట్టలేకపోయేము ఆ నీరజ ఇక్కడ ఆసుపత్రిలో నర్సుగ చేరింది మా కోడలు వసుమతి దానికి చనిపోతూ ఏమి చెప్పిందో ఏమో, అది ఆవేశంతో విషాన్ని ఇంజక్షను ద్వారా ఇచ్చి బాబ్జిని చంపింది నీరజకు మొదటి నుండి బాబ్జి అంటే కోపం అందుకే ఇంటి నుండి పారిపోయింది ''

''అమ్మా ! తమ్ముడి చావుకి నువ్వు కూడా బాధ్యురాలివేనే లేకపోతే ఏమిటే నీ కోడలు ఎవరైనా ముచ్చటగా మూడు సంవత్సరాలయినా కాపురం చేసిందా ''

''నేనేమి చేస్తానే వాళ్ళు చచ్చిపోతుంటే ''

సుబ్బారావు కోపంతో ఊగిపోతూ స్టూలుమీంచి లేచి సుబ్బాయమ్మ దగ్గరకు వచ్చి— ''చూడండి అత్తగారు ! మీకో విషయం చెప్దామనుకుంటున్నాను చాలాకాలం నుంచి మీ అమ్మాయంటే నాకు మొహం మొత్తింది మా ఆఫీసులో పనిచేస్తున్న మోహినిని పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను మీరు దీనిచేత విడాకులకు దరఖాస్తు పెట్టించిన సరే లేకుంటే నేను చావబాది అది ఆత్మహత్య చేసుకునేటట్లు చేస్తాను, అది మొండికెత్తి చావకపోతే మా అమ్మ చెప్పినట్లు దానిమీద కిరసనాయిలు కుమ్మరించి అగ్గిపుల్లగీసి పడేస్తాను—ఏమంటారు ''

ముందు సుబ్బారావు భార్య నిర్ఘాంతపోయి— ''ఏమిటండి మీ మాటలు ఇలా వచ్చేయి— నాకేదో భయంగా ఉంది'' అంది వణికిపోతూ

''ముందుముందు మరీ భయంగా ఉంటాయి నా చర్యలుకూడ,'' అని దగ్గరగ వచ్చిన భార్యను చేత్తో తోసేడు

ఏడుస్తూ కూర్చుంది సుబ్బారావు భార్య కనకం

అంత దుఃఖంలోను సుబ్బాయమ్మ చేష్టలుడిగి అల్లుడి ముఖంలోకి భయంగా చూసి ముందుకువంగి అల్లుడి కాళ్ళు పట్టుకుంది ఏడుస్తు

''బాబూ ! ఈ ముసలిముండకు భగవంతుడే చాల అన్యాయం చేసేడు చెట్టంత కొడుకు చచ్చి దుఃఖిస్తున్నదాన్ని నా గుండెలు పగిలేటట్లున్నాయి ఈ సమయంలో నువ్వు కూడా నాకు శ్రతువు అయితే భరించగలనా చెప్పు ? నువ్వు వదలిపెడ్తే నా కూతురు నిజంగా చచ్చిపోతుంది నీకు కోపంగా వుంటే నన్ను చంపు ఆ కిరసనాయిలేదో నామీద గుమ్మరించి నిప్పుపెట్టు ఈ విధంగానైనా నాకు ప్రాయశ్చిత్తం కలుగుతుంది అమాయకురాలు దాన్ని చంపకు మరలా కడుపుకోతను భరించలేను నీకు అంతగ ఆ మోహినిమీద మోజయితే దాన్నితెచ్చుకుని ఇంట్లో వుంచుకో— నా కూతురుకు నచ్చచెప్తా గొడవ చేయవద్దని— గాని దాన్ని చంపకు,'' అని గుండె పగిలేటట్లు రోదించింది

''అత్తగారు ! మీ అమ్మాయయితే మాట వినగానే అంత దుఃఖం కల్గిందే మీకు—అట్లాంటిది ముగ్గురు కోడళ్ళి మీరు, మీ సుపుత్రుడు బాబ్జి నానా హింసలు పెట్టి చంపేరుకద, మిమ్మల్ని మానవులు అనేకన్న క్రూరజంతువులు అనడం సబబు అందుకే నేను మీ అబ్బాయి మొదటి పెండ్లికి వచ్చేను—గాని తరువాత పెళ్ళిళ్ళకు రాలేదు మీ అమ్మాయికి మీ మంచితనంలోను, మీ ముద్దుల కొడుకు సత్ప్రవర్తనలో ఇంకా నమ్మకం ఉండబట్టే— నాతో పోరి తూక్కర్తే రెండో పెళ్ళికి వచ్చింది ఆ కోడలు కూడ చనిపోయిందని తెల్సి మాకు మరెట్టి అనుమానం లేక మీ ఇద్దరి దుర్మార్గంమీద నమ్మకం కుదిరి మూడో పెండ్లికి రాలేదు ఇప్పుడు కూడ నాకు మీమీద ఎట్టి జాలిలేదు కట్టుకున్న భార్య దుఃఖం చూడలేక దాన్ని అనుసరించి వచ్చేను ఎంత చెడ్డా వాడు దాని రక్తం పంచుకుని పుట్టిన సహోదరుడు కదా ఒక్కమాట తెల్సుకోండి— మిమ్మల్ని ఈ లోకంలోని మనుష్యులు క్షమించినా, ఆ భగవంతుడు మాత్రం క్షమించడు,'' అని ఉద్రేకంతో అన్నాడు

భార్య కనకం విషయాన్ని అర్థం చేసుకుని దగ్గరగవచ్చి అతడి భుజంమీద చెయ్యివేసింది సుబ్బారావు ప్రేమగా తన జేబులోంచి రుమాలునితీసి ఆమె కంటి చారికలను తుడిచేడు తరువాత ఊరులోకి వెళ్ళేడు

మరో రెండు గంటలకు సుబ్బాయమ్మ వేలు విడిచిన మేనమామ గుంటూరు నుండి వచ్చేడు ఆ మరునాడు సుబ్బాయమ్మ కూతురు, అల్లుడు బజారుకు వెళ్ళగానే సుబ్బాయమ్మను అడిగేడు —

''సుబ్బులు ! నా దగ్గర మరి దాపరికం చేయకు నువ్వు, నీ కొడుకు ఆ మూడో కోడలిపైన కిరసనాయిలుపోసి కాల్చి చంపేరా ''

''లేదు అదే పోసుకుని నిప్పంటించుకుంది చనిపోదామని ''

'మీరు పోసిన, అది పోసుకుని కాల్చుకున్న ఒకటే — ఎందుకంటే అట్లాంటి పరిస్థితుల్ని మీరిద్దరు కల్పించేరు గనుక నా కొకటి తెలియక అడుగుతాను చెప్పు నీకు కోడలు ముచ్చటగ కాపురం చేయడం యిష్టంలేదు కదా, మరి కోడలు చావగానే వెంటనే మరో పెండ్లి ఎందుకు చేస్తుండేదానివి ?''

''నేను చేయడం కాదు మావా, వాడే నా ప్రాణం తీసి పెండ్లి చేసుకునేవాడు నేను మాత్రం వాడి మాటను కాదనలేకపోయేదాన్ని ''

''అవును వాడు మోహనమూర్తి కదా — వాడిక్కావల్సినంతమంది చక్కని స్త్రీల స్నేహం ఉండేది కదా మరి ఈ భార్యల కోసం యెందుకు తాపత్రయ పడేవాడు ?''

సుబ్బాయమ్మ మౌనం వహించింది

''చూడు సుబ్బులు ! ఈ కేసు నీరజ కేసే అవదు పోలీసులు నిన్నెప్పుడయితే ఊరు వదలిపోవద్దని హెచ్చరించేరో, దాని అర్థమేమిటో తెలుసా ? నీ మీద కూడ తరువాత కేసు పెడ్తారు అందువల్ల నాకు నిజం కావాలి నీకు తెల్సు నువ్వెంత దుర్మార్గురాలవైన నేను నిన్ను కాదనలేనని నీ మీద నాకున్న మమకార, అనుబంధం అట్లాంటిది — నిజమేనా ''

''అవును మామ ! ఇప్పుడు, ఎప్పుడు నన్ను ఆదరించిన వాళ్ళు బంధువువయిన నువ్వే ఆఖరికి నా కూతురు, నా అల్లుడు కూడ నాకు ఎదురు తిరిగేరు నన్ను అసహ్యించుకుంటున్నారు నా కొడుకు కూడ నన్ను వాడి స్వార్థానికి వాడుకున్నాడన్న సందేహం నాకు లేకపోలేద ఈ వయస్సులో నా నుండి ఏ ప్రతిఫలాన్ని ఆశించకుండ నన్ను ఆదుకుంటున్నావంటే నీకు నా మీదున్న అనురాగం శంకించరానిది చెప్పు మామ ! నువ్వేమి చెప్పమన్నా చెప్తాను ఇన్నాళ్ళు నా మంచికోసం నువ్వు ఏమిచెప్పినా కన్నకొడుకు మీదున్న మమకారంతో పట్టించుకోలేదు ఇప్పుడు సమయం మించిపోయింది ఇప్పుడు నీకు నిజం చెప్పి నేను నష్టపోయిందిలేదు— అడుగు ''


''ఈ కోడలు చనిపోవడానికి కారణమేమిటి ?''

''నీకు తెల్సుకదా బాబ్జి నాకు మిగిలిన ఒకే ఒక కొడుకు వాడి ముందర ఇద్దరు మొగపిల్లలు కల్గి చనిపోయేరు సంవత్సరం నిండకుండానే ఆఖరికి వాడెలాగో మిగిలేడు వాడికి అయిదేళ్ళు వచ్చేసరికి నా మొగుడు పోయేడు నీకు తెల్సిన సంగతే ఈ కారణాలవల్ల వాడిని చాల మురిపెంతో పెంచేను వాడు కోరాలే గాని వాడి కోరిక నేను తీర్చకపోవడం అన్నది ఉండేది కాదు ఈ విధంగ నేను వాణ్ని బాగా ముద్దుచేసి పాడుచేసేను వాడు మొదట నాకు తెలియకుండానే వ్యసనాలకు గురి అయ్యేడు వాడికి వయస్సు వచ్చేక నా బలహీనతల్ని తెల్సుకుని నా మీద హక్కు సంపాదించేడు ఆ సరికి నా చెయ్యిదాటి పోయేడు నేను మొదట ఏమీ చేయలేని స్థితిలో ఉండేదాన్ని

తరువాత క్రమేపి వాడు నన్ను తన మానసిక ప్రవృత్తికి అనుగుణంగ నేర్పుగ మలచుకున్నాడు నా సరదాలకు అడ్డు వచ్చేవాడు కాదు ఇందులో నీకు తెలియనిదేముంది చెప్పు వాడి సరదాలకు ఎవరు అడ్డు వచ్చిన సహించేవాడు కాదు ఒక విధంగ వాడి క్రూరత్వంలో నేను కాస్త ఆనందాన్ని పొందేనేమో ! లేకుంటే వాడికింత ద్రోహదం చేసి ఉండేదాన్నా ?

అన్నిటికన్న పెద్ద వ్యసనం పేకాట అందుకే పెద్దలంటారు మగవాడికి జూదం, ఆడదానికి వ్యభిచారం, వాళ్ళ మనస్సులనే కాదు వారి ఆత్మలనే చంపేస్తాయని — నిజమే అటువంటి కుటుంబమయింది మాది వాడు త్రాగుడికి, పేకాటకి బానిసయ్యేడు ఎక్కడున్న డబ్బు వాడికి చాలదు నా మొగడు ఉంచిపోయిన ఆస్తి అమ్మాయి పెండ్లికి కొంత ఖర్చు అయి మిగిలినదంతా వాడి వ్యసనాలకి, నా సరదాలకి ఖర్చు అయిపోయింది వాడు చేయవల్సిన అప్పులన్ని చేసేవాడు వేల లెక్కలో డబ్బు కావాలంటే ఒకటే మార్గం— అదే కట్నం రూపేనా వెలు సంపాదించడం

మన ఆంధ్రదేశంలో గవర్నమెంటు ఉద్యోగులకు





డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

పి. కె కె. — బిలాస్‌పూర్

నా వయస్సు 36 సం॥లు నాకు ముగ్గురు పిల్లలు గత 14 సం॥లుగా నాకు వైట్ డిశ్చార్జి అవుతున్నది ఇప్పుడు మూడు నెలలుగా ఎక్కువగా అవుతున్నది దీనివల్ల చాలా నీరసంగా ఉన్నది కాళ్ళు నెప్పులు, నడుము నెప్పి, కాళ్ళ పాదాలు మంటలు ఉన్నాయి ఇలా డిశ్చార్జి అవుతే ప్రమాదం ఉందా ? ఆపరేషన్ లవసరం ఉంటుందా ?

★ మీరు లేడీ డాక్టర్లవద్ద చూపించుకోవలసి ఉంది వారు డిశ్చార్జిని మైక్రోస్కోప్‌లో పరిశీలించి రోగ నిర్ధారణ చేస్తారు ఎక్కువగా మొనీలియల్ ఇన్‌ఫెక్షన్ వల్ల ఇలా వైట్ డిశ్చార్జి అవుతుంది ఈ రోగం ఉన్నప్పుడు భార్యాభర్తలిరువురూ చికిత్స చేయించుకోవాలి (మెట్రోనిడజాల్ మాత్రలు వాడాలి)

బి జి. - తేలప్రోలు

వి ఎస్ డి అంటే ఏమిటి ? ఇది వున్న చిన్న పిల్లలకు తీసుకోవలసిన జాగ్రత్త లేమిటి?

★ వి ఎస్ డి అంటే వెంట్రికులర్ సెప్టల్ డిఫెక్ట్ హృదయం నిర్మాణదశలో ఈ రంధ్రం ఉంటుంది క్రమేపీ ఈ రంధ్రం మూసుకు వస్తూ శిశువు జన్మించే సమయానికి పూర్తిగా మూసుకుపోతుంది అలా జరుగనప్పుడు ఈ వి ఎస్ డి ఏర్పడుతుంది ఈ లక్షణం ఉన్న శిశువులకి ఆయాసం మొదలయిన లక్షణాలు, పెరుగుదల లేకపోవటం, వెంట వెంటనే జ్వరం రావటం జరుగవచ్చును

దగ్గు, జలుబు వచ్చినప్పుడు చికిత్స చేయించటం, ఎక్కువ అలసట రాకుండా చూసుకోవటం తీసుకోతగిగ జాగ్రత్తలు వీలువెంబడి ఆపరేషన్ చేయించటం మంచిది

ఎం బి. — సికింద్రాబాద్

మా అమ్మాయికి ఇప్పుడు 16 సం॥లు కాని పెద్దమనిషి కాలేదు నాకు చాలా విచారముగా ఉన్నది అమ్మాయి సన్నగా ఉంటుంది దీనికి ఏమైనా మందులు వాడాలా ?

★ కొందరు ఆలస్యంగా మెచూర్ అవటం సహజమే అయినా, గర్భ సంచీ మొదలయినవి సక్రమంగా పెరిగినదీ లేనిదీ లేడీ డాక్టర్లు రెక్టల్ ఎక్సామినేషన్ ద్వారా పరీక్షచేసి చెప్పగలరు రోగం ఉన్నదీ లేనిదీ తెలియకుండా మందుల అవసరం ఏముంటుంది ?

కె ఎస్. — మచిలీపట్నం

నా వయస్సు 19 సంవత్సరములు నాకు లింగము మీద పుండుపడి, గజ్జలలో బిళ్ళలు కట్టి 10 నెలలు పైగా అయినది మందులు వాడినాను పుండు తగ్గినది కాని బిళ్ళలు మాత్రము తగ్గలేదు ఇవి ఏ మందులు వాడితే తగ్గును ?

★ మీరు వెంటనే రక్తపరీక్ష (ఖాన్‌గాని వాసర్‌మాన్‌గాని) చేయించుకోవటం అవసరం ఈ పరీక్ష ఫలితాన్ననుసరించి పూర్తి కోర్సు ట్రీట్‌మెంట్ తీసుకోవాలి రక్తపరీక్షలో ఏమీ లేదని తేలినప్పుడు గజ్జలలోని బిళ్ళల బియాప్సీ చేయించవలసి ఉంటుంది ఫలితాన్ననుసరించి చికిత్స చేయి చుకోవాలి

ఆర్ హెచ్. ఆర్ — పాకాల

టి బి ఉన్నవాళ్ళు ఎక్సర్‌సైజు, వాకింగ్, రన్నింగ్ లాంటివి చెయ్యవచ్చునా ?

★ తప్పకుండా మితమైన ఎక్సర్‌సైజ చేయవచ్చును రుల్మొనరీ ట్యూబర్క్యులోసిస్ ప్రారంభ దశలో రన్నింగ్ మొదలయిన ఎక్సర్‌సైజులు మంచివి కావు ఊపిరితిత్తులు బాగా వ్యాకోచించే విధంగా బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు చేయటం మంచిది

ఎ. ఆర్ ఆర్ — నిడదవోలు

నా వయస్సు 19 సం॥లు 3 నెలల నుంచి బొడ్డు నుంచి "చీము" కారుతుంది వైద్యం చేయించినా తగ్గటం లేదు కొన్నిరోజులుగా బొడ్డు నుంచి ఎర్రని మెత్తని కండవంటిది బయటకు పెరుగుతున్నది ?

★ ఇలా కొద్దిమందికి వచ్చే అవకాశం ఉంటుంది బొడ్డు ప్రాంతంలో ఇన్‌ఫెక్షన్ చేరటం, దానికి చికిత్స సరిగా చేయించుకోకపోవటం వల్ల ఇలా జరిగే అవకాశం ఉంటుంది దీనిని శస్త్ర వైద్యుల పర్యవేక్షణలో యాంటీ బయాటిక్‌ల వాడటం, కట్టు కట్టించుకోవటం అవసరం కండ మరీ పెద్దదిగా ఉంటే చిన్న శస్త్రచికిత్స అవసరం అవుతుంది ★

జీవిత సమరం

ఉన్నంత గిరాకీ మరే ప్రయివేటు సంస్థల ఉద్యోగులకు లేదు ఈనాడు మనదేశంలో ఆడపిల్లలకు ఎలాగైనా పెండ్లయితే చాలు భారం తీరుతుందనే మనస్తత్వంలో ఉన్నారు ఆడపిల్లల తల్లిదండ్రులు అందుకు ఎంత కట్నమయినా సంసిద్ధులే బాబ్జీ ఆ విషయాన్ని తెల్సుకుని మొదటి పెండ్లికి పదిహేను వేలు కట్నం పుచ్చుకున్నాడు రెండో పెండ్లికి తొమ్మిదివేలు పుచ్చుకున్నాడు మూడోపెండ్లి కనక వాడు ఆశించినంత కట్నం రాబట్టలేక పోయేడు పన్నెండు వేలు మాత్రం సంపాదించేడు ఇలా సంపాదించిన డబ్బు అయిపోగానే ఆ భార్యను వదిలించుకుందికి ప్రయత్నాలు చేసేవాడు ఇంకేం చెప్పగలను మామయ్యా— తలచుకుంటే నాకిప్పుడు భయం కల్గుతోంది "

"బాగుంది సుబ్బులు - మీరిద్దరు చేసిన నిర్వాకం మీ ఇద్దరి దుశ్చర్యలవల్ల ఆ తల్లిదండ్రులకు ఆరని చిచ్చు రగిలించి, కని ముద్దుగ పెంచుకున్న కూతుర్లను మీరు బలితీసుకోడంవల్ల ఆఖరికి ఆ చిచ్చురగిలి నీ కడుపును కాల్చింది నీకానాడు యానాంలో ఎన్నో బోధించేను అన్ని పెడచెవిన పెట్టేవు నన్ను మోసం చేసేవు నువ్వా నాడు నాకు నిజం చెప్పంటే నేను వాడ్ని అదుపులో పెట్టడానికి ప్రయత్నించి ఉండేవాడ్ని నువ్వు నాకా అవకాశం యివ్వలేదు నీరజ నాకానాడు తన బాధల్ని చెప్పుకుని ఏడ్చింది కాని నేనేమి చేయలేని వాడినయేను నువ్వు నన్ను నీ పక్షం తీసుకుని వుంటే బాబ్జీని అదుపు చేయగలిగేవాణ్ని అంతా అయిపోయింది సరే ముందుసంగతి ఆలోచించాలి ఈ పోలీసులు చాపక్రింద నీరులా ప్రవర్తిస్తారు బాబ్జి హత్య కేసులో చాలా విషయాలు బయటపడ్తాయి నీరజకు తప్పకుండా తీవ్రమయిన శిక్షే పడుతుంది ఆ వలలోనే నిన్ను పోలీసులు వేయడానికి ప్రయత్నిస్తారు— వసుమతిని నువ్వు నీ కొడుకు హత్య చేశారని— అందుకే పోలీసు లెవరేనా నిన్నుగాని ప్రశ్నించడానికి వస్తే పెదవి విప్పి ఎక్కువ మాట్లాడకు నేను వెళ్ళి ఈ ఊరులో పేరున్న ప్లీడర్ని సంప్రదించి వస్తాను అతడు అవసరముందంటే నీ తరఫున వాదించడానికి అతనికి వకాల్తా ఇద్దాం - ఏమంటావు ?"


"నీ ఇష్టం— మావయ్య కాని ఒక్కమాట నేను చెప్పాలి నా జీవితం ఇప్పుడెలా నగ్నమైన నాకు ఫరవాలేదు నేనిప్పుడు అన్నిటికి సంసిద్ధురాలినే "


"అలాగనేకు సుబ్బులూ— నీ గురించికాకపోయినా నీ కూతురు అల్లుడికోసం, వాళ్ళ పిల్లల కోసమైన నీవు హంతకురాల వనిపించుకోకూడదు అప్పుడే వాళ్ళు తల యెత్తుకుని తిరగగల్గుతారు— ఏం !"


జవాబుగా సుబ్బాయమ్మ ఏడవడం మొదలెట్టింది రంగనాథం ప్లీడరుకోసం బయలుదేరేడు.


(ఇంకా వుంది)


సంతోషమే...సగము బలము



డా॥ అధైర్యం
బాధపడకండి డాక్టర్! ధైర్యంగా ఇంజెక్షన్ ఇవ్వండి!


నీ మొట్టమొదటి ఆపరేషన్ సక్సెస్ కానందుకలా బాధపడకు! ఒకరిద్దర్ని చంపందే డాక్టర్ కాలేరెవరూ!
బాధ పడక ఎలా సంతోషించనూ? ఆ చచ్చినోడివ్వాల్సిన ఫీజు నువ్విస్తావా?


అబ్బ! చెప్పావు లేవయ్యా బాబు ప్లేటు చికెన్ బిర్యానీ! ఇందాకట్నుంచీ అందుకే మా ప్రయత్నమంతా!


ఈ రోజు అట్టు ఇంత బాగా ఉన్నదేం... సర్వరూ?
నేను అనటానికి ... వేసుకొన్నది ప్రొప్రయిటర్ అట్టు రావటంతో ఇటు తెచ్చా మరి!!!


నంబర్ వన్ వస్తోంది తాతయ్యా
భలేవాడివే! యింకా అది కూడా చెప్పాలటూ? అలా దూరంగా వెళ్ళి తొందరగా వచ్చెయ్!
BUSSTOP


ఈ చిన్న లెక్క చేయలేకపోయావ్! నిన్నేమనుకోవాలా గాడిదా??
2+2=3
అనుకోండి సార్. !!



విన్నకోట సుశీలాదేవి

సాయంత్రం నాలుగ్గంటల వేళ!

విజయవాడ బస్సు స్టాండులో మచిలీపట్నం బస్సు కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాను

ఈమధ్య నేను తరుచూ విజయవాడ రావాల్సి వస్తోంది కారణం మరేం లేదు మా అన్నయ్యలు విజయవాడలో ఒక హోల్‌సేల్ బట్టలషాపు తెరిచారు ఆ షాపు చూడటానికి మేనేజరు, వర్కర్లు వున్నా పూర్తిగా వాళ్ళమీద వదిలిపెట్టడం నా కిష్టంలేదు అందుకే తరుచూ ఉదయంపూట బయలుదేరి ఇక్కడకు వచ్చి ఎక్కవుంట్లు చూసుకుని పని కాగానే మళ్ళా సాయంత్రం బందరు వెళ్లిపోతున్నాను

సాయంత్రం వేళల్లో మచిలీపట్నం బస్స్టాపు ఎప్పుడూ జనంతో కిటకిటలాడుతూ వుంటుంది

కౌంటరులో టిక్కెట్టు తీసుకుని బస్సెక్కడం పెద్ద ప్రళయంలా వుంటుంది నాకు

నా అదృష్టవశాత్తూ ఈ రోజు ఎందుకనో ఒకరిద్దరు తప్పించి ఎక్కువ జనం లేరు జనం ఎక్కువ కాకముందే బస్సు వచ్చేస్తే బాగుండుననుకో సాగాను

ఇంతలో —

"మాష్టరూ! టైమెంతయిందండి!" అంటూ ఎవరో నన్ను పిలవడంతో ప్రక్కకు తిరిగాను

ఎవరో కుర్రాడు పదిహేనేళ్ళుంటాయేమో? హిప్పీ జుట్టు జీన్స్ వేసుకున్నాడు

"టైమెంతయిందండీ!" మళ్ళా అడిగాడు

నేను వాచీ చూసుకుని టైము చెప్పాను

"ఇంకా ఈ బస్సు రాలేదే?" విసుక్కున్నాడతను

ఈ కాలపు కుర్రాళ్ళ ఏ మాత్రం ఆలస్యాన్ని భరించలేరు కదా యంత్ర యుగంలో పుట్టారు అన్నీ యాంత్రికంగా, రంచనుగా జరిగిపోవాలి పిల్లకు!

"ఎక్కడికెళ్లాలి బాబూ!" అంటూ బస్సు వచ్చేవరకూ నాకు కాలక్షేపంగా వుంటుందని అతడిని మాటల్లోకి దించాను!

"మచిలీపట్నం!"

"అక్కడ చదువుకుంటున్నావా?"

"లేదండీ! మా అమ్మకి ఒంట్లో బాగాలేదు! చూడటానికి వెడుతున్నాను!"

"ఏమిటీ సుస్తీ!"

ఇక ఆ కుర్రాడు 'కీ' ఇచ్చిన బొమ్మలా తన తల్లిని గురించి— ఆవిడ అనారోగ్యాన్ని గూర్చి చెప్పడం మొదలెట్టాడు

అనవసరంగా కదిలించానే అనుకుంటూ నన్ను నేను తిట్టుకున్నాను! అనాసక్తిగా అతడి మాటలు వింటూ చుట్టూ చూస్తున్న నాకొక దృశ్యం కనబడింది

ఎదురుగా వున్న మెట్లమీద ఒక వృద్ధురాలు— ఆమె ప్రక్కన పాతికేళ్ల వ్యక్తి కూర్చుని వున్నారు

ఆమెని నేనీ బస్టాపులో చాలాసార్లు చూశాను ఇక్కడ నిలబడే జనాన్ని ముష్టి అడుక్కుంటూ వుంటుంది "పాపం! ముసలిద"ని జాలిపడి నేను కూడా అనేకసార్లు ఆమెకు ధర్మం చేశాను

నాకా ముసలిదానిమీద జాలి కాకుండా ఏదో ఆత్మీయతా భావం కూడా కలిగేది ఆమెలో నాకు తెలిసిన ఎవరివో పోలిక లున్నట్లు అన్పించేది

"ఎవరివా పోలికలు?" అని నన్ను నేను చాలాసార్లు ప్రశ్నిచుకున్నాను కానీ నా మనస్సుకు సమాధానం దొరికేది కాదు

నా తల్లి నేను పుట్టిన నెలరోజులకు చనిపోయిందిట ఆమె వుంటే ఈ వయసులోనే వుండేదేమో?

కారణం ఏదైనా నేను విజయవాడ బస్సు స్టాండుకి వచ్చినప్పుడల్లా ఆమెకి డబ్బులిచ్చిగానీ వెళ్లకపోతే నాకు తోచదు

నేను తరుచూ విజయవాడరావడం— వచ్చినప్పుడల్లా ఆమెకు డబ్బులివ్వడంతో ఆమె నన్ను బాగా గుర్తుంచుకుంది

నేను కనబడ్డప్పుడల్లా "బాబూ!" అంటూ పరుగుపరుగున నా దగ్గరికొచ్చి నిలబడేది

నేను డబ్బులివ్వగానే నిండుగా నన్నుదీవించి వెళ్లేది అప్పుడు నా మనస్సుకెంతో తృప్తిగా వుండేది

ఇన్నాళ్ళూ ఆమె ముందువెనకలు ఎవ్వరూ లేని ఒంటరిది అనుకునేవాడిని కానీ ఇప్పుడాపక్కనున్న వ్యక్తినిచూస్తుంటే ఆమెకతడు బాగా సన్నిహితుడై వుండాలన్పిస్తోంది

అతనిచేతిలో ఏదో పొట్లంవుంది దానిని ఆమె చేతిలో పెట్టబోతున్నాడు కాని ఆమె నెట్టేస్తోంది

అతనేదో బ్రతిమాలుతున్నాడు ఆవిడ తల అడ్డంగా తిప్పుతోంది

ఉన్నకొద్దీ వాళ్ల కంఠస్వరాలు పెద్దవై నా వరకూ వాళ్లమాటలు విన్పిస్తున్నాయి

చుట్టపక్కలవాళ్లెవరూ వారిని గమనించడం లేదు ఎవరిగొడవలో వాళ్ళున్నారు కానీ నాకామె పైనున్న అభిమానమే నన్నావేపుకు ఆకర్షిస్తోంది

"అమ్మా! తినమ్మా! నీ కిట్టవని కొని తెచ్చా!" అంటున్నాడతను

"నా కొద్దురా అబ్బీ!"

"పోనీ ఇంటికిపోదాం రామ్మా!"

ఆ బిచ్చగత్తె గబుక్కున లేచి నిలబడింది అతని చేతిలోనిపొట్లం లాక్కుని నేలకేసికొట్టి—

"నేను రాను రాను" అంటూ ఎక్కడలేని ఓపికతో గబగబానడిచి వెళ్లిపోయింది

క్రిందపడిపోయిన మిఠాయివేపు దీనంగా చూస్తూ కూర్చున్నాడతను

నా కతనిమీద జాలివేసింది వెళ్లి అతడిని పలకరిద్దామా అనుకునేంతలో —

"మాష్టారూ! బస్సు అదిగోనండీ! వస్తోంది!" నా ప్రక్కనున్న కుర్రాడు అరిచాడు

నేను లేచి నిలబడ్డాను

ఇంతలో బస్సు రానేవచ్చింది! అతడే నాకు కూడా టిక్కెట్టు తెచ్చాడు నేను బస్సులో కూర్చుని కిటికీలోనుండి బయటికి చూశాను

ఆ వ్యక్తి మెల్లగా లేచి బస్సుస్టాండు దాటి వెడుతున్నాడు

"ప్చ్! మా అమ్మ కెలావుందో మాష్టారూ!" నా ప్రక్కన కూర్చున్న ఆ కుర్రాడు అంటున్నాడు

నేనతనివేపు సానుభూతిగా చూశాను

లోకంలో తల్లీబిడ్డల అనుబంధం ఎంతో గొప్పది ఒక్కొక్కప్పుడు కోపంలో ఏదైనా అనుకున్నా అవసరమొస్తే తల్లి కోసం బిడ్డ, బిడ్డ కోసం తల్లి ప్రాణాలైనా ఇవ్వడానికి సిద్ధమవుతారు

హఠాత్తుగా నాకు ఇందాకటి దృశ్యమే జ్ఞాపకం వచ్చింది

వాళ్లిద్దరూ తల్లీకొడుకులు అయి వుంటారు! ఆవిడ ఏదో కోపంతో ఇంట్లోంచి వచ్చేసి వుంటుంది బహుశ కోడలితో పేచీ వచ్చిందేమో! ఇక్కడికొచ్చి ముష్టి అడుక్కుంటూ జీవిస్తోంది తల్లి ఇలా కష్టపడి జీవించడం ఇష్టంలేక ఆమెని ఇంటికి రమ్మని అడుగుతున్నాడు కొడుకు

కానీ ఆవిడ వెళ్లడంలేదు ఆవిడ రాననేసరికి అతను ఎంతగానో క్రుంగిపోయాడు

నేను ఈసారి వచ్చినపుడు ఆ బిచ్చగత్తెకు నచ్చచెప్పి ఇంటికి వెళ్లమని చెప్పాలి

ఒక్క క్షణంపాటు — 'ఆ ముసలిదాని సంగతి నీకెందుకు?' అని మనసు ప్రశ్నించింది

దానికి వెంటనే సమాధానం చెప్పాను "ముసలిది, బిచ్చగత్తె అయితే ఏం! మనిషి కాదా! మానసికంగా నాకెంతో సన్నిహితురాలైంది పాపం!

ఈ వయసులో ఒంటరిగా వుండటం చాలా కష్టం ! కోడలికి ఇష్టం లేకపోయినా కొడుక్కి ఆమె అంటే ప్రాణం కదా అది చాలు ఆమె ప్రశాంతంగా జీవించటానికి ''

నేనిలా ఆలోచిస్తుండగానే బస్సు మచిలీపట్నం పొలిమేరల్లోకి అడుగుపెట్టింది

* * *

నేను మళ్లా రెండ్రోజులకే విజయనాడ రావాల్సి వచ్చింది

కొట్లో పని చూసుకుని త్వరత్వరగా బస్సు స్టాపుకొచ్చాను

వెదకబోయిన తీగ ఎదురొచ్చినట్లు ఆ ముసల్ది సరిగ్గా నా స్టాపు దగ్గరే కూర్చుంది

నేను ఆమెకుదగ్గరగా వెళ్లాను అవిడ తలెత్తి నా వేపు చూసి చిన్నగా నవ్వింది

నేను జేబులో నుండి పావలాకాసు తీసి అమె చేతిలో వేశాను

ఆమె నా కాళ్లకు దణ్ణం పెట్టబోవడంచూసి నేను వెనక్కిజరిగి సిమెంటుబెంచీమీద కూర్చున్నాను

ఆమె కొంగునవున్న ముడి వూడదీసి తాన్లో వున్న డబ్బులు లెక్కపెట్టుకుంటోంది

''అవ్వా ! మొన్న నీ ప్రక్కన కూర్చున్న కుర్రాడు నీ కొడుకా !'' అని అడిగాను

ఆమె తలెత్తి నా వేపు చూసింది ఆమెకి వినబడలేదేమోనని మళ్లా అన్నాను

''అవును బాబూ !'' అంది

''నిన్నెక్కడికి రమ్మని అడుగుతున్నాడు ?''

నా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా—

''మీరిన్నారా బాబూ అదంతా !'' అనడిగింది

''అవునవ్వా ! విన్నాను ఇంటికి రమ్మంటున్నాడా ?''

అవునన్నట్లు తలూపింది

''నీ కొడుకేంపని చేస్తాడు ?''

''సిమ్మెంటుకంపెనీలో కూలీ బాబయ్యా !''

''మరింకేం హాయిగా నీ కొడుకుదగ్గర వుండకుండా నీ కెందుకీ తిప్పలు ?''

ఆమె మాట్లాడలేదు

కాలిమీద ముసురుతున్న ఈగల్ని తోలుకుంటోంది

ఆ కాళ్లవేపు చూశాను

అరిగిపోయిన తోలుముక్కల్లావున్నాయి ఎడమ కాలిమీద ఎర్రనిపుండు దానిమీద వణుకుతున్నచేత్తో మెల్లిగా రాసుకుంటోంది

ఆ చేతులు పీలగా ఎముకలమీద పల్చనితోలు కప్పినట్లుగావున్నాయి తిరిగిపోయి, మాసి పీలికలై వేలాడుతున్న చీరమీద చిరిగినదుప్పటి కప్పుకుంది బాగా ముడతలుపడ్డ ముఖం గాజు ముక్కల్లావున్న కళ్లు వార్ధక్యంతో వణుకుతున్న తల

ఆమెని చూస్తున్నకొద్దీ ఎందుకో నా మనస్సు ద్రవించిపోసాగింది

''అవ్వా ! ఇలా బిచ్చమెత్తుకుంటూ ఒంటరిగా ఎలా వుంటున్నావు ! ఈ వయసులో ఒంటరితనం చాలా భయంకరం అవ్వా ! నీ కొడుకుదగ్గరికెళ్లి హాయిగా వుండరాదూ అతడు చాలా మంచివాడిలా వున్నాడు నిన్నురమ్మని ఎంత బ్రతిమిలాడుతున్నాడో చూడు పాపం !'' అంటూ నవ్వుచెప్పాను

అవ్వ క్షణంసేపు మాట్లాడలేదు

ఆ తర్వాత తలెత్తి నన్ను చూసింది ఆ గాజు కళ్లల్లో నీళ్ళు చూసి చలించిపోయాను ఆమె తల విపరీతంగా వణుకుతోంది ఆమె పెదవులు కదుల్తున్నాయి ఆమె ఏదో చెప్పాలని ప్రయత్నిస్తోంది ఎందుకో నోట్లోంచి మాట రావడం లేదు

''అవ్వా ! ఏమిటో చెప్పు ?''

''బాబూ !'' అంటూ ఆగిపోయింది ఆమె చెప్పబోయే విషయాల్ని వినాలనే ఆరాటంతో ముందుకి వంగాను

ఆక్షణంలో వాడి రాక నాకేమాత్రం సంతోషాన్ని కలిగించలేదు

''బస్సు కోసమా ! అది ఇప్పుడప్పుడే రాదులే ! ఆలా పోయి 'టీ' తాగొద్దాం రా !'' అంటూ నా చెయ్యి పుచ్చుకున్నాడు

'వీడిక నన్ను వదలడు' అనుకుంటూ లేచాను

''అవ్వా ! నేను వెళ్లొస్తాను నువ్వు మాత్రం నీ కొడుకు దగ్గరకు వెళ్లాలి ! తెలిసిందా ! లేకపోతే నాకు కోపం వస్తుంది !'' అన్నాను

ఆమె నావేపు దీనంగా చూసింది

తల్లి తనని విడిచిపోతుంటే బిడ చూ



ఆమె పెదవులు అస్పష్టంగా కదుల్తున్నాయి

''బాబూ ! మరి !''

ఇంతలో —

''హల్లో కృష్ణ !'' అన్న పిలుపు విని —వులిక్కిపడ్డాను

వెనక్కితిరిగి చూశాను

నా స్నేహితుడు రంగారావు

గబగబా నడుచుకుంటూ నా దగ్గరికి వచ్చాడు

''ఇక్కడేం చేస్తున్నావ్ ?'' అనడిగాడు

చూపది బలిపీఠం ఎక్కబోతున్న పశువు చూసే చూపది !

నా మనస్సు చివుక్కుమంది

ఆ క్షణంలో అవ్వ దగ్గరగా వెళ్లి – ''అవ్వా ! నీకొచ్చిన కష్టమేమిటి ? నాకు చెప్పు నేను తీరుస్తాను '' అని చెప్పాలనిపించింది

కానీ రంగారావు శనిలా దాపరించాడు

''రారా కృష్ణ !'' అంటూ చెయ్యి పుచ్చుకుని

నీడలాంటి . . .

లాగాడు ! నేను అతని వెనకే మెల్లగా నడిచాను

''బిచ్చగత్తెతో మాటలేమిటిరా ! నీకు ?'' అంటూ రంగారావు అడిగాడు

నేనతని ప్రశ్నకు సమాధానం చెప్పలేదు

నా మనస్సు అవ్వని గురించే ఆలోచిస్తోంది ''వీలైనంత త్వరలో వచ్చి అవ్వ బాధేమిటో తెలుసుకోవాలి'' అనుకున్నాను !

*　　*　　*

కానీ – ఏవో అర్జంటు పనులవల్ల నేనను కున్నంత త్వరగా మళ్ళా విజయవాడ వెళ్లలేక పోయాను బిజినెస్ పనిమీద మద్రాసు వెళ్ళాల్సి వచ్చింది దాదాపు పదిహేను రోజులు అక్కడే వున్నాను

బందరు వచ్చిన వారానికి విజయవాడ బయలు దేరాను విజయవాడలో బస్సు దిగుతూ అవ్వ కోసం చూశాను

కానీ కనబడలేదు

యథాప్రకారం కొట్లో పని చూసుకుని సాయంత్రం మళ్ళా బస్సు స్టాపుకి వచ్చాను కానీ అవ్వ కన్పించలేదు

'ఏమయిందో ?' అనుకున్నాను

ఆ రోజే కాదు

ఆ తర్వాత రెండుసార్లు విజయవాడ వచ్చాను కానీ అప్పుడు కూడా అవ్వ కన్పించలేదు

నా మనస్సు కీడుని శంకించబోయినా దాని నోరు నొక్కాను

''బహుశ కొడుకు దగ్గరి కెళ్ళిందేమో ! అంతే అయి వుంటుంది'' అనుకున్నాను

ఆ ఆలోచన నాకెంతో ఆనందాన్ని కలిగించింది 'పోన్లే పాపం ! ఇక సుఖపడుతుంది' అనుకుని తృప్తి చెందాను అంతేకాదు ! అవ్వ నా మాటలవలనే కొడుకి దగ్గరికి వెళ్లివుంటుంది అని అన్పించి కించిత్తు గర్వం కూడా కలిగింది నాకు !

ఆ తర్వాత మళ్ళా పదిరోజులకు విజయవాడ వచ్చాను కొట్టుపని చూసుకుని విజయవాడ బస్సు స్టాపుకి వచ్చాను

నాలుగున్నరైంది

బస్సు ఇంకా రాలేదు

యథా స్థలంలో కూర్చుని బస్సుకోసం ఎదురు చూడసాగాను

ఇంతలో –

''అయ్యా' అన్న పిలుపు విన్పించి పక్కకు తిరిగి చూశాను

కాళ్లులేని కుంటాడు దేక్కుంటూ నా దగ్గరికొచ్చాడు

''అయ్యా ! ఇదిగో !'' అంటూ జేబులోంచి ఒక సంచీ తీసి నాకిచ్చాడు

''ఏమిటిది ?''

''ఆ అవ్వ మీ కిమ్మందయ్యా !'' అన్నాడు

సంచీ తీసి చూశాను

నా కళ్లు చెదిరిపోయాయి నోట్లు – చిల్ల సంచీ నిండుగా వున్నాయి క్షణంసేపు నాకు

నోట మాట రాలేదు

మట్టి బొమ్మలు

మట్టి బొమ్మలు చేయటం సులభం ఖర్చు చాలా తక్కువ పెయింట్స్‌కి మాత్రం ఖర్చవుతుందంతే కానీ మన చేతితో సృష్టించిన యీ ముచ్చటైన సాలభంజికల్ని చూసుకుంటే కలిగే తృప్తితో పోలిస్తే అది చాలా కొద్ది ! ఈ మట్టి బొమ్మలు చేయటానికేవిధమైన ట్రైనింగ్ కానీ, అనుభవం కానీ అవసరంలేదు కావల్సిందల్లా కాస్త తీరుబడీ, ఓపికతోబాటు చేయాలనే ఆసక్తి మాత్రమే !

ఎండిన బంకమన్ను తీసుకుని రాళ్ళు, గడ్డలు లేకుండా పిండి జల్లెడతో జల్లించుకోవాలి జల్లించిన మట్టిలో ఒక్క చిన్న రాయికూడా వుండకూడదు అల్లాగే రైలు బొగ్గునుంచి వచ్చిన బూడిద కానీ, వరిపొట్టు (వూక) కాల్చగా వచ్చిన బూడిదని కానీ తీసుకుని జల్లించుకోవాలి శుభ్రపరిచి జల్లించిన మట్టి కనీసం బోర్న్‌విటా డబ్బా నిండా వచ్చేట్లయితే 6 లంగుళాల ఎత్తులో కూర్చున్న మీరాబాయి బొమ్మ రాగలదు కనుక ఎన్నిబొమ్మలు కావాలో ముందే షుమారుగా నిర్ణయించుకుని మట్టిని జల్లించుకోవాలి తీసుకున్న మట్టి మూడు వంతులుంటే, బూడిద ఒక వంతుండాలి తర్వాత ఆ మిశ్రమంలోనే పల్చటి తుమ్మజిగురు ఒక కప్పు కొలతతో పోసి బాగా కలియపెట్టాలి ఇక నీళ్ళుకూడా, ఒక్కసారిగా కుమ్మరించామంటే మట్టి అంతా పల్చబడిపోతుంది కనక, కొద్ది కొద్దిగ కలుపుకుంటే మంచిది

బొమ్మలు చేయటం ప్రారంభించే ముందు పనికిరాని బైండింగ్ అట్టని ఆధారంగా దానిమీద పెట్టి చేస్తే పని పూర్తయ్యాక అట్టతోసహా ఎత్తి పక్కన పెట్టచ్చు బొమ్మ ఆకారం పాడవకుండా, బొమ్మంతా అయిపోయిందనిపించాక చేయి తడి చేసుకుని బొమ్మనంతా తడుముతూ పోతే గొగ్గులు గొగ్గులుగా లేకుండా నీట్‌గా వస్తుంది ఇక బొమ్మల్ని ఎవరికిష్టమైనవి వారు చేసుకోవచ్చు ఏమైన గ్రీటింగ్ కార్డ్స్ కానీ, పుస్తకాల్లోని బొమ్మలు కానీ మోడల్స్‌గ పెట్టుకుని చేసుకుంటే పని మరీ సులభమవుతుంది బొమ్మలు చేయడం పూర్తయ్యాక వాటిని నీడపట్టున 5, 6 రోజులు ఆరనివ్వాలి తర్వాత (7వ రోజున) వత్తులు బాగా తగ్గించిన స్టౌమీద అట్లపెనం పెట్టి యీ ఆరిన బొమ్మల్ని 5, 6 గంటలసేపు కాల్చాలి అలాగని మరీ బాగా నల్లగా మాడ్చాల్సిన అవసరంలేదు తర్వాత మళ్ళీ ఒక రోజలాగే వుంచాక మన కిష్టమైన రంగులు వేసుకోవచ్చు (ఫేబ్రిక్ పెయింట్స్, ఎనామిల్ పెయింట్స్ అయితే ఆరిన తర్వాత తళతళ మెరుస్తూ వుంటాయి ఎనామిల్ పెయింట్స్ "శాంపిల్ టిన్స్" అని అడిగి తెచ్చుకుంటే చవకగా వస్తాయి నగలకి బంగారు, వెండి రంగులు కూడా దొరుకుతాయి

సంక్రాంతపుడు మన వైపు చాలాచోట్ల రకరకాల అందమైన మట్టి బొమ్మల్ని అమ్ముతుంటారు, తిరుణాల సందర్భంగా ఆ బొమ్మలన్నీ కొనాలనిపిస్తుంది అంత తళతళలాడుతూ మనసుని ఆకట్టుకుంటాయి యీ ప్రాణం లేని బొమ్మలు ! అన్నీ ఎలానూ కొనలేం అంతంత డబ్బు పోసి ఇలా యింట్లో అపుడపుడు చేసి మనమే బోలెడు సాలభంజికల్ని పోగుచేసుకోవచ్చు చక్కగా !

-శ్రీమతి అముదాలపల్లి లక్ష్మి గిరిధర్



మట్టితోచేసినా చూడముచ్చటగొలిపే రకరకాల రంగుల బొమ్మలు

"అవ్వ ఏదీ ?"

"సచ్చిపోయిందయ్యా !"

నేను స్తంభించిపోయాను

"అయ్యా ! ఆ కొడుకు మంచోడుకాడయ్యా ! పెళ్ళాం మాట విని లవ్వని ఇంట్లోంచి తరిమేశాడు అవ్వ ఇక్కడికొచ్చి బిచ్చమెత్తి బతికేది పైసలు కూడబెట్టింది అది తెలిసి ఆడు మళ్ళా వచ్చాడు పేమతో మాట్లాడేవాడు, ఇంటికి రమ్మనేవాడు కానీ అవ్వకు తెలుసు ఆదంతా పైసల మీది పేమని అందుకే ఎల్లలేదు మీరంటే అవ్వకెందుకో శానా ఇట్టం బాబూ ! మీరు సెప్పారని ఎల్లింది కానీ ఆ కొడుకు అవ్వ దాచుకున్న పైసలియ్యమని అవ్వని కొట్టి సంపాడయ్యా !"

అతడి గొంతు బొంగురుపోయింది

నేను వినలేకపోయాను

తల్లి కోసం ప్రాణాలిచ్చే కొడుకులున్నారని విన్నాను కానీ డబ్బు కోసం తల్లి ప్రాణాలు తీసే కొడుకులున్నారని ఇప్పుడే తెలిసింది

ఆ కొడుకెటువంటివాడో అవ్వకు తెలుసు తెలుసుగనుక వెళ్ళలేదు కానీ నేను చెప్పానని వెళ్ళింది

అంటే అంటే ఒక విధంగా అవ్వ మరణానికి నేనే కారణమా ?

నా శరీరం చల్లబడినట్లయింది

ఎలాగో శక్తిని కూడదీసుకుని – "ఈ డబ్బు ఎక్కడిది ?" అనడిగాను

"అవ్వ తన డబ్బంతా నా దగ్గర దాచిందయ్యా! ఒకసారి మిమ్మల్ని సూపించి మీకిమ్మంది !" అన్నాడు

నేనేం మాట్లాడలేదు

ఆ క్షణంలో నాకు ఆనాటి అవ్వ చూపు, ఆమె ఏదో చెప్పాలని ప్రయత్నించడం – జ్ఞాపకం వచ్చాయి నా గుండె ద్రవించిపోయింది

"అయ్యా ! నేను పోతుండా ?"

"అవ్వ నాకిది ఎందుకిచ్చిందో ?" నాలో నేను అనుకున్నట్లుగా అన్నాను

"ఏమోనయ్యా !" అన్నాడు చేతులతో పక్కకు తిరుగుతూ

వాడు వెళ్ళిపోతున్నాడు

నేను సంచీవేపు చూశాను

ఆ సంచీలో వున్నది డబ్బు కాదు ఆమె తన మనసులోని ఆప్యాయతంతా ఇలా మూటగట్టి ఇచ్చినట్లుంది

తనంటే ఆమె కెందుకింత ప్రేమ

ఏమిటీ అనుబంధానికి అర్థం !

ఆలోచిస్తున్న నా మనస్సులో చటుక్కున ఒక సంఘటన మెదిలింది

వారం రోజుల క్రితం మా పెద్ద వదిన ఎవరితోనో అంటోంది !

"మా చిన్నమరిది నెలల పిల్లాడుగా వున్నప్పుడు పోతపాలు పడేవి కావు పాలు చాలక చిక్కిపోతుంటే మా ఇంటి ప్రక్క గుడిసెలో వుండే ఒకావిడ పాలిచ్చి బ్రతికించింది ఆ మహాతల్లి ఇప్పుడెక్కడుందోగానీ !"

ఆ మాటలు గుర్తుకు వచ్చాయి

ఆ చిన్నమరిదిని నేనే

అయితే – ఆ మహాతల్లి – ఈ తల్లికాదుగదా!

నా శరీరం ఝల్లుమంది

అవును ! ఈమే అయివుంటుంది లేకపోతే నా మీద ఎందుకింత అభిమానం చూపిస్తుంది !

ఆమెలోని మాతృత్వం నన్ను గుర్తుపట్టింది కానీ ఆమె పాలు త్రాగిన నేనే ఆమెని గుర్తుపట్టలేకపోయాను

అంతేకాదు ఆనాడు పాలిచ్చి నన్ను చావు నుండి రక్షించిన ఆ తల్లిని ఈనాడు నేనే చంపుకున్నాను

అసలైన హంతకుడు ఈ కొడుకే !

భరించలేని ఆ ఆలోచనల్తో నా గుండె బరువెక్కింది

నా చేతిలోని ఈ నిధి కాదు – కాదు ఆమె నా కందించిన ఈ మమతల పెన్నిధి నాకు మోయలేని భారమైంది ! ★

సీరియల్

ఆకాశానికి అవతలివైపు

— కేవశ్వ

30

(గత సంచిక తరువాయి)

శ్యామలరావు అత్తయ్యా, బావమరిదీ మరుసటి రోజే ప్రయాణమై వెళ్ళిపోయారు ఈ పెళ్ళిపట్ల వారికి ఇష్టంగానీ అయిష్టంగానీ ఒక ప్రత్యేకమైన అభిప్రాయంగానీ ఉన్నట్టు సుందరికి తోచలేదు

పెళ్ళి పిలుపుకి సమాధానంగా పై ఊళ్ళనుంచి అభినందన పూర్వకంగా టెలిగ్రాములు వచ్చాయి వాటిలో వీణ నుంచి వచ్చినదేదీ లేకపోవటం సుందరికి ఆశాభంగంలా అనిపించింది

ఆవాళ పోస్టులో మదరాసు నుంచి జగన్మోహన్ రాసిన ఉత్తరం వచ్చింది తొందర పనులవల్ల పెళ్ళికి రాలేకపోతున్నాననీ, త్వరలో వేరే పనిమీద బయలుదేరి వస్తున్నాననీ, వచ్చినప్పుడు కలుస్తాననీ, ఈలోగా శుభాకాంక్షలు స్వీకరించమనీ రాశాడతను

అంతవరకూ శ్యామలారావు టౌనులో ఒక గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు బ్రహ్మచారి కాబట్టి ఉంటున్నాడు కాని, కాపురానికి అది సరిపోదు

పెళ్ళికి ముందు, చాలా విషయాలు చర్చించినా— కాపురం విషయం చర్చకు రాలేదు

"ఇప్పుడే ఇల్లు వెదకబోవడం ఎందుకూ ? కొంత కాలంపాటు ఇక్కడే ఉండిపోండి మాకు మాత్రం ఇంక వేరే ఎవరున్నారు గనుక ? ముందు వేరే మంచి యిల్లు దొరికితే— అప్పుడైనా అవసర మనిపిస్తే— ప్రత్యేకంగా కాపురం పెట్టవచ్చు —" అంది కౌసల్య

భర్తతో క్రితం రాత్రే ఈ విషయమై మాట్లాడిందామె

"ఇల్లరికపుటల్లుడి హోదా అన్నమాట -" అన్నాడు శ్యామలరావు నవ్వుతూనే

"అలా పరాయిగా భావిస్తే ఇలా అడుగుతామా అసలు ?—" అన్నాడు కామేశ్వరరావు

"సరే — అలాగే కానివ్వండి —"

"బావగారూ మీరు సాక్షాత్తూ దేవుడిలాంటి మనిషండీ మా అక్కయ్య బహుత్ అదృష్టవంతురాలు మనలో మాట అక్కయ్య దగ్గర మాత్రం కొంచెం జాగ్రత్తగా ఉండండి చెప్పిందానికల్లా అవునంటూపోతే — అంతే సంగతులు ఇహ మీ చిత్తం" సురేష్ ఇటీవల సుందరి విషయంలో కొంచెం 'క్రిటికల్'గానే ఉంటున్నాడు ప్రతి మాటా పైకే అనేస్తున్నాడు

సాయంత్రమే వెళ్ళి, గది ఖాళీచేసి, సామానంతా తెచ్చేసుకున్నాడు శ్యామలరావు

"ఈ ఏర్పాటు మీకు ఇష్టమే కదా ? లేక, సురేష్ అన్నట్టు — కేవలం నా మెప్పుకోసమే చేస్తున్నారా ?" అని అడిగింది సుందరి ఆ రాత్రి

"ఇతరుల మెప్పుకోసం మనుషులు చాలా తక్కువ పనులు చేస్తారనుకుంటాను అసలు ఏ పనైనా నేను ఇతరుల కోసం చెయ్యగలనా అనేది అనుమానమే"

"నాకోసం కూడా"

"నువ్వు ఇతరుల్లో చేరవు అయినా ఇది చాలా చిన్న విషయం చాలా కాలం ఇలా ఉండగలమో లేదో చెప్పలేం కూడా! కదూ ? ఈలోగా ఆలోచించాల్సినవి చాలా ఉన్నాయి"

జరిగిన కథ6— సుందరి చాలా అందంగా వుంటుంది ఆ పిల్ల కళ్ళు ఇంకా బావుంటాయని చూసిన వాళ్ళంతా అనుకొంటుంటారు సుందరికి ఇంట్లో జరిగే తతంగం, బయటి వాతావరణం తెలిసీతెలియనట్టుగా వుండి ఎన్నోప్రశ్నలకు దారితీస్తాయి ఇంట్లో ఏవో గొడవలు జరుగుతాయి ఆ తర్వాత తల్లిదండ్రులతోపాటు గుంటూరు నుంచి ఆ వూరుకు వచ్చేస్తుంది సుందరి అక్కడ తండ్రి ఎలిమెంటరీ స్కూల్లోచేరుస్తాడు ఆ స్కూల్ నుంచి హైస్కూల్లో, అక్కడ్నుంచి కాలేజీలోకి వస్తుంది సుందరి చాలా పట్టుదలతో చదువుతుంటుంది సుందరిని ఆమె స్నేహితురాలు అన్న సుమంత్ ఆరాధిస్తుంటాడు కానీ ఆ ఇద్దరికీ పొత్తు కుదరక విడిపోతారు ఆ తర్వాత సుందరి యూనివర్సిటీలో చేరుతుంది అక్కడి వాతావరణం ఆమెకు చాలా తమాషాగా వుంటుంది మురళి అనే ఓ సీనియర్ విద్యార్థి సుందరితో స్నేహం చేయటానికి ముందుకు వస్తాడు అతనికి సుందరి గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది అదే అలుసుగా తీసుకొని తనను అనుభవించటానికి ప్రయత్నించిన మురళి నుండి తప్పించుకొంటుంది సుందరి ఓ ఉత్తరం ద్వారా, ఆ తర్వాత తన అందంతో ఆమెను ఆకట్టుకొంటాడు ఉద్యోగం చేస్తున్న శ్యామల్రావ్ పరీక్షలవగానే సుందరి శ్యామలరావ్‌ని పెండ్లి చేసుకుంటుంది

"ఏమిటి ? చెప్పండి"

"ముందు జీవితం! నాకు ఉద్యోగం ఉంది ఎనిమిది వందలదాకా వస్తుంది మనం బ్రతకటానికి అటూ ఇటూగా సరిపోతుంది కాని, ఇంతేనా ? నీ సంగతి ఏమిటి ?"

"అదను — అదే నేనూ ఆలోచిస్తున్నాను రిసెర్చ్‌చెయ్యగూడదా అని సురేష్‌గాడు అప్పుడప్పుడూ అంటాడు దానికింకో మూడేళ్ళు పడుతుంది నాకయినా ఇంట్రెస్టుందా అంటే చెప్పలేను పోనీ — ఏ కాలేజీలో అయినా లెక్చరర్‌షిప్‌కి ప్రయత్నిస్తే"

"ఆలోచించు —"

ఆ ఆలోచన దగ్గర ఇద్దరూ చాలాసేపు ఆగిపోయారు

"ఇంత అందం — ఈ అపురూప సౌందర్యం అంతా కాలేజీలకీ — క్లాసు రూము గోడలకీ అప్పజెప్పటానికా సుందరీ ?"

"మరి — ఈ వేళప్పుడల్లా మీకు అప్పజెబుతున్నానుగా"

"నేను పూర్వకాలపు భర్తను కాను సుందరీ! నీలో సౌందర్యం అపురూపంగా కనిపిస్తోంది ఆ సౌందర్యాన్ని స్వంతానికి దాచుకుని దుమ్ముపట్టించి, వదిలిపోయేట్టు చెయ్యాలనుకునే స్వార్థపరుణ్ణి కాను అయితే— ఏమిటో— నాకే తెలీటంలేదు నీవంటి అద్భుత సౌందర్య రాశిని ఏం చేయాలో నాకు తెలీటం లేదు నేనే కాదు ఎవరైనా ఎలా భరించగలరు ?"

శ్యామలరావుకేసి వింతగా చూసింది సుందరి

ఈ ధోరణి అతని నుంచి ఆమె ఎదురుచూడలేదు సరిగా తన మనసులోని మాటలే అతను మరో దృక్కోణం నుంచి చెప్పినట్లయింది "అవును— నాకూ తెలియటం లేదు— కాని ఇతను తోడుగా ఉంటే నా భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది—" అనుకుంది సుందరి

31

సుందరి రిజల్ట్సువచ్చాయి మంచిమార్కులతో పాసయింది రీసెర్చ్‌కి వెళ్ళే ఉద్దేశ్యం ఇప్పటికి లేనట్టుగానే తీర్మానించుకుని, ఉద్యోగాల అడ్వర్టయిజమెంట్ల కోసం వెదుకుతోంది

ఒకసారి హఠాత్తుగా వచ్చాడు జగన్మోహన్ కామేశ్వరరావును మామూలుగా పలకరించటం అదీ అయాక, ఉత్తేజకరమైన ఒక వార్త చెప్పాడు

"నాకు బాగా తెలిసిన ప్రొడ్యూసర్లున్నారు చాలా పెద్దవాళ్ళేలెండి అంతా కొత్తవాళ్ళతో తియ్యాలనుకుంటున్నారీసారి కావాలనుకుంటే మన సుందరికి ఛాన్సుంటుంది"

'సినిమాల్లోనా ?' అన్నట్టు చూసింది కౌసల్య

జగన్మోహన్ శ్యామలరావుతో ఆ సాయంత్రమంతా చాలా వివరంగా మాట్లాడాడు సుందరి వింటూ కూచుంది! వినలేనట్టు చిరాకు పడుతూ లేచిపోయాడు సురేష్

"కాని— సినిమా రంగంలో చాలా అవినీతి ఉంటుందంటారు—" అంది సుందరి ఆ రాత్రి

"ఉంటే మనకేం ? మొనమొన్ననే కదూ సుందరీ మనం అనుకున్నదీ నీ సౌందర్యానికి

సార్థకత లభించాలని బహుశా ఇదే మార్గమేమో "

"కాని — నేను నటించగలనా ? స్టేజీమీద అయితే ఏవో డాన్సులూ అవీ చేశాను గాని "

"ఇప్పుడు స్క్రీన్‌మీద వెలిగిపోతున్న తారం కేమాత్రమూ తీసిపోవు సుందరీ! నువ్వు ఇలా మట్టిలో మాణిక్యంలా వుండిపోకూడదు నీ కిష్టమే కదూ ? చెప్పు— మీ వాళ్ళలో ఏమైనా అభ్యంతరాలుంటాయా ? పోనీ ఫుటోలు కావాలంటున్నాడుగా జగన్మోహన్ రేపు తీయించుకుని పంపుదాం అంతగా ఆ ప్రొడ్యూసర్లు అడిగినప్పటి మాట కదా అలోగా మనం ఆలోచించుకోవచ్చు "

చాలా రోజుల తర్వాత సుందరికి సినిమా కలలొచ్చాయి

— తోటలో తెల్ల చీరలో తను ఆడుతూ పాడుతోంది తన సినిమా పోస్టరు కిందే తను నిలబడి నవ్వుతోంది

మరునటి రోజు సాయంత్రం — అర్జెంటుగా తీయించిన ఫుటోలు జగన్మోహన్ కిచ్చి సాగనంపారు

"అయితే— ఇంత చదువూ చదివి— నువ్వు ఆ చచ్చు సినిమా ప్రపంచంలో జేరిపోతావా అక్కాయ్ నాకేమీ నచ్చటం లేదు—" అన్నాడు సురేష్

"అడిగితే ఫుటో లిచ్చింది, అంతేగా! అంతగా వాళ్ళు మళ్ళీ కనబడితే అప్పుడు ఆలోచించుకోవచ్చులే " అంది కౌసల్య "ఇంతకీ నీ సెలెక్షన్ అయిపోయిందిగా మరి "

"ఆఁ వాంటెడ్ కాలమ్స్ చూస్తూనే వున్నాలే " అన్నాడు సురేష్ రుసరుసలాడుతూ

"కొంపదీసి నిజంగానే ఆ ప్రొడ్యూసర్లు వొచ్చేస్తే ? " అంది సుందరి

"వాళ్ళదే అదృష్టం — చూస్తూండు —" అన్నాడు శ్యామలరావు

* * *

వారం రోజులకి ఒక మధ్యాహ్నం ఇంటిముందు కారాగింది జగన్మోహన్‌తో బాటు ఇద్దరు సినిమా మనుషులు ప్రవేశించారు శ్యామలరావు లేడు, బ్యాంకు కెళ్ళాడు ఆ ఇద్దరిలో ఒకాయన ప్రొడ్యూసరట, మరొకతను డైరెక్టరు

"సుందరీ— కేవలం నీకోసమే వచ్చారు వాళ్ళు ఏం నిర్ణయించుకున్నావ్ మరి— మీ ఇష్టం ఆ డైరెక్టరు ఓ కె రావు పేరే వుంటావు ఆయనవన్నీ రజతోత్సవం పిక్చర్లే "

కామేశ్వరరావుతో మాట్లాడారు వాళ్ళు సుందరిని చూశారు ప్రొడ్యూసరు చాలా పెద్ద మనిషి తరహాగా వున్నాడు "చూడమ్మా నా యిండస్ట్రీలో తెలియనివాళ్ళు లేరు నీలాంటి చదువుకున్న వాళ్ళు సినిమాల్లోకి రావల్సిన అవసరం ఉంది ఫ్రెష్ టాలెంటుని ఎంకరేజ్ చెయ్యటమే నా ఆశయం ఈ పిక్చర్లో అంతా కొత్తవాళ్ళే ఇంకా చదువుకుంటూ వుండేవాళ్ళుగూడా వున్నారు ఎక్స్‌పెరిమెంటల్ పిక్చర్! అందుకే కమర్షియల్ ఆర్టిస్ట్స్ ఎవ్వర్నీ తీసుకోలేదు "

ఐదు గంటలకి శ్యామలరావు రానే వచ్చాడు అతనూ చాలా థ్రిల్ ఫీలయాడు

మాటలు అలా చాలాసేపటిదాకా నడిచాయి

ప్రొడ్యూసరు—పేరు ధనపతి—చాలా సంస్కారి అనుకుంది సుందరి

మితభాషి అయిన డైరెక్టరు ఓ కె రావు చివరికి ఇలా అన్నాడు

"అంతా పద్ధతికి విరుద్ధంగా చేస్తానని పేరు నాకు ఈ పిక్చరు హీరోయిన్‌గా సుందరిగారు సరిపోతారని ఆ ఫొటోలు చూసిన క్షణమే అనిపించింది స్క్రీన్ టెస్ట్ అవసరమే ఉండదని ధైర్యం చేసేస్తున్నా నామినల్‌గా చేసినా — అది కన్ఫరమే షనే! పోతే— వాయిస్ కొంచెం ట్రయినింగ్‌తో బాగా మలచుకోవచ్చు ఇంతకీ— శ్యామలరావుగారూ ఏమంటారు ? ఓ కె యేనా ? "

చాలా దీర్ఘాలోచనలో పడిపోయింది సుందరి

"పోనీ— ఒకపని చెయ్యండి డిస్ట్రిబ్యూషన్ గొడవ వొకటుంది మాకు ఆ పని చూసుకుని రేపు సాయంత్రం వొస్తాం మళ్ళీ " అన్నాడు ధనపతి "అలోగా ఆలోచించుకుని మీ డెసిషన్ చెప్పండి వొకేరావు డిస్కవరీలంతా యిప్పుడు సూపర్ స్టార్సు— హీరోయిన్ సెలెక్షన్‌కి ఆయన పెట్టింది పేరు "

ఆ రాత్రి ఆ ఇల్లంతా ఆలోచనలతో మేలుకునే ఉంది

సుందరి సినిమాల్లోచేరి చెడిపోవటం తనకు ససేమిరా ఇష్టంలేదని తెగేసిచెప్పాడు సురేష్ ఇంకా వారించబోయాడుగాని, తండ్రి వారించటంతో ఆగిపోయాడు "చూడమ్మా — ఇందులో ఎవరి ప్రమేయంలేదు చిన్నప్పటినుంచి నిన్నెలా పెంచామో గుర్తులేదూ ? నీ నిర్ణయాలు నువ్వే తీసుకోవాలి ఏదొచ్చినా అనుభవించేది నువ్వే " అన్నాడు కామేశ్వరరావు

కూతుర్ని చాటుగా పిలిచి ఇలా చెప్పింది కౌసల్య "సినిమా వాళ్ళను గురించి నలుగురూ నాలుగు రకాలుగా అనుకుంటారు నీకు నలుగురితో పనిలేదు నువ్వు పెళ్ళయినదానివి మీ నాన్నగారి మాటే నా మాటాను నీ నిర్ణయం నువ్వు తీసుకో





మార్చి 1, 2, 3, తేదీలలో హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారి ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్ర రచయిత్రుల 11వ మహాసభలలో పాల్గొన్న డా పరిమళా సోమేశ్వర్, డా కె వి కృష్ణకుమారి, శ్రీమతి పవని నిర్మల ప్రభావతి, కుమారి వాసిరెడ్డి సీతాదేవి, శ్రీమతి శారదా అశోకవర్ధన్, శ్రీమతి కె రామలక్ష్మిగార్లని చిత్రంలో చూడవచ్చు

కాని వొక్కటి గుర్తుంచుకో నీ నిర్ణయానికి నీ భర్త సహకారం వుండేలా చూసుకో ''

తెల్లవారేదాకా భర్తతో ఈ విషయమే మాట్లాడుతూ ఉంది సుందరి శ్యామలరావుకి ఈసరికి స్పష్టమైన అవగాహన వచ్చేసినట్టుంది

''పేడలో పురుగులా ఎన్నాళ్ళు బ్రతికేం సుందరీ కానీ చూదాం ఏమౌతుందో నేనూ లాంగ్‌లీవ్ పెడతాను జీతం కోతపడినా పడనీ నీతి — అవినీతి — మనలోనే వుంటుంది మనం నిప్పయితే — అంటేది ఎవరు ? నీకెందుకూ భయం ? నీతో ఎప్పుడూ ఉంటాగా నేను ?''

ఆ వేళ శ్యామలరావు కౌగిట్లో కొత్త ఉత్సాహంతో కరిగింది సుందరి

మరుసటి రోజు సాయంత్రం ప్రొడ్యూసరు వచ్చే వేళకి, ఏదో పనుందంటూ వెళ్ళిపోయాడు మహేష్ ''అయామ్ వెరీ హాప్పీ '' అంటూ కామేశ్వరరావుతో కబుర్లు చెప్తున్నాడు జగన్మోహన్ టిఫిన్లు సిద్ధం చేస్తోంది కౌసల్య అద్దంలో చూసుకుంటూ తయారవుతోంది సుందరి సుందరి వేపు కూడా చూడకుండా, ఆలోచిస్తున్నాడు శ్యామలరావు

32

తొలిసారిగా ఫిలిం కెమెరా ముందు నిలుచున్న సుందరిలో ఆత్మ విశ్వాసం తొణికిసలాడుతోంది

అవతల నిలుచున్న శ్యామలరావు ఆమెకేసి తదేకంగా చూస్తున్నాడు

''స్టార్ట్ యాక్షన్ ! '' అన్నాడు ఓ కె రావు

సుందరి మీద తొలిషాటు— క్లోజప్ మాత్రమే

''రాజా— నిన్ను నేను ప్రేమిస్తున్నాను మనసారా ప్రేమిస్తున్నాను నామాట నమ్ము ''

అందానికి అవతలివైపు

అంది సుందరి కెమెరా లెన్సులోకి చూస్తూ, కెమెరానే ప్రియుడుగా భావిస్తూ

''కట్ ! '' అన్నాడు ఓ కె రావు

''ఓ కె '' అన్నాడు కెమెరామాన్ ''ఓ కె '' అంది సౌండ్‌బూత్

''షాట్— ఓ కె—'' అన్నాడు డైరెక్టర్ ఓ కె రావు

''అబ్బా— తొలిషాటే ఓ కె అనిపించేసు కున్నావు ఇంకేం ? '' అని అభినందించాడు నిర్మాత ధనపతి

ఫ్లోర్‌లోంచి ఇవతలికొచ్చిన సుందరిని మిగత టెక్నీషియన్స్ అందరూ కూడా అభినందించారు

శ్యామలరావు వంక చూసింది సుందరి, నవ్వాడ తను ''నాకు తెలుసు — నువ్వు చేయ్యగలవు'' అనే భావం ఉందతని చూపులో

షూటింగ్ శరవేగంతో జరుగుతోంది

డాన్సులున్నచోట కొద్దిగా కష్టమనిపించింది సుందరికి అయినా రెండు మూడుసార్లు డాన్సు డైరెక్టరు చేసి చూపించేసరికి సులభంగానే చెయ్యగలిగింది

షూటింగ్ సందర్భంగా మేకప్‌మాన్ నుంచి డైరెక్టరూ, హీరో దాకా పరాయి పురుషులు తనని తాకుతున్నప్పుడు ఇబ్బందిగా ఫీలయింది సుందరి శ్యామలరావే సర్దిచెప్పాడు ''ఇదంతా ఈ సినిమా ప్రపంచంలో రొటీను సుందరీ — పట్టించుకో కూడదు ''

సుందరి షూటింగులో ఉన్నంతసేపూ పక్కనే ఉంటాడు శ్యామలరావు మధ్యలో తీరిక దొరికి నప్పుడు మిగత టెక్నీషియన్స్‌తో మాట్లాడుతూ నవ్వుకుంటూ ఉంటాడు కాని, అతని ధ్యాస ఏ పరిస్థితిలోనూ సుందరిని వదిలిపోదు

సినిమా ముప్పావు భాగం పూర్తవుతూ ఉండగా 'రషెస్' వేశారు

తెరమీద తన ప్రతిరూపాన్ని చూసి ఎంతో ఆశ్చర్యపోయింది సుందరి ''సుందరీ! ఊహించినంత కంటె కోటిరెట్లు అందంగా ఉన్నావు నువ్వు ఈ నాటికి నీ సౌందర్యం సార్థకమైంది '' అనుకుంది లోలోపల

రషెస్ చూసిన చిత్రసీమలోని కొందరు ప్రముఖులూ, జర్నలిస్టులూ— సుందరిని వెంటనే ''కాబోయే సూపర్‌స్టార్''గా గుర్తించేశారు

అందరి ప్రశంసలూ విని తబ్బిబ్బయి పోయింది సుందరి

అద్దెయింట్లో తాత్కాలిక నివాసం

ఆ రాత్రి చెప్పలేనత ఆనందంగా ఉంది సుందరికి క్షణం ఊపిరి సలపకుండా శ్యామలరావుకి కబుర్లు చెప్పేస్తోంది ''శ్యాం డియర్ ఇవాళ నాకు పూల మేఘాలమీద తేలుతున్నట్టుంది అలా ఉన్నావేం ? రా ! '' అంటూ అతన్ని హత్తుకుంది

మెల్లగా ఆమె చేతుల్ని తొలగిస్తూ అన్నా డతను ''మరిచిపోయావా ? రేపు ఉదయాన్నే ఔట్‌డోర్‌కి ప్రయాణం, నిద్ర తగ్గితే ముఖమూ గొంతూ పాడవుతాయి కమాన్ నిద్రపో ''

సుందరి ఔట్‌డోర్ ముగించుకుని వచ్చి రాగానే తెలిసింది— ఇద్దరు నిర్మాతలు ఆమెకోసం వచ్చి వెళ్ళారని

సాయంత్రంలోగా వాళ్ళు మళ్ళీ రానే వచ్చారు

చెరో అయిదువేలు అడ్వాన్సులిచ్చి సంతకాలు తీసుకుని వెళ్ళారు

ఈ ఫిలిం ముగిసీ ముగియయగానే సుందరి మరో రెండు సినిమాల్లో నటించాల్సి ఉంది !

శ్యామలరావు ఉత్సాహానికి పట్టపగ్గాలు లేవు ''చెప్పానుగా సుందరి నీ అందానికి అదృష్టం కూడా తోడవుతోంది నౌ — ది సూపర్‌స్టార్ ఈజ్

విభిన్న సంస్కృతులు!

రోములో ఉంటే రోమనులవలె ప్రవర్తించాలన్నది సామెత అయితే సంస్కృతీ, ఆచారాలు దేశాన్నిబట్టి మారుతుంటాయి అమెరికాలో ''థ్యాంక్స్''ను విరివిగా వాడుతారు స్కాండినేవియా దేశాలలో దీనిని మరీ ప్రాచీన అలవాటుగా పరిగణిస్తారు జర్మనీలో కరచాలనం చేయటం మర్యాద కరచాలనం చేయకపోతే వారిని అనాగరికులని భావిస్తారు అయితే ఇదే జర్మనీ దేశస్థులు స్వీడన్‌లో 'థాంక్స్' చెప్పకుండా, కరచాలనం కోసం చేయిజాపితే, వీరిని అనాగరికులని భావిస్తారు గ్రీసు, టర్కీ వంటి కొన్ని దేశాలలో తల ఆడిస్తే, కాదని అర్థం కానీ జర్మనీలో తల ఆడిస్తే అవునని అర్థం విదేశాలలో విహరించాలంటే ఆ దేశపు భాష మాత్రమేకాక, ఆచార వ్యవహారాలను కూడా తెలుసుకోడం మంచిది !

ఎమర్జింగ్ —'' అన్నాడు ఉల్లాసంగా

*　　*　　*

సుందరి నటించిన కొత్త ఫిలిం రిలీజయింది

రాత్రి తొమ్మిది గంటలకు ఓ కె రావు ఫోనేసుకొచ్చాడు ''శ్యామలరావుగారూ! స్మాష్ వక్సెసండీ ఇప్పుడే ఫస్టుషో మెసేజెస్ అన్నీ అందాయి మ్యాట్నీల్దాకా వో మాదిరిగా వుందిగాని ఇహ ఇప్పుడెత్తుకుంది! సుందరీ మై హార్టీ కంగ్రాచులేషన్స్! వస్తాను వేరే డిస్ట్రిబ్యూటర్ని కలుస్తానన్నాను ''

పేపర్లలో అడ్వర్టయిజుమెంట్లలో సుందరి బొమ్మలు సినిమా పత్రికలలో పతాక శీర్షికలలో సుందరి పేరు తొలి చిత్రంలోని ఫుటోలు వాల్‌పోస్టర్లలో సుందరి

వారం తిరక్కుండానే సుందరికి అభిమానుల నుంచి ఉత్తరాలు రాసాగాయి అందులో అప్పుడే కాస్త మోతాదు దాటినవి కూడా ఉన్నాయి వాటిని తిరగేస్తూ నవ్వుకుంటోంది సుందరి కొన్ని శ్యామలరావుకు చూపెట్టి అతణ్ణి నవ్విస్తోంది

''హ్యాపీ లైఫ్ ?—'' అన్నాడు శ్యామలరావు

''థ్రిల్లింగ్! క్వైట్ ఎగ్జయిటింగ్ '' అంది సుందరి ఆమెకు చాలా గొప్పగా ఉంది

33

''అరె— అదేమిటి!— నాన్నా! అమ్మా! రండి రండి చెప్పా పెట్టకుండా వొచ్చేశారేంటి? నయం— నిమిషం దాటి వచ్చి వుంటే షూటింగుకి వెళ్ళిపోయేదాన్ని! సురేష్!— నువ్వయినా ఒక టెలిగ్రాం ఇవ్వలేకపోయావా? తాయారూ! ఆయనెక్కడున్నారు? ''

షూటింగుకి హడావుడిగా తయారవుతున్న సుందరి హఠాత్తుగా వచ్చిపడిన కుటుంబ సభ్యుల్ని చూసి గుక్కతిప్పుకోలేక పోతోంది

''తాయారూ? ఆయనెక్కడ? '' అంది సుందరి

''ఇందాకా పెద్దకార్లో వచ్చినాయనతో పైన గదిలో మాట్లాడుతున్నారమ్మా పిలవమన్నారా?''

''ఆఁ పిలు వూఁహూఁ వొద్దులే నేనే చూస్తాను ఎలాగూ వస్తారుగా ''

ఫోన్ మోగింది ''అవును సుందరి హియర్ ఇదిగోనండి బైలుదేరుతున్నా ఇప్పుడే అనుకోకుండా మా పేరెంట్సొచ్చారు హీరో వొచ్చారా? ఆఁ అలాగే పావుగంటలో వస్తాను అబ్బె వొచ్చేస్తున్నానండి అలాగే అలాగే ''

ఫోన్ పెట్టేస్తుండగా, శ్యామలరావు రానే వచ్చాడు ''ఓ! మామయ్యగారు! ఎప్పు డొచ్చారు? అత్తయ్యగారూ! కులాసా? ''


''బావా అక్కతోబాటు షూటింగ్‌కు నువ్వూ వెళ్తున్నావా? '' అని అడిగాడు సురేష్

''అవునూ ''

''నేనూ రావొచ్చా? ''

''సుందరీ మేమంతా వస్తే అక్కడేమైనా ఇబ్బందా? '' అంది కౌసల్య

''భలేవారండీ హీరోయిన్ సుందరి ఎందరిని తీసుకెళ్ళినా వాళ్ళు భరించాల్సిందే భరిస్తారు రండి వెళ్దామయితే ''



కుశలప్రశ్నలు వెయ్యబోయాడు కామేశ్వరరావు కాని — అందుకైనా అది సమయం కాదని గ్రహించి, ఊరుకుండిపోయాడు

''అయితే — మీరు వస్తారా? '' అంది సుందరి

ఇవాళ ముఖ్యమైన ప్రేమ ఘట్టాలున్నాయి తల్లీ తండ్రీ తమ్ముడూ ఉండగా నటించటానికి ఫ్రీగా ఉండదేమోననిపించింది

సుందరి అభిప్రాయాన్ని శ్యామలరావు ఇట్టే పసిగట్టాడు

''కుశలం మాట్లాడుకోవటానికైనా ఇక్కడిప్పుడు టైం లేదుగా అక్కడికెళ్ళి లీషర్‌లో మాట్లాడుకోవచ్చు ప్రయాణంతో అలిసి ఉన్నారు గనుక ఎక్కువసేపు అక్కడా ఉండలేరు కారులో ఇక్కడికే పంపేద్దాం లంచ్‌కి ఏం మామయ్య గారూ మేమా? మేము సాయంత్రందాకా అక్కడే ''

ఫోను మళ్ళీ మోగింది శ్యామలరావే తీసి మాట్లాడాడు ''ఇదుగోనండి వచ్చేస్తున్నాం ఎబవుట్టు లీవ్ ఇన్ ది కార్ ఓకె ''

''పదండమ్మా '' అని బయలుదేరదీసింది సుందరి

(ఇంకా వుంది)

వ్యక్తిగతం



గాబ్రియెల్ గార్సియా మార్క్వెస్‌కి 1982లో నోబెల్ బహుమతి వచ్చింది-సాహిత్యానికి ఈయన కొలంబియా దేశం వారు మార్చి 6 వాడు న్యూఢిల్లీకి వచ్చారు ఎవరితో? క్యూబా అధ్యక్షుడు డా ఫిడెల్ కాస్ట్రోతో ఇద్దరూ స్నేహితులు అంతేకాదు, ఫిడెల్ కాస్ట్రో ఈయన పుస్తకాలని చదువుతాడుట.



బంజారీబాబా ఎవరు? ఆయన పేరేమిటి? ఎక్కడివాడు? ఎవరికీ తెలీదు ఆయన ఏమి చేసేవాడు? మధ్యప్రదేశ్ లోని రాంపూర్‌లో ఒక వీధిలో ఒక అంగడి మెట్ల దగ్గరే నివసించేవాడు ఆయన రుగ్మతలు నయంచేసేవాడని జనం నమ్మేవారు ఒక్కొక్కసారి రోజుకు 5000 మంది ఆయన దగ్గరికి వచ్చేవారు ఆయన ఇటీవలే చనిపోయాడు అసలు బంజారీబాబా [ఖాన్ బాబా]కి ఇంత పేరు రావటానికి కారణం ఒరిస్సాలోని గ్రామంలో ఉండే ఒక వృద్ధ మహమ్మదీయ సాధువుట ఆయన బంజారిబాబా మహిమలని గురించి చెప్పేవాడుట



క్రౌర్యానికి మరో పేరుగా దేశంలో సంచలనాన్ని సృష్టించిన బందిపోటురాణి ఫూలన్ దేవి తన విరోధులవల్ల వచ్చే ముప్పు వించి తప్పించుకోడానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి లొంగిపోయింది, కానీ ఈ సంఘటన వల్ల మధ్యప్రదేశ్ - ఉత్తర్ప్రదేశ్ ప్రభుత్వాల మధ్య ఉన్న సదవగాహన దెబ్బతిన్నది

వారఫలం

8-4-1983 శుక్రవారం మొదలు
14-4-1983 గురువారం వరకు

♈ మేషం ధన రూపంగా మీకు ఎలాంటి యిబ్బంది లేదు సుఖ శాంతులకు లోపం లేదు అయినవారి మూలాన యిబ్బందులు కలుగ వచ్చు వ్యాపారాలలో చవలు ఫలవంత మవుతాయి స్త్రీలకు ఉద్యోగంలో నూతనావకాశాలుండగలవు ఆదాయ మున్నది

♉ వృషభం ధన లోపం కనిపిస్తుంది, అందుకు తోడు అశాంతి పరిస్థితులు కూడా ఏర్పడ నున్నవి ఉద్యోగంలో అభివృద్ధి కార్యక్రమం కొనసాగుతుంది ధన లోపం కనిపిస్తుంది స్త్రీలకు నూతన నోద్యోగం సంప్రాప్తించే అవకాశం గల వారమే

♊ మిధునం. ధన లోపం, అధికారంలో యిబ్బంది, వృత్తిలో మార్పు, చేతికి ధనం అందక పోవటం చెప్పదగిన మార్పులు మొగమాటాలకు పోవద్దు స్త్రీలకు అధికారాభివృద్ధి, ఆదాయాభివృద్ధి, ఉద్యోగం సంప్రాప్తికి అవకాశం గలవారం ప్రయత్నాలు ఫలవంతం కాగలవు

♋ కర్కాటకం చాల దినాలుగా జరుగని పనులు సులభంగా నెరవేర గలవు మధ్య మధ్య కొంచం విలంబనం జరిగినా మీ ఆశయం సఫలం అయ్యే వారమే వ్యాపారం సాఫీగా జరిగి పోవటం కూడా గమనించ గలుగుతారు స్త్రీలకు నూతన ప్రయత్నాలు ఉద్యోగ రీత్యా చేస్తే ఫలింప గలవు ఆదాయ లోపం కనిపించదు

♌ సింహం మిత్రులతోనో కావలసిన వారితోనో, సంబంధులతోనో ఘర్షణకు దారి తీసే మార్గాలున్నాయి, జాగ్రత్త! ప్రయాణం తప్పనిసరి యైతే తప్ప మానుకోవటం శ్రేయస్కరం స్త్రీలకు సులభంగా ఒకానొక కార్యం నెరవేరే ఉపాయ మున్నది అధికారులతో జరిగే మేలుంటే సంభవమే

♍ కన్య ధన రూపంగా, వస్తు రూపంగా, మేలు చేకూర గల సమయం వారాంతంలో ఒకానొక వ్యవహారం, పరిష్కారం కాగలదు కోర్టు వ్యవహారాలున్నా, రాజకీయంగా పరిష్కరింప దగిన వ్యవహారాలున్నా అనుకూలంగా నెరవేర గలవు స్త్రీలకు సుఖ శాంతులకు లోపం రాదు పదిమందిలో ప్రతిష్ఠ అతిశయింప గలదు ధన లోపం ఏ మాత్రం కనిపించదు, శుభ కార్యాలలో చవలు కూడా చేయ గలుగుతారు

♎ తుల నీతిగల మీరు ఎంత పొంచినా అవినీతికి లొంగిపోరు స్తోత్ర ప్రియులు వెంటబడటం గమనించ గలుగుతారు మీ ఆలోచనలకు ఒక విధంగా మంచి ఫలితమే లభిస్తుంది స్త్రీలకు బంధు విరోధమో, ఉద్యోగ మార్పో, ఆదాయ లోపమో కనిపిస్తుంది

♏ వృశ్చికం విధి విరామం లేకుండా కృషి చేస్తారు అయినా ప్రయోజనం లేదు అధికారులను గమనించక పోతే అననుకూలతయే సంభవం స్త్రీలకు నగలు కొనుగోలు చేయటం నూతన వస్త్రాలు సేకరించు కోవటం, చాలకాలంగా పరిష్కరింప బడని వ్యవహారం ఒక రేవు చేరటం గమనిస్తారు

♐ ధనుస్సు ఆదాయం, అనుకూలం, ఉద్యోగ లాభం, కొందరకు నూతన పదవి లభించటం, వృత్తిలో పెంపు సంభవం దూర బంధువులు యింటికి రావటం సంభవం స్త్రీలకు వృత్తిలో పెంపు, శుభ కార్యానుకూలతకు అవకాశం గల వారమే

♑ మకరం చాల కాలంగా మాట పట్టింపు మూలంగా దూరంగ విడివడి పోయిన మిత్రులు, బంధువులు ఒకరొక్కరుగా యింటికి చేరుకో గలరు వ్యాపారంలో కొందరకు సర్వానుకూలత చేకూరుతుంది స్త్రీలకు నూతన వస్తువులు సేకరించు కొనుట, నూతన బంధువులు దాపున చేరటం, నూతన వస్త్ర సేకరణకు అవకాశం గల్గటం గమనించ గలరు

♒ కుంభం వ్యాపారం చేయాలను కోవటం తప్పుగాదుగాని సక్రమంగా, లాభదాయకంగా నెరవేర్చ లేకపోవటం తప్పు రాజకీయంగా ఏదో మేలు చేకూర నున్నదని గ్రహించాలి స్త్రీలకు వస్త్ర వాహనాలు కొనుగోలు చేయటం, ఉద్యోగంలో మేలు చేకూరటం, గమనించ నున్నారు

♓ మీనం పోయిన వస్తువులను మరలా సేకరించుకొనే అవకాశ మున్నది ప్రతిభ గలవారి స్నేహం సమకూడుతుంది సులభంగా ఒకానొక వ్యవహారం నెరవేరుతుంది స్త్రీలకు అనుకోకుండా ధనాదాయమో, ఉద్యోగావకాశాలకు అనుకూల వారం ఆరోగ్య భంగం చెప్ప విలులేదు

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి ★

కొత్త సీరియల్ ప్రారంభం !

రేపటి ఉదయం

ప్రతాప రవిశంకర్

చెరువు కట్టమీదనించి వస్తున్న గాలి తెరలుతెరలుగా పైకి లేస్తోంది ఎండ ఫెళ్లు మనటంలేదు. రోగం వచ్చినవాడిలా నీరసంగా వెలుగుతున్నాడు సూర్య భగవానుడు. ఎండాకాలంలోనే ఆయన ప్రతాపం అంతా...

గాలితో కలిపి చెరువు కట్టమీద వున్న తంగేడు చెట్లు తలలు వూపుతున్నాయి

ఆ చెట్ల వెనుక ఇప్పుడో — ఇంకాసేపట్లోనో పడిపోతానన్నట్టు వొంగిపోయిన ముసలిదానిలా వున్న స్కూల్లో పిల్లలు గోలగా అరుస్తూ పాఠాలు చదువుతున్నారు

దూరంనించి వింటున్నవాళ్లకు వాళ్ల పాఠాలు చదువుతూ అరుస్తున్నట్టుగా వుండదు ఎవరో చచ్చిపోతే గుండెలు పగిలిపోయేట్టుగా శోకాలు పెట్టి యేడుస్తున్నట్టుగా వుంటుంది

వాళ్ల రోజూ అంతే ఖండివాదు అదిలిస్తే పరుగులుదీసే గుర్రంలా వాళ్ళు మేష్టర్లు బెత్తం తీసుకుని బెదిరించగానే అరుపులకు లేస్తారు దుమ్ము పట్టి సైకిలు తొక్కేవాడిలా కొంచెంసేపు పెద్దగా పాఠాలు చదివి తర్వాత తక్కువ ఆపేస్తారు ఎవరో నోట్లో గుడ్డలు కుక్కినట్లుగా

పిల్లలు ఆ శోకాలు ఆపినప్పుడు రంగనాథం మేష్టారు ఈ లోకంలోకి వచ్చిపడతాడు రపీమని

ఆయన స్కూల్‌కి హెడ్‌మాస్టరు ఆ శిధిలమైపోయిన దేవాలయంలావున్న ఆ స్కూలును చూసుకుని మురిసిపోయే హెడ్ లేని మాస్టరు

ఆయనకు నిజంగానే హెడ్‌లేదు— అంటే బుర్రలేదు ఉన్నట్లయితే సమితి అధికారంలో వున్న ఆస్కూలు హెడ్ మాస్టరుగా ఉద్యోగం చెయ్యకుండా బస్తీలో సోడాలు అమ్ముకునేవాడు

ఈ రకంగా అనుకుంటే రంగనాథం మేష్టారు హెడ్‌లేనివాడే కాని ఆయనకు హెడ్ వుంది మామూలుగా కాదు అందరికంటే ఎక్కువగా ఆయనతల ఆయన మిగిలిన శరీర భాగాలకంటే పెద్దదిగా వుంటుంది అందుకే ఆయన్ని చాలామంది హెడ్డు మాస్టరనే అంటారు

పెద్ద గుమ్మడికాయలాంటి తలకు సన్నటి పొట్లకాయల్లాంటి కాళ్ళు—చేతులు అంటించినట్టు వుంటాడు— దిష్టిబొమ్మలా కూడా వుంటాడు ఇంకా ఎట్లాగయినా వుంటాడు ఎట్లా అనుకుంటే అట్లా—

పిల్లలు ఒక్కసారిగా పాఠాలు ఆపేసరికి ఆయన భరించలేకపోయాడు ఎప్పుడూ పిల్లలు పెద్దగా అరుస్తుంటేనే వాళ్ళు పాఠాలు చదువుతున్నట్టు లెక్క తను చదువు చెబుతున్నట్టు లెక్క ఆ వూళ్లో బడివున్నట్టు లెక్క

"నోర్లు పడిపోయాయా చదవండి వెధవల్లారా"

రంకె వేశాడాయన— నిజంగా ఆయన అరిస్తే రంకె వేసినట్టుగానే వుంటుంది— చిన్న పిల్లలయితే పడలి చస్తారు

కొరడా ఝుళిపించినట్టుగా పిల్లలు మళ్లీ నోర్లు తెరిచారు హెడ్‌మాష్టరు ననుసరించి ఆ స్కూల్లో మిగిలిన నలుగురు పంతుళ్లూ పిల్లలందరినీ అరిపించేస్తున్నారు

ఈ శోకాల మధ్య స్కూల్లోకి వచ్చిన పోస్ట్‌మేన్ గుమ్మం దగ్గరే ఆగిపోయి "మేష్టరుగారూ" అని గొంతు చించుకుని అరవటం రంగనాథం మేష్టారుకు వినిపించలేదు

ఆయన సమాధిలోకి వెళ్లిన వశిష్ఠమునిలా గీతా పారాయణ పుస్తకాన్ని చదవటంలో లీనమయిపోయాడు

మేష్టారి ఆలోచనలన్నీ ఎప్పుడూ పరలోకం గురించే—

ఇహంలో ఏముంది ? అన్నీ బాధలే అంటాడు ఎవరయినా ఆయన్ని కదిలిస్తే— అందుకే ఆయన్ను ఎవ్వరూ కదిలించరు

పోస్ట్‌మేన్ సరాసరి ఆయన దగ్గరకు వెళ్లి మేష్టర్ని పెద్దగా పిల్చాడు

అప్పుడు ఆయన గీత సారం నించి బయటపడి "నువ్వేటోయ్ అబ్దుల్లా" అన్నాడు నవ్వి

"ఇదుగో ఇది మీ ఉత్తరం" అని ఓ కవర్ని ఆయన చేతిలో వుంచి బయటకు వెళ్లిపోయాడు పోస్ట్‌మేన్ సినిమాలో ఒకే డైలాగ్ వున్న ఎక్స్‌ట్రా నటుడిలా —

అప్పటికే పిల్లలందరూ నోటికి తాళాలు వేశారు మేష్టారికి ఏదయినా ఉత్తరం వస్తే వాళ్ల చదవటం నిలిపివేస్తారు అది రివాజు

గబగబా ఆ కవరును చించాడాయన చదవటం మొదలు పెట్టాడు

'మేష్టరూ— మీకు నా నమస్కారములు ఇక్కడ నేను ఆరోగ్యం దృష్ట్యా క్షేమంగానే వున్నాను కాని మనస్సుకు శాంతి మాత్రం లేదు అసలు మీరు నాకు రెక్కలు ముక్కలు చేసుకుని బియ్యే వరకు ఎందుకు చదువు చెప్పించారు ? నేను ఇంతదాకా చదువుకోకుండా వున్నట్లయితే మన వూళ్లోనే కూలిపని చేసుకు బతికే వాడిని కాని ఇంత చదివి ఇప్పుడు మన వూళ్లో ఆ పని చెయ్యలేను నా చదువు నాకు ఉద్యోగం ఇప్పించలేకపోయింది ఇక్కడ నా లాంటి నిరుద్యోగులు వేలమంది వున్నారు వాళ్లలో నేనొకడిని చివరికి చదువుతో సంబంధం లేకుండా మనిషిగా ఓ పని సంపాదించుకోగలిగాను సినిమాహాల్లో పగలల్లా ఏదో పని చెయ్యటం రాత్రిపూట వాల్‌పోస్టర్లు అంటించటం వాళ్ల ఇచ్చే జీతం ఎందుకూ సరిపోదు అయినా తప్పదుకదా బతకటానికోపని ప్రస్తుతం నా నివాసం సినిమాహాల్లోనే ఇక్కడ నేను బియ్యే చదివానని తెలిస్తే ఈ ఉద్యోగం కూడా దొరికేది కాదు వీళ్లతో ఫోర్తు ఫారం ఫెయిలయ్యానని

చెప్పాను ఇంత చదివి కూడా పొట్ట కింత కూటి కోసం ఇలా చెప్పకోవలసిన అవసరం రావటం సిగ్గు చేటుగా వుంది క్షమించండి మేష్టారూ మీకు నేను ఏ విధంగానూ సహాయపడలేక పోతున్నాను త్వరలో మళ్లీ ఇంకో ఉత్తరం రాస్తాను నా ఎడ్రస్ను కూడా రాస్తున్నాను మీరు వెంటనే జవాబు రాయండి ఇక సెలవు తీసుకుంటాను—

మీ శిష్యుడు నిరంజనం'

ఆ ఉత్తరం చదువుతున్నప్పుడే రంగనాథం మాష్టారి కళ్ళ వెంట నీరు కారిపోయాయి

ఆ సమయంలో మేష్టారు రంకె వేయరని తెలిసిన పిల్లలు యజమాని బలహీనతను గుర్తించిన ఎద్దుల్లా మెదలకుండా వుండిపోయారు

ఆయన కన్నీళ్ళు తుడుచుకుంటూ వుంటే ఎవడో ధైర్యంగల విద్యార్థి ''ఏముంది మాష్టారూ ఆ ఉత్తరంలో'' అని అడిగేశాడు—

''చదువుకున్న ఉద్యోగి యేడుపురా'' అలా అంటున్నప్పుడు మేష్టారి గొంతు పూడుకుపోయింది

2

దూరంగా చీకటి మోగించిన విజయఢంకా వినిపించగానే భయపడిపోయిన సూర్యుడు గబగబా కొండలవెనక్కు పరుగెత్తి తలదాచుకున్నాడు

స్వైరవిహారానికి బయల్దేరింది భయంలాంటి చీకటి

అరగంట క్రితమే ఆ వూరంతటా ఇళ్ళలో వెలిగించబడిన నూనెదీపాలు కోపంతో ఎర్రబారిన రాక్షసుడి గుడ్లలా వున్నాయి

చీకట్లో బయట అరుగుమీద కూర్చుని ఎవరితోనో హస్కు కొడుతున్నాడు రంగనాథం మేష్టారు ఆ టైములో ఆయన అరుగుమీద కూర్చుని బీడీ కాలుస్తూ అలా హస్కు కొడతాడని ఆ వూళ్ళో అందరికీ తెలుసు

ఓ రైతుతో మాట్లాడుతున్నాడాయన మాట్లాడుతున్నాడన్నమాటేగానీ ఆయన ఆలోచనలన్నీ తన శిష్యుడు నిరంజనం ఆ రోజు రాసిన ఉత్తరం మీదేవున్నాయి ఎంత కాదని అనుకున్నా ఏదో బాధ వుంటుంది ఆయన హృదయంలో కలుక్కుమంటూనే వుంది ముల్లులాగా

తెలివిగలవాడు — కష్టపడి చదివినవాడు — ఫస్టుక్లాసు తెచ్చుకున్నవాడు — భవిష్యత్తు గురించి ఎన్నెన్నో కలలు కన్నావాడు—తల్లీ తండ్రీ లేనివాడు— ఒక అనాథ — తననే తన సర్వస్వంగా భావించిన తన శిష్యుడు — ఈ రోజు గోడలకు సినిమా పోస్టర్లు అంటిస్తున్నాడు బస్తీలో

ఇంతకంటే ఘోరం ఏం వుంటుంది ??

'నిరంజనం' మేష్టారి హృదయం బాధతో మూల్గింది

''వెళతాను పంతులుగారూ అన్నం తిని చేను దగ్గరకు కాపలాకు వెళ్లాలి'' అని మేష్టారి దగ్గర సెలవు తీసుకుని చీకట్లో కలిసిపోయాడు ఆ రైతు

మళ్లీ ఒంటరివాడైపోయాడు మేష్టారు

బీడీ ఆరిపోయింది మళ్లీ వెలిగిద్దామని ఎక్కడేవున్న అగ్గిపెట్టె తీశాడు అందులో ఒకే ఒక్క అగ్గిపుల్ల వుంది

వెలిగించాడు రివ్వున గాలి కొట్టింది టప్పున ఆరిపోయింది అగ్గిపుల్ల మంట



''సరళా'' బయటనించే కేకవేశాడాయన అది రంకెకాదు ఆయన బళ్లోనే రంకెలు వేస్తాడు

''ఏమిటి నాన్నా'' గుమ్మం దగ్గరకు వచ్చి తల బయటపెట్టి అడిగింది మేష్టారి రెండో కూతురు సరళ

''దీపం తీసుకురా బీడీ వెలిగించుకోవాలి ''

ఆమె లోపలికివెళ్ళింది నిమిషం తర్వాత చేత్తో దీపంతో వచ్చింది

బీడీ వెలిగించుకుని కూతురికి ఇచ్చాడు దీపం బుడ్డిని—ఇచ్చి ఒకసారి కూతురి మొహంలోకి చూశాడు

ఆయన గుండెల్లో శూలంపెట్టి పొడిచినట్లు అనిపించింది

నుదుట బొట్టులేని కూతురు మొహం చంద్రుడులేని ఆకాశంలా కనిపించింది

లోపలకు వెళ్ళిపోయింది ''దీనికెన్నేళ్లు ?'' అన్న ఆలోచనవచ్చింది మేష్టారికి ఆ క్షణంలో—

'ఇరవైనాలుగు' తనే గుర్తుచేసుకున్నాడు

'ఇరవై నాలుగేళ్లకే ఆడదానికి వైధవ్యమా ?' పొగను బయటకు వదులుతూ అనుకున్నాడు

మేష్టారి పిచ్చిగానీ మొగుడు పోవటానికి— నుదుట కుంకుమ చెరిగిపోవటానికి —చేతుల గాజులు చిట్లిపోవడానికి—పసువు కుంకుమలు అందనివిగా అయిపోవటానికి—విధవగా ఓమూల కూర్చోటానికి వయసుతో పనేముంది??

బయటకు వచ్చిన పొగ గాలిలో కలిసిపోతోంది

మేష్టారి దొడ్లో కట్టెల పొయ్యిలోనించి దట్టమయిన పొగ నిలువుగా పైకిలేస్తోంది

పొయ్యిముందు కూర్చొని బాకా వూదు తున్నట్టుగా బుగ్గలను పూరించి మండని కట్టెలను వూదుతోంది మేష్టారి ధర్మపత్ని సత్యవతమ్మ

ఆమె నిజంగా ధర్మపత్నే—ఆమెకాకుండా ఇంకో ఆడది ఎవరయినా ఆమె స్థానంలో వున్నట్లయితే ఆ ఇంటి కాపురం చెయ్యలేక ఏనాడో ఎవరితోనో లేచిపోయేది అలా చెయ్యకుండా వున్నట్టయితే చెరువుకు నీళ్లకు వెళ్లినప్పుడు ఎవ్వరూ చూడకుండా అందులోపడి పైలోకాన్ని చేరుకునేది

కాని సత్యవతమ్మ ఇంకా బతికి వున్నదంటే అది మేష్టారి అదృష్టమే— ఆమె దురదృష్టమే

ఇంత మాత్రాన ఆమె గొప్ప సాత్వికురాలని కాదు సాధారణంగా ప్రతి ఆడదానిలోనూ వుండే అతిశయమూ, భర్తమీద వీలున్నంత అధికారం చెలాయించాలనే కోరిక ఆమెలోనూ వున్నాయి

ఆమె అదృష్టం పండింది— ఆ పొయ్యి మండింది కళ్లవెంట కారిన నీళ్లను తుడుచు కుంటూ ఇవతలకు వచ్చింది

పచ్చడి నూరుతోంది సరళ

''అందులో బెల్లం వేశావా ?'' కూతుర్ని అడిగిందామె

''వెయ్యలేదు బెల్లం ఇంట్లో లేదు ''

''ఈ ఇంట్లో ఏముంది బెల్లం లేకపోవ టానికి'' అని లాంతరు వెలిగిస్తున్న తన మూడో కూతురు సులోచనను మేష్టారి చొక్కా జేబులో డబ్బులుంటే తీసి నాలుగో కూతురు శశిచేత బెల్లం తెప్పించమని చెప్పింది

అరుగుమీద కూర్చున్న మేష్టారికి భార్య మాటలు వినిపించాయి

'జేబులో వున్న ఆ పావలా ఖాళీ' అనుకున్నాడు

తండ్రి చొక్కా జేబులో చెయ్యి పెట్టింది సులోచన ఆమెకు జేబులో డబ్బులు ఎక్కడా దొరకలేదు

కాని — నిరంజనం దగ్గరినించి ఆ రోజు ఉదయం వచ్చిన ఉత్తరం మాత్రం చేతికి తగిలింది దాన్నే బయటకు తీసింది

లాంతరు వెలుతుర్లో కవరుమీది ఎడ్రసును చూసింది

సులోచన గుండెలు గుబగుబలాడాయి — సంతోషంతో

ఆ దస్తూరి ఎవరిదో సులోచనకు తెలుసు ఆ దస్తూరి రాసిన చెయ్యి ఎవరిదో తెలుసు ఆ చెయ్యి గల మనిషి ఎవరో తెలుసు —

ఇంకెవరు ?

నిరంజనం

రేపటి ఉదయం

అప్పటికప్పుడే ఆ ఉత్తరాన్ని చదవాలనే ఆరాటం సులోచనను కదిలించివేసింది గాలిలా —

కాని చదవలేదు ఆ ఉత్తరాన్ని చదవటానికి అది సమయం కాదు

దాన్ని మడిచి జాకెట్టులో గుండెల మధ్యన దాచుకుంది పదిలంగా —

నిరంజనానికి ఆమె హృదయంలో చోటిచ్చింది— అతను రాసిన ఉత్తరానికి గుండెలమధ్య చోటిచ్చింది

''ఎంతసేపే వెతకటం ?''

విసుగ్గా అడిగింది తల్లి వాకిలిదగ్గరకు వచ్చి

''జేబులో డబ్బుల్లేవు''

''లేవా ? ఆయన్నడుగు '' మళ్లీ కట్టెలను మండించటానికి వెళ్లిందామె

''నాన్నా''

''విన్నానే ఆ జేబులోనే వుండాలి ఓ పావలా''

''అందులో బాగా వెతికాను లేదు''

''లేదా ?''

''లేదు''

''బాగా చూశావా ?''

''చూశాను''

''అయితే ఏమయి ఉంటుంది ?''

''ఏమో !''

''ఆ వెధవ తీసుకెళ్ళి ఉంటాడు ''

వెనక్కి మళ్ళింది సులోచన

ఇక్కడ వెధవ—అంటే కాశీపతి కాశీపతి అంటే మేష్టారుగారికి పుట్టిన ఒకే ఒక్క కొడుకు—మొదటి ఇద్దరు ఆడపిల్లలు తర్వాత కాశీపతి పుట్టాడు మేష్టారు ఎక్కడ బాగుపడిపోతాడోనని— ఆతర్వాత మేష్టారు అటువంటి కొడుకు కావాలని ఇంకో ఇద్దరు ఆడపిల్లల్ని కన్నాడు—ఇంకా కనేవాడే—భార్య ఇక నేను కనలేనన్నది — అనటమేకాకుండా మేష్టారి ప్రయత్నాలను సమూలంగా నాశనంచేసే నాటు మందులు వాడింది—ప్రొడక్షన్‌ని ఆపేసింది

ఇందుకే మేష్టారికి భార్య అంటే కోపం— జాలి కూడా

భగవంతుడి నిర్ణయానికి వ్యతిరేకంగా నడుస్తోంది— ఇదివెళ్లేది తప్పకుండా నరకానికే— అనుకుంటాడు ఎవరయినా మేష్టారిని ఎంతమంది పిల్లలు అని అడిగినప్పుడు—

ఉన్నట్టుండి ''వాడెందుకు తీస్తాడు ? ఆయన గారే వచ్చేటప్పుడు ఏబీడీలో కొనుక్కొని వుంటారు'' లోపలినుంచి భార్య అంటున్న మాటలు ఆయనకు వినిపించాయి

నవ్వొచ్చిందాయనకు—తల్లిప్రేమ అనుకున్నాడు వెంటనే— మరి తండ్రిప్రేమ లేదా ? అనికూడా అనుకున్నాడు

మేష్టారికి కొడుకు కాశీపతిమీద ప్రతి తండ్రికి ప్రతి కొడుకుమీద వుండే ప్రేమ వున్నది — ఇందులో ఎటువంటి అనుమానమూ లేదు

ఎవరయినా 'మీ అబ్బాయిని కుక్క కరిచింది' అని చెబితే ఆయన వెంటనే 'అయ్యో — ఇప్పుడు వాడెక్కడ వున్నాడు ?' అని అడుగుతాడు ఆత్రంగా

ఇంకెవరయినా 'మీ కాశీపతి ఎవడి దగ్గరో నాలుగు రూపాయలు కాజేశాడని 'చెబితే' తన్నక పోయారా వెధవని నాకెందుకు చెబుతారు ?' అని కూడా అంటాడు.

ఇదీ మేష్టారికి కొడుకుమీద వున్న ప్రేమ

'జులాయి వెధవ ఎవరు ?' అని ఎవరైనా మేష్టారిని ప్రశ్నవేస్తే 'నా కొడుకు' అంటాడాయన వెంటనే

కాశీపతికి చదువు వంటబట్టలేదు ఇంటర్ నాలుగుసార్లు ఫెయిలయ్యాడు — ఆ తర్వాత ఇక నేను చదవనని తండ్రిమీద తిరగబడ్డాడు మేష్టారికి భయమేసింది వాడు తనని కొడతాడేమోనని — అందుకే మళ్లీ నోరెత్తలేదు దానికితోడు తల్లి సపోర్టు —

'అందరూ చదువుకునే బతుకుతున్నారా ?' అన్నదామె మళ్లీ 'చదువుకున్న వాళ్లందరికీ ఉద్యోగాలు వస్తున్నాయా ?' అన్నది ఇప్పుడు 'మీ శిష్యుడు నిరంజనం ఎంత గొప్ప ఉద్యోగం వెలగ బెడుతున్నాడు ?' అని ఆయన్ని నిలదీసి అడిగింది

పాపం — అన్నింటికీ మేష్టారికి మౌనమే శరణ్యం

ఈ విషయంలో ఆయన బలహీనుడు అసమర్థుడు ఆయన రంకెలు వెయ్యలేడు—ఆయన నోరు లేవదు

తల్లీ కొడుకు ఒక్కటే —

దీని గారాబమే వాడిని వెధవని చేసింది లేకపోతే వాడుకూడా నిరంజనంతోపాటే డిగ్రీ అయిందని పించేవాడు

అదృష్టంకొద్దీ ఏదయినా ఉద్యోగం దొరికితే తన గుండెలమీద బరువుతీరేది కొంతయినా — కాని ఇప్పుడు వాడుకూడా తన బరువును తనమీద మోపి నిర్దయగా చిందులు వేస్తున్నాడు

మేష్టారు ఆలోచిస్తున్నాడు

ఏమిటీ జీవితం ?

ఎన్నాళ్లిలా ? ఇంట్లోకి వెళితే గుండె బరువెక్కు తోంది వెళ్లకుండా ఎలా ?

ఇంకో రెండు బీడీలు కాల్చేసరికి ఒక్కొక్కరే ప్రయివేటు పిల్లలు రావటం మొదలుపెట్టారు లాంతర్లు — పుస్తకాలు తీసుకుని

అప్పుడే ఆయనకు పిలుపు వచ్చింది ఇంట్లో నించి ''నాన్నా—అమ్మ భోజనానికి రమ్మంటోంది ''

గుమ్మం దగ్గర నిలబడి చెప్పింది నాలుగో కూతురు శశి

''వస్తున్నా'' లన్నాడాయన అరుగుమీదనించి లేస్తూ

3

జడలు విరబోసుకుని — కొమ్మలు పెంచుకున్న రాక్షసిలా కొమ్మలు అంతటా పరచుకుని ఆ వూరికి మధ్యగా నిలబడివుంది పెద్ద మర్రిచెట్టు

దానికింద ఎవరో జారవిడిచినట్టుగా ఓ మూలగా వొరిగిపోయివుంది చిన్న డబ్బాకొట్టు

ఆ డబ్బాకొట్లో వెలుగుతున్న దీపం అవసాన దశలో వున్నవాడి ప్రాణంలా రెపరెపా కొట్టు కుంటోంది చెట్టు విసురుతున్న గాలికి

ఆ కొట్లో కూర్చున్న అల్లీ సాయిబు పెళ్లాం మీరాంబి చెట్టుకింద కూర్చుని పక్క వూళ్లో టూరింగ్ టాకీస్‌లో ఆడుతున్న సినిమా గురించి చెప్పుకుంటున్న కుర్రవాళ్ల మాటలను వింటోంది

అప్పుడే ఏదో సందులోనించి వున్నట్టుండి వూడిపడిన కాశీపతి జేబులోనించి పావలాబిళ్ల తీసి "రెండు సిగరెట్లు ఇవ్వు" అన్నాడు

"అబ్బో ఇవాళ పంతులుగారబ్బాయి సిగరెట్లు కొంటున్నాడే" డబ్బులు అందుకుని సిగరెట్లుఇస్తూ అన్నది మీరాంబి నవ్వుతో

వెంటనే కాశీపతికి చిన్నతనమనిపించింది తను బడిపంతులు కొడుకులా పుట్టకుండా వున్నట్టయితే రోజూ సిగరెట్లు కాల్చేవాడే కాని తన తండ్రికి బుద్ధిలేదు అందుకే దేశంలో ఇంకే వుద్యోగమూ లేనట్టు ఈ బడిపంతులు ఉద్యోగాన్ని ఎన్నుకున్నాడు— తనని ఇలా అవమానపరుస్తున్నాడు

ఎప్పుడోగానీ కాశీపతికి డబ్బులు దొరకవు ఆ దొరికినప్పుడు కాశీపతి తప్పకుండా సిగరట్లే కొంటాడు, అలా కొన్నప్పుడల్లా మీరాంబి ఇలా అంటూనే వుంటుంది ఐనా కాశీపతి ఎప్పుడూ దాని దగ్గరే సిగరెట్లు కొంటాడు ఎందుకంటే అది మంచి వయసులో వుంది ఎర్రగా వుంది దానికి ఎత్తయిన గుండెలు ఉన్నాయి— పమిటజారిపోయినా అది సరిచేసుకోదు నిర్లక్ష్యంగా వదిలేస్తుంది నవ్వుతూమాట్లాడుతుంది సిగరెట్టు అందుకుంటూ చేతిని కావాలని తాకినా—పట్టుకున్నా ఏమీ అనదు

ఇన్ని కారణాలవల్ల కాశీపతి— మీరాంబి డబ్బా కొట్లోనే సిగరెట్లు పర్చేజ్ చేస్తాడు అక్కడే ఓ సిగరెట్టు వెలిగించి మీరాంబితో కబుర్లు చెబుతూ పోజులు కొడుతూ దాన్ని తగలేసి వెళ్ళిపోతాడు

కాని ఈసారి కాశీపతి అక్కడ నిలబడి సిగరెట్టు వెలిగించలేదు రెండుసిగరెట్లనీ జేబులోవేసుకున్నాడు

"ఏరా టవున్లో బొమ్మ మారింది మనోడి సినిమా వచ్చింది వెళదామా" అన్నాడు కాశీపతి స్నేహితుడు అటువైపుగా సైకిలేసుకువచ్చి

"డబ్బులున్నాయా ?" వెంటనే అడిగేశాడు కాశీపతికి ఎటువంటి మొహమాటమూలేదు

"ఉన్నాయిగానీ ఈసారి సినిమాకు నన్ను నువ్వు తీసుకెళతానంటే ఇప్పుడు నేను నీకు డబ్బులు పెడతాను" అన్నాడు వాడు

"అట్లాగే తప్పకుండా" అన్నాడు కాశీపతి తలవూపి

"అయితే నువ్వు అన్నంతిని మాఇంటికి వచ్చెయ్, నేను నీకోసం ఎదురు చూస్తూ వుంటాను "అన్నాడు సైకిల్ని ముందుకు పోనిస్తూ

"పది నిముషాల్లోవస్తా" అని అక్కడినించి గబగబా కదిలాడు కాశీపతి

అతనికి సినిమాలంటే విపరీతమయిన పిచ్చి వరసగా మార్నింగ్ షో, మ్యాట్నీ, ఫస్టుషో, సెకండ్ షో, మిడ్‌నైట్ షో ఆతర్వాత ఇంకేదయినా షో వుంటే దాన్నికూడా చూసెయ్యగలడు అన్నం, నీళ్ల లేకుండా

అతను ఇంటికి వచ్చేసరికి మాష్టారు భోజనం చేస్తున్నాడు

కొడుకును చూసి ఆయన "ఏరా అయిందా బోడిముండ తిరుగుడు" అన్నాడు

కోపంగా తండ్రిని చూశాడు కాశీపతి ఆయనలా అనగానే పులి మేకను చూసినట్టు చూశాడు ఆ చూపులో 'నువ్వు నన్ను అడిగేవాడివా' అన్న భావం బాగానే వుంది

అయినా ఎందుకు అనవసరంగా గొడవ అవతల సినిమాకు టైమవుతోందని తండ్రిని దులపకుండా వదిలేసి "అమ్మా నాకూ్కడా తొందరగా అన్నం పెట్టవే" అన్నాడు

"ఏమిటా తొందర ? సినిమా ప్రోగ్రామా నాయనా" అని అడిగింది మేష్టారి నాలుగో కూతురు శశి

"నువ్వు నోరు మూసుకోవే పక్షీ ఎక్కడి కయితే నీ కెందుకు ?" అన్నాడు

కాశీపతి చెల్లెళ్లను — అక్కయ్యలను ఇంత గౌరవంగా తిడతాడు

"వాడెక్కడికెళితే నీ కెందుకే అందరూ వాడ్ని వేపుకుతినటమే వాడంటే ఈ ఇంట్లో అందరికీ అలుసే మగవాడన్న తర్వాత ఎట్లాగయినా తిరగ్గలడు నువ్వు రారా అన్నానికి "

కొడుక్కి గబగబా కంచంలో అన్నంపెట్టి పిల్చింది ఆ కన్నతల్లి

"జేబులో పావలా తీశావా ?" అన్నం కలుపుకుంటున్న కాశీపతిని అడిగాడు మాష్టారు

"ఏ పావలా ?" అని అడిగాడు కాశీపతి అమాయకంగా, పావలాల్లో కూడా రంగురంగులవీ, రకరకాలవీ వుంటాయన్నట్టుగా

"నా చొక్కా జేబులో వున్న పావలా "

"నాకేం తెలుసు ? ఐనా నేనెందుకు తీస్తాను ?" అన్నాడు కాశీపతి

"మీరే ఎక్కడో పారేసుకుని వుంటారు" అన్నది మేష్టారి భార్య

"అవున్లే నిజమే" అన్నాడాయన భార్యనీ, కొడుకునూ అదోలా చూసి

గబగబా అన్నం తిని కంచంలో చెయ్యి కడుకున్నాడు కాశీపతి ఐదు నిముషాల్లో అప్పటికే మేష్టారు బీడీ వెలిగించి ప్రయివేటు పిల్లల మధ్యకు వెళ్లిపోయాడు

తల్లి నడిగి రహస్యంగా కాశీపతి అర్ధరూపాయి తీసుకుని హుషారుగా ఇంట్లోనించి బయటపడ్డాడు సినిమా చూడబోతున్న ఆనందాన్ని తలుచుకుంటూ

కాశీపతి వెళ్లిపోయిన తర్వాత మేష్టారి భార్య— పిల్లలూ భోజనాలు అయినాయనిపించారు తర్వాత మేష్టారి భార్య మామూలుగానే పక్కింటికి ఓ గంట కబుర్లు చెప్పటానికి వెళ్లిపోయింది

మేష్టారు పిల్లలచేత దగ్గరుండి పాఠాలు చదివిస్తున్నాడు

ఎప్పటిదో పాత బొమ్మల పుస్తకాన్ని చూస్తోంది శశి

బండలయిపోయిన తన బతుకును తల్చుకుంటూ ముందు జీవితాన్ని గురించి ఆలోచిస్తూ, కంచాలను కడుగుతోంది సరళ


జాకెట్టులో గుండెల మధ్య దాచుకున్న నిరంజనం రాసిన ఉత్తరాన్ని చదవటానికి అవకాశం కోసం ఎదురు చూస్తోంది సులోచన మేష్టారు ఆ ఉత్తరం గురించి ఇంట్లో ఎవ్వరికీ చెప్పలేదు, చెప్ప దల్చుకోలేదు చెబితే భార్య తనని హేళన చేస్తుంది, తన ఆశలన్నీ కూలిపోతున్నాయని


సులోచన ఎదురు చూసిన అవకాశం రెండు గంటల తర్వాత గానీ రాలేదు ఇంట్లో అందరూ గాఢ నిద్రలో మునిగిపోయారు మెల్లగా మంచం మీదనుంచి లేచి ఉత్తరాన్ని బయటకు తీసి దీపం వెలుగులో చదివింది

తర్వాత ఆమె గుండెలను ఎవరో బలవంతాన నిర్దయగా మెలితిప్పినట్టు అనిపించి మవునంగా ఏడ్చింది

'నిరంజనం— ఇన్ని కష్టాలూ నీకేనా?' అను కుంది— ఉత్తరాన్ని మేష్టారి చొక్కా జేబులో వుంచుతూ

(ఇంకా వుంది)







స్త్రీ మనోభావాలకు అందమైన భాషలు ఎన్నెన్నో.
అందులో విమల్ ఒకటి.



చీరలు
జార్జెట్ • షిఫాన్
వాయిల్ • టిష్యూ • క్రేప్ • సిల్క్,

సినిమా





పెళ్లిచేసి చూపిస్తాం'లో విజయశాంతి, చంద్రమోహన్

బందిపోటు రుద్రమ్మలో
సుత్తి దెబ్బను మించిన దెబ్బ !

పోలీస్ స్టేషన్ . "బావా!" అంటూ కానిస్టేబుల్ 208 (సుత్తి వేలు) పరుగున వచ్చాడు

హెడ్ కానిస్టేబుల్ పద్మనాభం (సుత్తి వీరభద్రరావు) గంభీరంగా "షటప్!" ఇప్పుడు నేను డ్యూటీలో ఉన్నాను అన్నాడు.

ఓహో ! హెడ్‌గారూ ! ఇల్లనుకొని పెద్ద ఎస్ పి గారిలాగా పోజు కొట్టేస్తున్నారేంటి ?''

షటప్ ! నేను మాట్లాడానంటే ... హహహ్హా బొబ్బిలి పులిని ... డ్యూటీలో ఉన్నానంటే హహహ్హా కొండవీటి సింహాన్ని.''

మరి ఇంటికెళ్లారంటే — ?''

'మళ్ళీ—షటప్‌రా బామ్మర్ది...రెండొందల ఎనిమిదీ ఇల్లు ఇల్లాలూ ఏవీ ఈ పులిసింహానికి గుర్తురావు రాకూడదు అది మన సిద్ధాంతం.''

అలాగైతే అ గు ... చె !''

అ గు చె ! అంటే, ఏంటిరా బామ్మర్ది ?

అ — అంటే అక్క. గు — అంటే, గుట్టు. చె — అంటే చెప్తా .. అక్కతో నీ గుట్టు చెప్పేస్తా ! విరగబడి నవ్వాడు 208.

ఉలిక్కిపడ్డాడు పద్మనాభం. "అగుచె—అయితే, అగచాట్ల పాలవుతన్రా నా బామ్మర్ది !''

నా ముందే నువ్వు పోజులు కొడతావా, బావా ?

కొట్టను
నువ్వు బొబ్బిలి పులివా ?''
కాదు అది ఎన్ టి. ఆర్.''
కొండవీటి సింహానివా ?''
కాదు అది రామారావు.''



'అంతంచూసిన ఆడది'లో మాధవి

కదా ? ఈ అగుచె తప్పాలంటే మీ పెద్దమ్మాయిని నాకిచ్చి పెళ్ళి చెయ్ !

చేస్తాను అఁ! ఛీ — ఛీ! మా పెద్దమ్మాయిని నీకిచ్చి పెళ్ళి చెయ్యడమా ? అసలు నువ్వేంటి ? నీ పోస్ట్ ఏంటి ? నీ వెయిట్ ఎంత ?'

అయితే, ఇప్పుడే అ గు చె ! అంటూ 208 బయలుదేరబోయాడు

అబ్బా ! సుత్తి దెబ్బకంటే ఈ అగుచె దెబ్బ భరించలేకుండా ఉన్నాన్రా బామ్మర్ది 208 ! అంటూ పద్మనాభం నెత్తి బాదుకున్నాడు

కె ఎస్ రెడ్డి స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో కె మహేంద్ర నిర్మించిన గీతా ఆర్ట్ ఎక్సర్స్ ' బందిపోటు రుద్రమ్మ లో కవిత విజయలలిత జ్యోతిలక్ష్మి ముక్కామల నరసింహరాజు జీవా సుదర్శన్ సత్యేంద్రకుమార్ వల్లం ఇతర భూమికలు నిర్వహించారు

"పెళ్ళి చేసి చూపిస్తాం"లో
చెవిటిమాలోకం

నాయుడు (సత్యనారాయణ) అంజనేయులు (చలం) ఒక ఇంటిముందొచ్చి ఆగారు కాస్సేపు తటపటాయించి ఆ ఇంట్లోకి ప్రవేశించారు ‍ మూల మంచంమీద మాణిక్యాలరావు (అల్లు రామలింగయ్య) కూర్చొని ఉన్నాడు ఆయన దగ్గరికి నాయుడు వెళ్లి నమస్కారం! నా పేరు నారదనాయుడు మాణిక్యాలరావుగారున్నారా ? అని అడిగాడు

మాణిక్యాలరావు ప్రతినమస్కారం చేసి, ఊరుకున్నాడు


మాణిక్యాలరావుగారున్నారా? మిస్టర్! ఇక్కడ మాణిక్యాలరావుగారెవరు ? నాయుడు అరిచి అరిచి అలసిపోయాడు

సాగరసంగమం లో. యస్. పి. శైలజ.



విశేషాలు

-జి. వి. జి.



'రాముడుకాదు కృష్ణుడు'లో జయసుధ, అక్కినేని

"నాకు కొంచెం చెవుడు," అన్నాడు మాణిక్యాలరావు.

ఆంజనేయులు వింతగా చూస్తూ, మాణిక్యాలరావును సమీపించాడు. "వీరి పేరు నారదనాయుడు. ఇక్కడ మాణిక్యాలరావుగారెవరు ?" అని అడిగాడు.

"నాకు కొంచెం చెవుడు. ఏమీ వినబడదు."

"అమ్మ నీయమ్మ !" అంటూ ఆంజనేయులు ముక్కుమీద వేలేసుకున్నాడు.

"అదా ? ఉండండి..." అంటూ మాణిక్యాలరావు లేచి, పక్క గదిలోకి వెళ్లాడు.

నాయుడు, ఆంజనేయులు ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

గదిలోంచి మాణిక్యాలరావు రెండు విసనకర్రలు తెచ్చిస్తూ, "విసురుకోండి," అన్నాడు.

నాయుడు నిమిషంపాటు ఆలోచించాడు. "మండుటెండలో వచ్చిన మనకు ఈయన విసనకర్రలు తీసుకొచ్చి ఇచ్చాడంటే, ఈయన మనస్సు నిజంగా మాణిక్యంలాంటిది. అంజీ ! ఈయనే మాణిక్యాలరావు అయి ఉంటాడు," అన్నాడు.

అందుకు మాణిక్యాలరావు "మీరు ఏం చెప్పదలచుకున్నా – మా ఆవిడొచ్చాక చెప్పండి. పిల్లను తీసుకొని ఇప్పుడే గుడికెళ్లింది," అన్నాడు తాపీగా.


నాయుడు, ఆంజనేయులు ఒకరికొకరు విసురుకుంటూ, ఉస్సూరుమని కూర్చుండిపోయారు.



'రాజా–రాణి–జాకీ'లో రాధిక

వలం సమర్పించే శ్రీ రమణ చిత్ర కంబైన్స్ "పెళ్ళి చేసి చూపిస్తాం" చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. చంద్రమోహన్, విజయశాంతి, రమాప్రభ, జానకి, నారాయణరావు, రాజేంద్రప్రసాద్ ఇతర పాత్రధారులు. రాజశ్రీ మాటలు, పాటలు రాశారు. రామకృష్ణంరాజా సంగీతం, రంగా ఛాయ, సోమనాథ్ శిల్పం, రవి కూర్పులతో ఎం. ఎ. రెడ్డి, బాబూరావు నిర్వహణ బాధ్యతలు వహించారు. ఎస్. ఎ. పెండ్యాల దర్శకుడు. కె. హరీష్ నిర్మాతగా అల్లు అరవింద్ నెగెటివ్ హక్కుదారులు.

'దుర్గాదేవి'లో మురళీమోహన్, జయసుధ, శారద



రాజ్యలక్ష్మిని గుర్తుపట్టిన ఆంగ్లేయులు

ఎ. వి. ఎం. స్టూడియోలో "ఇమ్మిగళ్" అనే తమిళ చిత్రం షూటింగ్‌లో పాల్గొన్న రాజ్యలక్ష్మి, సరిత బ్రేక్ సమయంలో ఫ్లోర్ బయట వచ్చి కూర్చున్నారు సరదాగా మాట్లాడుకుంటూ. ఇలా ఇద్దరు తారలు కబుర్లాడుకుంటూ కనిపించడం చాలా అరుదు. ఇంతలో లండన్ నుంచి వచ్చిన కొందరు ఆంగ్లేయులు ఆ స్టూడియోను సందర్శిస్తున్నవారల్లా రాజ్యలక్ష్మిని చూసి సమీపించారు. "మీరు 'శంకరాభరణం' చిత్రంలో నటించారు కదూ ?" అంటూ ఆమె ఆటోగ్రాఫ్ తీసుకున్నారు. వాళ్ళు వెళ్లిపోయాక "చూశావా – నీ పేరు లండన్ దాకా పాకింది," అంటూ అభినందించింది సరిత.

"తోడు - నీడ"

"మా చిత్రంలో శోభన్‌బాబుకు హీరోయిన్‌గా సరిత తొలిసారిగా నటిస్తుంది," అన్నారు ఎస్. పి. వెంకన్నబాబు. ఈయన "బంగారు భూమి," "కలవారి సంసారం" అనంతరం నిర్మించే మహేశ్వరి ఫిలింస్ "తోడు–నీడ" చిత్రంలో ప్రభాకరరెడ్డి, గుమ్మడి, అల్లు రామలింగయ్య, సూర్యకాంతం ఆదికాగల వారుంటారు. ఆత్రేయ మాటలు, పాటలు రాస్తున్నారు. చక్రవర్తి సంగీత దర్శకుడు. నవకాంత్ ఛాయ, శాయికుమార్ శిల్పం, గౌతమ్ రాజు కూర్పు నిర్వహిస్తారు. "ఏప్రిల్ నుంచి షూటింగ్," అన్నారు డైరెక్టర్ జనార్థన్.

సినిమా

"భాగ్యలక్ష్మి"


"మా చిత్రంలో పరిత 'భాగ్యలక్ష్మి'. హీరో మురళీమోహన్‌ది ఓ విలక్షణమైన పాత్ర. గొల్లపూడి మారుతీరావు తెర వెనుక సంభాషణలు రాస్తూ, తెర మీద ద్విపాత్రలు నిర్వహించారు," అన్నారు డైరెక్టర్ కొమ్మినేని శేషగిరిరావు. సత్యనారాయణ ప్రొడక్షన్స్ "భాగ్యలక్ష్మి" చిత్రంలో కాంతారావు, నాగేష్, నారాయణమూర్తి, కృష్ణవేణి, అనిత, పుష్పకుమారి, కాకినాడ శ్యామల ఇతర భూమికలను పోషించారు. ఎం. ఎస్. విశ్వనాథం సంగీతం, బి. యె. బేగ్ ఛాయ, పింజల వెంకటేశ్వరరావు శిల్పం, కె. సత్యం కూర్పు, కె. వి. రమణరావు ప్రొడక్షన్ నిర్వహించారు. "చీరాల, చిలకలూరిపేట ప్రాంతాలలో ఎక్కువ భాగం షూటింగ్ జరిపాం. మార్చితో షూటింగ్ పూర్తయిపోతుంది. ఏప్రిల్‌లో విడుదల చేయాలనుకుంటున్నాం," అన్నారు నిర్మాత వె. సునీల్ చౌదరి.



"ఇతని సినిమాలంతే, ఓవరాక్షన్ !"

"డార్లింగ్ .... డార్లింగ్ ...."

"నేను కొంత కాలంపాటు విజయవాడలో చదివాను. అందుకే తెలుగు కాస్తో కూస్తో వచ్చు," అన్నారు భాగ్యరాజా. ఈయన రచయితగా, హీరోగా, దర్శక నిర్మాతగా తమిళ ప్రేక్షకులకు, కథకుడుగా తెలుగు ప్రేక్షకులకు పరిచితుడు. ఇటీవలే తమిళనాడులో ఈయన రూపొందించిన "డార్లింగ్... డార్లింగ్" చిత్రపు శతదినోత్సవం జరుపుకుంది; దీన్ని ఈయనే తెలుగులో తీస్తున్నారు. ఈయనతో పాటు సుమన్, ముచ్చెర్ల అరుణ, పూర్ణిమా జయరాం నటిస్తున్నారు. ఎస్. పి. బాలసుబ్రమణ్యంతో పాటు ఆయన సోదరి శైలజ, పుత్రిక పల్లవి; పుత్రుడు చరణ్ పాడిన గీతాలు ఇటీవల రికార్డయ్యాయి. వసంతకుమార్ సంభాషణల కర్త. శంకర్—గణేశ్ సంగీతదర్శకులు. అశోక్‌కుమార్ ఛాయాగ్రాహకుడు. "లోగడ నా కథలతో తయారైన తెలుగు చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఆదరించారు. ఈ చిత్రాన్ని కూడా ఆదరిస్తారనే విశ్వాసం నాకుంది." అన్నారు భాగ్యరాజా.



'దెబ్బకి దెబ్బ'లో రజనీకాంత్, స్మిత

కర్నాటక రాష్ట్ర లాటరి

గొప్ప బహుమతి

15 రూ: లక్షలు



5 మొదటి బహుమతులు
రూ. 1,00,000

రూ 34,20,000 విలువగల
1,59,953 నగదు బహుమతులు

యుగాది
బంపర్
డ్రా

10·4·83

ప్రతి టిక్కెట్టు రూ.2



పులి, బెబ్బులి'లో రాధిక, చిరంజీవి



'పల్లెటూరి పిడుగు'లో కవిత, మోహన్‌బాబు

సినిమా

దాసరి సృష్టి
"బహుదూరపు బాటసారి"

"మానవ జీవితం ఒక సుదీర్ఘమైన పయనం. పిల్ళూ, ఊళ్ళూ నడిచే లోపల ఎన్నో మజలీలు. ఎదురయ్యే ఎండమావులెన్నో. ఒయాసిస్సులు మాత్రం కొన్నే. బతుకు బాటలో పయనించే మనిషికి బంధాలూ, అనుబంధాలూ, అనుమానాలూ, ఆవేశాలూ, అపార్థాలూ— ఎన్నో ఎన్నో ఎన్నో... వేదతీర్చి, కన్నీరు తుడిచి, అక్కున చేర్చుకునే అనురాగమే ఆఖరి ఒయాసిస్సు! బాటసారి ఆఖరి మజిలీ... అది మాతృదేవత ఒడి కావచ్చు; మృత్యు దేవత కౌగిలి కావచ్చు. ఓ మంచి మనసంత విశాలం, జీవితకాలం అంత నిడివి, కడలిగర్భం అంత లోతు గల— ఈ మూడు తరాల అనుభూతుల మధ్య, అనుభవాల నడుమ నలిగే మనుషులు, వ్యధ చెందే హృదయాలు, దావానలాలు, దగ్ధ జీవితాలు, కన్నీటి కనకాభిషేకాల సమగ్ర స్వరూపం 'బహుదూరపు బాటసారి.' ఈ చిత్రంలో మనకు పరిచయమైన, పరిచయం కాబోయే వ్యక్తులెందరో కనిపిస్తారు... ఎదురింటి అవతారాలు, పక్కింటి ప్రసాద్‌లు, తలలు మార్చే జగన్నాథాలు, పలుకే బంగారమైన మూగ భాషిణులు— పలకరిస్తారు. పలవరిస్తారు. గుండె లోతుల్ని చూపిస్తారు. గూడుకట్టిన వ్యధాగాథల్ని స్మృతిస్తారు," అంటూ దర్శక పవయిత దాసరి నారాయణరావు తారకప్రభు ఫిలిమ్స్ పతాకంలో రూపొందిస్తున్న "బహుదూరపు బాటసారి" చిత్రం గురించి వివరించారు. ఎ. ఎన్. ఆర్., దాసరి, జగ్గయ్య, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, రామకృష్ణ, పేకేటి, నారాయణ రావు, రాజా, భానుచందర్, చిట్టిబాబు, సుజాత, సుహాసిని, పుష్పలత, రమాప్రభ, సుమలత, జయమాలిని వగైరా తారాగణం. రమేష్ నాయుడు, వి. ఎస్. ఆర్. స్వామి, భాస్కరరాజు, కృష్ణంరాజు, రమణబాబు, రాజేంద్రప్రసాద్, ప్రభాకర్, ప్రకాష్, కె. బసవయ్య తెర వెనుక కృషి చేస్తున్నారు. ఏప్రిల్ విడుదల.



'మానవులారా మన్నించండి'లో జ్యోతిలక్ష్మి

'ముగ్గురమ్మాయిల మొగుడు'లో చంద్రమోహన్, విజ్జి



'డార్లింగ్ డార్లింగ్'లో భాగ్యరాజా, పూర్ణిమాజయరాం





daCunha/GCM/83/TL/83



'ప్రేమగోల'లో రాళ్ళపల్లి, రాజబాబు, ఎస్. వరలక్ష్మి, కల్పనారాయ్.

"రెండు జెళ్ళ సీత" లో నలుగురు విద్యార్థుల పాట్లు !

శ్రీ భ్రమరాంబికా ఫిలిమ్స్ పతాకంపై జంధ్యాల దర్శకత్వంలో శ్రీ కె కేశవరావు నిర్మించిన రంగుల హరివిల్లు రెండు జెళ్ళ సీత'' మార్చి ఆఖరి వారంలో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించడానికి వస్తోంది

రెండు జెళ్ళ సీత పుత్తడి బొమ్మలా అందంగా అరవిరిసిన మల్లెలా, వయస్సు తొలకరించిన కన్నెపిల్ల ఈ సీతకోసం నలుగురు విద్యార్థులు నానా అవస్థలు పడుతుంటారు

వయసులో — అందులో అందంగా వున్న సీత అంటే గోపి, కృష్ణ, మోహన్ మూర్తి అందరికీ బాగా ఇష్టం ఆమెను ఆకర్షించాలని, ఆమెతో మాట్లాడాలని, ఆమెతో షికారుకి వెళ్ళాలని, ఎన్నో ఎన్నెన్నో కోరికలు కలలు నలుగురికీ గిలిగింతలు పెడుతుంటాయి

సీత మాత్రం వీళ్ళ నలుగుర్ని గమనిస్తుంది వారి అంతర్యాన్ని అర్థంచేసుకుంటుంది సీత తల్లి పాపం, వీళ్ళ నలుగురు తనకెందుకు దగ్గర కావాలని ప్రయత్నిస్తున్నారో అర్థం కాక అయోమయంగా చూస్తుంటుంది

ఇవేం గమనించని గోపి, కృష్ణ మోహన్, మూర్తి తమ తెలివితేటలన్నీ ఉపయోగించి సీత కోసం ప్రయత్నాలు కొనసాగిస్తుంటారు

సీతను సొంతం చేసుకొనడానికి అప్పలకొండ చెప్పే చిట్కాలు కూడ ఆసక్తిని, ఉత్సాహాన్ని ఇస్తాయి

అయితే సీత ఈ నలుగురిలో ఎవరిని వరిస్తుంది? అన్నది సస్పెన్స్

ఆద్యంతం నవ్వుల పువ్వుల్ని రువ్వుతూ యువతీ యువకుల్ని ఆనందంలో ముంచెత్తుతూ — కాలం తెలియకుండా చేస్తుంది రెండు జెళ్ళ సీత

తెలుగుదనం ఉట్టిపడేలా జంధ్యాల, కేశవరావు కలిసి రూపొందించిన రెండు జెళ్ళ సీత ఒక చక్కటి అనుభూతి

విశాఖపట్నం సౌందర్యాన్ని కమనీయంగా చిత్రీకరించారు ఈ చిత్రంలో గోపాలరెడ్డి

ఈ చిత్రంలో నరేష్ ప్రదీప్ రాజేష్ శుభాకర్ మహాలక్ష్మి పుష్పలత, అల్లు రామలింగయ్య సాక్షి రంగారావు, రాళ్ళపల్లి సుధాకర్ పొట్టిప్రసాద్ సుత్తి వీరభద్రరావు సుత్తివేలు మొదలగువారు నటిస్తున్నారు

సంగీతం రమేష్ నాయుడు నిర్మాణ నిర్వాహణ జయకృష్ణ నిర్మాత కె కేశవరావు రచన స్క్రీన్‌ప్లే దర్శకత్వం జంధ్యాల

రెండుజెళ్ళ సీత లో ఒక దృశ్యం



సినిమా

నమోదు చేయబడిన చిత్రాల పేర్లు


శంకర చిత్రాలయా పాముల నరసయ్య గీతా ఆర్ట్ పిక్చర్ అక్కాచెల్లెళ్ళ సవాల్ నర్మదా ఆర్ట్ క్రియేషన్స్ తాళిమూపు, శ్రీ విజయ సారథీ ఆర్ట్ పిక్చర్స్ కౌగిట్లో కృష్ణమ్మ, ఎస్ ఎం ఆర్ట్ ప్రొడక్షన్స్ బలిచక్రవర్తి జయకృష్ణా ఫిలిమ్స్ దెబ్బకు దెబ్బ జయశ్రీ చిత్ర రామరాజ్యం, గోపీ మూవీస్ 'శక్తి' జయకృష్ణా ఫిలిమ్స్ వీరభద్రుడు గౌరీ ఆర్ట్ క్రియేషన్స్ 'జడకుచ్చులు' వంశీకృష్ణా సినీ కంబైన్స్ నిరీక్షణ చిత్రకల్పన ఫిలిమ్స్ శ్రీకృష్ణలీలలు శ్రీకాంత్ ఎక్స్‌పోర్ట్స్ సిరిపురం మొనగాడు శ్రీ రాజరాజేశ్వరీ ఎంటర్‌ప్రైసెస్ అంతం చూసిన ఆడది జయలక్ష్మి ఆర్ట్ ఇంటర్నేషనల్ భగవద్గీత మస్తే మూవీస్ గురుదక్షిణ విజయమాధవి పిక్చర్స్ రారాజు

ఆలయశిఖరం లో సుమలత



"పిచ్చిమాలక్ష్మి"

జయచిత్ర శ్రీధర్ నాయికా నాయకులు అన్నారు డాక్టర్ రంగారావు ఈయన దర్శకత్వంలో షేక్ సర్దార్ నిర్మించే జనప్రియ ఆర్ట్ క్రియేషన్స్ వారిపై చిత్రంలో రాజేష్ రాజ్యలక్ష్మి మరో జంట నూతన్‌ప్రసాద్ పద్మనాభం మాడా ఎ జె శర్మ కాకినాడ శ్యామల జయవిజయ జయశీల ఇతర పాత్రధారులు షరీఫుద్దీన్ కథకు కాశీవిశ్వనాథ్ ఆంధ్ర సాంబమూర్తి సంభాషణలు రాస్తున్నారు చక్రవర్తి సంగీతం సుఖదేవ్ ఛాయ జోగారావు శిల్పం డి వెంకటరత్నం కూర్పు శర్మ ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు మార్చి 10వ నెల్లూరులో షూటింగ్ ప్రారంభమై బుచ్చిరెడ్డిపాళెం జొన్నలవాడ ప్రాంతాలలో ఒకే షెడ్యూల్లో పూర్తవుతుంది, అని నిర్మాత తెలియజేశారు ★



సౌందర్యం
మాకు
గర్వకారణం
Internationals
MARKET QUEEN
రాజ్‌కమల్
కాటన్ ప్రింటెడ్ చీరలు
సంప్రదాయం ఇక్కడ అవుతుంది జీవంతం

కొత్త గొంతులు

టి.యల్. కాంతారావు

ఇవాళ నా జాతి రక్తంలో శక్తి లేదు
దేహంలో జీవం లేదు
చేతంలో చైతన్యం లేదు
ఇదిగో ఈ నరసన విదిలిస్తున్నారు
అనూయకులు యువకులు
నా తమ్ములు
ఇంకా వికసించని తమ్ములు
వారి నుదుట ఎప్పుడు కాషాయారుణ
ఉషస్సు ఉదయిస్తుందో నని
వారి కన్నులలో విప్లవ రోచిర్జ్వాలలు
ఎప్పుడు విప్పుడు పడునో యని
కాచుకూర్చున్నా నిక్కడ.

— వి. నరసింహారెడ్డి


నరసింహారెడ్డి చాలా చిన్న వయస్సులో మరణించినవాడు చేతనావర్త కవులలో ఒకడు పందొమ్మిది వందల అరవై రెండు, అరవై ఐదు సంవత్సరాల నడిమికాలంలో కొంత కవితా సాధన చేసినా అరవై ఏడులో చేతనావర్త కవులలో ఒకడుగా బయటకు వచ్చినప్పుడు అతని సామాజిక వ్యక్తిత్వం, కవితా వ్యక్తిత్వం ఒక స్పష్టమైన రూపును తాల్చాయి సంప్రదాయ సాహిత్యాన్నీ, భారత జాతీయ సంప్రదాయాన్నీ, సంస్కృతిని బాగా అధ్యయనం చేసినవాడు నరశింహారెడ్డి తన సైద్ధాంతిక దృక్పథంలో రాసిన కవితలే కాక ప్రణయాన్ని గూర్చి ముక్తకాదిగా రాసిన కొన్ని ఖండికలు కూడా ఉన్నాయి అజ్ఞాతంగా తనలో దాగిన గుండె జబ్బును గురించి తెలియక, తెలిసిం తరువాత కొంత ట్రీట్‌మెంట్ తీసుకొని పాల్కురికి సోమనాథునిపై సిద్ధాంత వ్యాసం రాసి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి డెభై రెండులో సమర్పించాడు కవితా సాధకుడుగా ప్రాచీన ఛందో మార్గంలో కవిత్వం రాయటం మొదలు పెట్టినట్టుగా సుప్రసన్నగారు చెబుతున్నారు మాత్రా చ్ఛందస్సులలోంచి కూడా బయటపడి వచన కవితను తనకు మార్గంగా నరశింహారెడ్డిగారు ఎంచుకున్నారు అరవై రెండు నుంచి డెభై ఒకటి దాకా— 'సమరగీత' 'సమర భారతి' 'సమర్ పథే బంగ్లా' అనే కవితా సంకలనాలకు ఆయన సంపాదకత్వ బాధ్యత వహించారు అరవై ఏడులో చేతనావర్త కవులలో ఒకడైన సిమ్మటనే అరవై తొమ్మిదిలో హాస్పటల్ బెడ్డుపై నుండి ప్రణయ కవిత్వం రాసుకున్నట్టుగా 'సవిత' అనే ఆయన కవితా సంకలనానికి ప్రకాశకులైన సాందీపని ప్రచురణలు వారు చెబుతున్నారు నరశింహారెడ్డిగారి కవితా సంకలనం సవితలో ఆయన వివిధ పత్రికలలో, సంకలనాల్లో రాసిన ఖండికలన్నీ సంకలించబడ్డాయి

"సైద్ధాంతికంగా ఆయన జాతీయ వాదము, సామ్యవాదము ఈ రెండిటి నడుమ అవిరోధాన్ని సాధించే తలంపుతో జాతీయ భావ భూమిక పైన కవితా చైతన్యాన్ని క్రమంగా నిర్మించుకున్నాడు" అని సుప్రసన్నగారు చెప్పినా నరశింహారెడ్డిగారు కరుడు గట్టిన జాతీయవాదే సామ్యవాదమనే సిద్ధాంతం విజాతీయమైనదని, దాన్ని స్మరిస్తేనే సమస్త మహా పాపాలు అంటుకుంటాయని నమ్మేవాళ్ళూ, ప్రచారం చేసేవాళ్ళు రాజకీయవాదుల్లోనూ, కవుల్లోనూ, మనకు తక్కువగా ఏం లేరు నరశింహారెడ్డిగారు కూడా సామ్యవాదాన్ని నమ్మిన వాళ్ళని ఆయన కవిత్వంలో తక్కువగా ఏమీ ఎద్దేవా చెయ్యలేదు మావో నవ్వెండట గేయం కవిత్వం ఉన్నా లేకపోయినా నిప్పందేహంగా వెక్కిరింతే

"పచ్చని ఎద్దని కామెర్లవాడు
ప్రజా హృదయ మెరుగనివాడు
ప్రజాస్వామ్యానికి తగడు
ఇంటినే దిద్దుకోలేనివాడు
ఇంటర్నేషన లిస్టు కాలేడు
ఆత్మను అమ్ముకున్నవాడు
'అమ్మ'నూ అమ్ముకుంటాడు"

ఈ పాదాలు ఎవరిని ఉద్దేశించి రాసినవో వేరుగా చెప్పవలసిన పనిలేదు ఆకలి అన్ని దేశాల్లోనూ ఒక్కటిగానే ఉన్నప్పుడు దాని పరిష్కార మార్గాలు కూడా ఒక్కటిగానే ఉంటే దేశీయమనో, విదేశీయమనో వాదించటం అనవసరం కదా!

నరశింహారెడ్డిగారు మార్క్సీయ వాదాన్ని తిరస్కరించినా, ఈ దేశంలో జరుగుతున్న అవాస్తవిక, అవాంఛనీయ, అతిదారుణమైన విషయాలను తిరస్కరించలేదు ఆయన దేశభక్తి అచంచలమైంది పీడిత మానవజాతి పట్ల



ఆయనకు కూడా సానుభూతి ఉంది అచ్చమైన దేశభక్తిని ఎదనిండా నించుకుని, చిచ్చై, విచ్చై పయనం సాగించి ఈ సమస్యలను తేల్చాలని, ఈ తమస్సులను చీల్చాలని ఆయన ఆశించారు ప్రస్తుత వ్యవస్థను గోమాయులు పాలిస్తున్నాయని, ఈ వ్యవస్థలో గోవులు జీవించలేవని కఠోక్తిగా చెప్పారు ఆర్థిక సమానతా సిద్ధాంతంతో ఈ గోవులు తిరగబడితే అది విదేశీయమవుతున్నది వివేకానందుడు, గాంధీ, రవీంద్రుడు, అరవిందులు మొదలైనవారు చూపించిన పునరుజ్జీవనమార్గం ఈ భయంకర వ్యవస్థ అంతమవటానికి ఏకైక మార్గంగా, ఆ మార్గమే మహోత్కృష్ట సాంస్కృతిక భాగంగా రెడ్డిగారికి కనిపించి ఉండవచ్చు

"విప్లవం విహంగంలా ఎక్కణ్ణుంచో
ఎగిరిరాదు
మన దేహంలో రక్తం ఇంకా ఇగిరిపోలేదు,
పోదు
ఇదిగో ఆత్మవిశ్వాస శ్వాస పీల్చుకో
ఇక మరణంలేదు
ఇది నీ యిల్లే సుమా! పోల్చుకో
ఒరుల శరణనరాదు
విప్లవం కూడా వసంతం వలెనే
వేయి విధాలయి ప్రభవిస్తుంది"

అని దేశీయమైన విప్లవ భావానికి నివాళులెత్తారు

నరశింహారెడ్డిగారి కవితలో అనుప్రాసలు, అంత్యప్రాసల మోతలు ఎక్కువగా వినబడతాయి కవిత్వంలో భాగంగా కాకుండా కవిత్వేతర పదార్థంగా శబ్దాలు పరిణమించటం ఎంత మంచి కవికైన ఒక లోపమే ప్రాసల గొడవ మినహాయిస్తే నమ్మిన సిద్ధాంతాన్ని కవిత్వాభిముఖంగా చెప్పటంలో నరశింహారెడ్డిగారు ప్రతిభావంతుడే ప్రణయ కవిత్వం చెప్పినా, దేశభక్తి కవిత్వం చెప్పినా యుద్ధకాలపు కవిత్వం చెప్పినా, ఆ చెప్పటంలో తనకు అయిష్టమైన విషయాలపై, వ్యక్తులపై వెక్కిరింత ఉన్నా దూషణలేకుండా నిజాయితీగా చెప్పారు ఒక సిద్ధాంతం పురోగమనమైనా, తిరోగమనమైనా దాన్ని నమ్మిన కవికి దానిపై ఎంతో విశ్వాసం ఉండాలి అట్లా సంపూర్ణ విశ్వాసం ఉన్న కవి నరశింహారెడ్డిగారు వారి కవిత్వం ఈనాటి సమాజంలో మనిషిని ఏ వైపు నడిపిస్తుంది అనే విషయం పాఠకులు వ్యక్తిగతంగా నిర్ణయించుకోవాలి

"మొగలివి నువ్వు
మొగులును నేను
పిలుపు పిలుపుకు మౌనంగా
ఎదిగి ఎదిగి ఎదలిచ్చుకని
పరిమళ హస్తాలు చాచి
పిలుస్తున్నావు నన్ను
ఆనంద జలాలై ఇక కురుస్తాను
అనుభూతుల్ని నీ వొంటెనిండా
పరుస్తాను" ★

మిసెస్ మూర్తి

ప్రతికంటి కృష్ణారెడ్డి



ఆ గదిలో నేను అడుగు పెట్టాను

అందమైన ఒక మేజా !— ఆ మేజాకు ఒక వైపున కుర్చీలో అరవిరసిన రోజా ! ఆ రోజాపై దృష్టి సారించిన యిద్దరు రాజాలు చెరొకకుర్చీపై కూర్చున్నారు దర్జాగా— మేజా కిరువైపులా మిగిలిన ఒక్క వైపున ఉన్న కుర్చీ నా కోసమేనేమో?— అన్నట్లుగా ఖాళీగా వుంది

మేజాకు ఒక వైపున కుర్చీకి అలంకార ప్రాయంగా కూర్చుని ఆ గదిలో నేను అడుగు పెడుతూనే నా కంటపడి, నవ్వీ నవ్వనట్లుగా నవ్వి నాకు స్వాగతం పలికిన వ్యక్తి ఒక సంపాదకుడు

సంపాదకుడంటే— 'సంపాదించువాడు!'— అన్న విపరీతార్థాన్ని వెలికి తీసి యికిలించె ఈ రోజుల్లో ఆ సంపాదకుడిని ఈ అపవాదులనుండి వెలికి తీయ డానికి ఒక్కటే మార్గం!—

అది పరిభాషాశ్రయం !!

కొంపలకు కొంపల్నే దోచి మనుషుల్ని నిరాశ్రయుల్ని చేయడమే లక్ష్యంగా వున్న ఈ కాలంలో పరభాషాశ్రయానికి పాల్పడడం పద్ధతిగానే కొనసాగుతూ ఉంది

అందుకే ఆ సంపాదకుణ్ణి 'ఎడిటర్' అంటే సరిపోతుంది

ముఖ్యంగా తెలుగువాడికి అట్లా అంటేనే బాగా అర్థమవుతుంది కూడా !— అందుకే అన్నాడేమో ఒక తెలుగుకవి— 'ఎడిటరన్న పదవి ఇంద్ర భోగమ్మురా !' అని

ఆ ఎడిటర్‌గారికి వలపట కూర్చున్నది ఓ ఉద్యోగి దాపట వొదిగి మేజాపై వాలి వున్నది ఒక రోజా !—

జీవితంలో ఎన్నో అనుభవాలు

కొన్ని స్వయంగా అనుభవిస్తాము కొన్ని కండ్లారా చూస్తాము మరికొన్ని చెవులారా వింటాము

స్వయంగా అనుభవించినా, చూచినా, విన్నా అనుభవం మాత్రం అనుభవమే ! అయితే చూచి నటువంటి, విన్నటువంటి అనుభవం మనిషిని కాసేపు ఆలోచింపచేస్తే స్వానుభవం జీవితాన్నే మార్చి వేస్తుంది

భోగి వేమన యోగివేమన కావడానికి కారణం ఈ అనుభవమే !

ఈ అనుభవం నా స్వానుభవం దీని ప్రభావం నాపై ఎట్లా వుంటుందో యిప్పటికిప్పుడే చెప్పడం కష్టం అసలు ఉండవచ్చు ఉండకుండా కూడా పోవచ్చు కానీ ఆ అనుభవం మాత్రం అనుభవం గానే మిగిలిపోతుందేమో ?

నా ఆలోచనలకు తాళం వేస్తూ ఆ గదిలో పైన పంకా తిరుగుతూ ఉంది ఆ మేజామీద రకరకాల పత్రికలు అడ్డదిడ్డంగా పడి ఉన్నాయి ఆ పత్రికల అట్టలమీది బొమ్మలు కొన్ని నగ్నంగా, కొన్ని అర్థనగ్నంగా మరికొని భయంకరంగా దృష్టిని ఆకర్షిస్తున్నాయి క్లబ్బుల్లో విలన్ భయానికి భయపడి విప్పేసి ఆడే నాట్యకత్తెల్లా నగ్నచిత్రాలు పంకా గాలికి నాట్యం చేస్తున్నాయి వయ్యారంగా!— ఆ గది మూలల్లో పాత పత్రికల కుప్పలు నిట్టూరుస్తున్నాయి— అనుభవించి వదలిన అబలల్లాగా ఆ ముగ్గురు కుర్చీలపై నిటారుగా కూర్చుని అలసి సొలసిన వీరుల్లాగా సేదతీర్చుకొంటున్నారు వాళ్ళ మాతి బిగింపులు ఉచ్ఛ్వాస నిశ్వాసలు గమనిస్తుంటే అంత వరకు వాళ్ళేదో విషయంపై తర్జన భర్జనలుచేసి నిర్ణయాన్ని అందుకోలేక గమ్యంచేరని ప్రయాణీకుల్లా సత మత మవుతున్నట్లుంది

ఆ పరిస్థితిని అవగాహన చేసుకొందామని ఓ నిముషంసేపు నిలబడినాను మనసు రకరకాలుగా పోతూంది

నిన్నగాక మొన్న అనుకోనివిధంగా ఎన్టీఆర్ ప్రభంజనం ఆంధ్రదేశాన్ని ఒక్క ఊపు ఊపింది మేడమీద మేడ, మెడమీద పిడికెడుకండ పెంచు కొంటున్న రాజకీయ(వి)నాయకులమొగాన పేడనీళ్ళు కొట్టింది కేవలం డబ్బులోనో, కుల మత ప్రాతిపదికలమీదనో, వేదికలమీద ఉపన్యాసాలతోనో మసిపూసి మారేడుకాయలు చేయలేమని ఖచ్చితంగా తేల్చింది తెలుగువాడి వేడి అంతర్జాతీయంగా ప్రాకింది

కాంగ్రెస్ నాయకులు కలవరపడిపోతున్నారు 'అయినా రాజకీయమంటే సినిమానటన కాదులే ! ఈ ఊపు ఎన్నాళ్ళు ?'అని ఓపిక పట్టుతున్నారు

తమ తీర్పుకు ఎంతోమార్పును ఎదురుచూస్తున్నారు సామాన్యులు

ఏ నోటవిన్నా, 'రామరాజ్యం' ఎట్లుంటుందో ? చూడాలన్నమాట వినిపిస్తూ ఉంది బహుశా వాళ్ళు ముగ్గురుకూడా యిందులోనేపడి ఈదులాడుతున్నారేమో ?

'కూర్చోండి !' — ఎడిటర్‌గారి మాటతో నా ఆలోచనల్నిమార్చుకొని కుర్చీలోకూర్చున్నాను అంతలోనే ఆ 'ఉద్యోగి'మిత్రుడు ఏదో సినిమాపేరుచెప్పి, 'ఆ సినిమాను మీరుచూశారా ?' అని అడిగాడు

ఓ ప్రముఖ వ్యాపారసంస్థలో అంతకంటే ప్రముఖుడైనఉద్యోగి ఆయన. ప్రస్తావించడానికి యింకేమీ విషయమే లేనట్లు దేశ కాల పరిస్థితులన్నిం టికీమించినట్లు ఆయన ఒక సినిమానుగురించి ప్రశ్నించేసరికి నాకు తెలియక నేనా పెదవులమీద నవ్వు పొడసూపింది.

దీనికి కారణం లేక పోలేదు !

ఆ మధ్య ఎవరో ఒక పెద్దమనిషి నేటి చలన చిత్రాల్నిగురించి ప్రస్తావిస్తూ నేటి సినిమాలన్నీ కూలియేడుపులని చమత్కరించినారు.

''కూలి యేడుపులా ?'' అని ఆశ్చర్యంగా అతని వైపేచూస్తుంటే అతడే అన్నాడు.

''బాబూ ! కొందరు చచ్చిపోతే లోకమే యేడు స్తుంది. వాళ్ళని మహాత్ములంటారు. కొందరు చచ్చిపోతే ఊరూ నాడూ యేకమై యేడుస్తాయి. వాళ్ళని గొప్పోళ్ళుఅంటారు. మరికొందరు చచ్చిపోతే యేడుపు బంధువర్గానికే పరిమితమవుతుంది. అట్లాంటివాళ్ళను సామాన్యులంటారు. మరికొందరు చచ్చిపోతే యేడ్చేదానికి కాదుగదా ?— ఎత్తేసేదానికి కూడా దిక్కూదరీ వుండరు. అటాంటివాళ్ళు దౌర్భాగ్యులు. అట్లాంటి దౌర్భాగ్యులకోసం, చస్తే యేడవడం సంప్రదాయంకాబట్టి కూలిచ్చి యేడి పిస్తారు. వాటినే కూలియేడుపులంటారు.''

''అయితే నేటి సినిమాలన్ని కూలియేడుపులని మీ అభిప్రాయమా ?'' రెట్టించి అడిగినాను.

''ఆలోచించి చూడు !'' అన్నాడా పాతకాలపు పెద్దమనిషి.

ఎన్నని ఆలోచించడం ?

నిద్రపడకనుండి లేచీ లేవకముందే ఏడుపు మొగంతో ఎదుటనిలబడుతుంది కడగొట్టుఅమ్మాయి 'నాన్నా ! ఈ లెక్క చేసిపెట్టు !'అని. పాతికేండ్ల కిందటనే పాతర పెట్టిన లెక్కల సూత్రాల్ని ఆలోచించలేక ఆ అమ్మాయి ముందు యేడుపు మొగం పెట్టవలసివస్తూ ఉంది.

అంతలోనే శ్రీమతి స్టౌను విసిరికొడుతూ, 'ఈ స్టౌవ్‌లో పోసే కిరసనాయిలు చూడండి. ఎంత మడ్డిగా వుందో ? మండిచస్తే నా చావు నేను చస్తాను !' అని విరుచుకపడుతుంది.

కిరసనాయిలు తెల్లగా వుండకుండా ఎర్రగా

మిసెస్ మూర్తి

ఎందుకుంటుందో ఆలోచించలేక ఆమెవైపు చూడలేక మొగాన్ని యింకొక పక్కకు తిప్పితే అక్కడప్పుడే ప్రత్యక్షం ! — నా ప్రతిపక్షంవాడు సుపుత్రుడు. 'బెజవాడ బెబ్బులి' సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షోనే చూడాలట !

హతవిధీ ! సామాన్యుణ్ణి ఎక్కి తొక్కుతున్నది ఎన్నెన్ని ఆలోచనలు !

''ఏమిటి ? అంత దీర్ఘంగా ఆలోచిస్తు న్నారు ?'' ఎడిటర్ అడిగినారు.

''సినిమాల్ని గురించి !''

ఉద్యోగి ఎగిరి గంతేసినంత పనిచేసి 'అయితే సినిమాను చూచినారన్నమాట ! అయితే ఆ సినిమాను గురించి మీ అభిప్రాయాన్ని చెప్పండి !' అని అడిగినాడు.

''అభిప్రాయాన్ని ఒక రచయిత దృష్టిలో చెప్పమంటారా ? లేక నటుడిగా చెప్పమంటారా ? ఈ రెండింటినీ కాదని ఓ విమర్శకుడుగా విమర్శించ మంటారా ?'' — అప్పటికి నేనేదో ఒక బహుముఖ ప్రజ్ఞాశాలినైనట్లు అడిగినాను.

''ఏమీ వద్దు. ఓ సాధారణ ప్రేక్షకుడుగా చెబితే చాలు !'' రాతికి టెంకాయ కొట్టినట్లు అన్నాడా ఉద్యోగి మిత్రుడు.

ఆ మాటతో నాలోని అహం దెబ్బతిన్నట్లుంది. బాగా ఊపిరి పీల్చుకొన్నాను. వెంట్రుకవాసి ఉబ్బిన కాయాన్ని కుర్చీ నిండుకు సర్దినాను. ఓ మహత్తర మయిన జీవిత సత్యాన్వేషణలో తలమునకలవుతున్న యోగిపుంగవునిలా ముఖ భంగిమలు మార్చినాను. రెండు మూడు నిముషాలు గంభీరముద్ర వహించినాను.

ముగ్గురు తదేక దృష్టితో నన్ను గమనిస్తు న్నారు.

నానుండి ఒక అమూల్యమయిన అభిప్రాయం బయట పడుతుందన్న భావన వాళ్ళ మొగాల్లో కొట్టవచ్చినట్లు కనుపిస్తూ ఉంది.

కాసేపు ఎడమచేతి నడిమివ్రేలితో నడినెత్తిమీద గీరుకొన్నాను. ఆ తరువాత కండ్లు మూసుకొన్నాను. కుడిచేతితో నుదిటిని పొదివిపట్టుకొన్నాను. అటు తర్వాత 'సినిమాకేం ? బాగా ఉంది !' అన్నాను కొండంత రాగం తీసి తుమ్మెదల పాట పాడినట్లుగా!

వాళ్ళ నవ్వులతో ఆ గది నిండిపోయింది !

''నాకు తెలుసు మీరీ మాటతో నవ్వుతారని. కానీ సామాన్య ప్రేక్షకుడి నడిగితే, వాడు 'బాగుంది !' 'బాగాలేదు !' అని మాత్రమే సమాధానం చెప్పగలుగుతాడు. అంతకంటే ఎక్కువగా మీ రతనినుండి ఆశించడం తప్పు. ఆశించి ఆశాభంగం పొంది యిట్లా నవ్వడం అంతకంటే తప్పు !''

వాళ్ళ నవ్వుల్ని సహించలేక సమాధానం కాస్త కటువుగానే చెప్పినాను.

''అదిగాదండీ ! ముగింపును గురించి మీ అభిప్రాయం ?'' ఆమె అడుగుతూ ఉంది సన్నగా నవ్వుతూ !

అప్పుడు ఆమె వైపు గమనించి చూచినాను.

అందమయిన కండ్లను అరచేతంత సులోచనాలు దాచుకొంటున్నాయి. ఒంటిమీది వంపుల్ని కొంటె చూపులనుంచి పైట కాపాడుతూ ఉంది. నాగరికత అంచుల్లో చేరి నవ్వుతున్న సంప్రదాయంలాగా నుదుటి పాపటమీద చేరి కుంకుమ ప్రకాశిస్తూ ఉంది. ఆమె నోరు తెరిచి అడిగితే— నేనే కాదు, ఎవ్వరైనా సమాధానం చెప్ప తీరాల్సిందే! అందుకే—

''ముగింపు నాకు నచ్చలేదండీ !'' అన్నాను.

''ఎందుకూ ?'' ఉద్యోగి ఆవేశంగా జొర బడినాడు.

''ఆ ముగింపుకోసం కథను అంత దూరం లాగవలసిన అవసరం లేదు కాబట్టి !''


''బాగా చెప్పినారు.'' కలగచేసికొనిందా మహిళ.


ఆ మద్దత్తు నాకు చాలా ఆనందదాయంగా ఉంది.

''ముగింపు కేమయింది?'' ఉద్యోగి తన సందేహాన్ని వెలిబుచ్చినాడు. నేనందుకొన్నాను. ఆమె మాత్రం మమ్మల్ని గమనిస్తూ కుర్చీలో నిటారుగా మిఠాయి పొట్లంలా కూర్చొనింది.

''ఆ ముగింపుకి ఏమీ కాదు. లేదంటే— నారీ లోకం మాత్రం కారి ఉమ్ముతుంది.''

''ఎందుకూ ?''





కడగండ్ల పాలైన గజరాజు !



ఆసియా క్రీడోత్సవాల సందర్భంగా విన్యాసాల కోసం కేరళ నించి ఢిల్లీ వచ్చిన 45 ఏళ్ల గజరాజు కుట్టికృష్ణన్ దాదాపు నాలుగు నెలల తర్వాత దీనాతిదీనమైన పరిస్థితిలో తిరుగు ప్రయాణానికి సిద్ధమైంది దానిని ఓ ట్రక్కులో ఎక్కించి ఎటూ కదలడానికి వీలులేకుండా గట్టి వెదురుబొదులతో దడి కట్టినట్లు కట్టారు కాళ్ళకి బలమైన ఇనుప గొలుసులు బిగించారు శరీరాన్ని లావుపాటి మోకులతో బంధించారు జబ్బు పడి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఆ మూగజీవి ఇటువంటి సంకట స్థితిలో మూడువేల కిలోమీటర్ల దూరాన్ని ఎనిమిది పగళ్ళూ, ఎనిమిది రాత్రులూ ప్రయాణం చేయాల్సి ఉంటుంది ఈ బాధ భరించ లేని కుట్టికృష్ణన్ బయలుదేరిన కొద్ది సేపటికే ఆర్తనాదాల అరుపులూ, ఫీంకారాలూ మొదలు పెట్టేసరికి ఆ ట్రక్కుని అఖిల భారత వైద్య సంస్థ ముందు తప్పనిసరిగా ఆపాల్సి వచ్చింది దాన్ని బంధించిన తీరే దాని బాధకి కారణం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎర్రని ఎండలో అలా కదలటానికి వీలు పడని స్థితిలో కూడా తాపాన్ని చల్లార్చుకోవాలన్న తపనతో అక్కడ ఉన్న ఓ చిన్న తొట్టిలోని నీటిని తొండంతో పీల్చి తన శరీరం మీద చల్లుకోవాలని విఫల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నది

చివరికి చీకటి పడే వేళ అవుతూండనగా దానికి బాధ తెలియనంతగా మత్తు మందులు పెట్టి దాన్ని అక్కడ నుంచి బయలుదేర తీశారు కొండలు తక్కువగా ఉంటాయని ఈ గజరాజు ప్రయాణించే మార్గాన్ని జైపూర్ మీదుగా గుజరాత్,మహారాష్ట్రం గుండా త్రిచూర్ చేరేలా మార్చారు

అయితే కుట్టికృష్ణన్ తో పాటు ప్రయాణంలో పశు వైద్యుడు ఉండడు వైద్యుని సహాయం లేకుండానే అది అంతదూరం ప్రయాణం చేయాల్సి ఉంటుంది కనీసం అటూ యిటూ కదిలే అవకాశం కూడా లేకుండా కట్టివేయబడిన ఆ స్థితిలో ఈ సుదూర ప్రయాణంలో కలిగే విపరీతమైన శ్రమకి అది తట్టుకోలేక పోవచ్చు కూడా !

ఆసియా క్రీడలు అయిపోగానే కుట్టికృష్ణన్‌తో పాటు వచ్చిన మిగతా 36 ఏనుగులూ తిరిగి వెళ్ళిపోయాయి కానీ ఆ సమయంలోనే కుట్టికృష్ణన్‌కి 'విరహ వేదన' ప్రారంభం అయింది దానికి జతని కూర్చడానికి బదులుగా డాక్టర్లు మత్తు మందులు వాడటం పెట్టారు గట్టిగా గొలుసులతో బంధించారు నెలల తరబడి అలా ఉండటంతో కాళ్ల చీలమండల చుట్టూ చర్మం కోసుకుపోయి లోతుగా తినేసినట్లయిపోయింది శరీరం కృశించి పోయింది అనారోగ్యంపాలు అయింది వీటివల్ల విసిగిపోయి ఉన్న దాని మావటి మాత్రం ఎలాగో అలా కుట్టికృష్ణన్ ఈ ప్రయాణాన్ని తట్టుకుని ఇంటికి చేరితే తొందరలోనే మళ్లీ పూర్తిగా కోలుకుంటుందన్న ఆశాభావంతో ఉన్నాడు

కుట్టికృష్ణన్ క్షేమంగా ఇంటికి చేరాలని ఆ రోజు ఉదయం డీర్ పార్క్‌లో ప్రార్థనలు చేశారు ఆ క్రితం సాయంత్రం ఆర్ కె పురంలో ఉన్న అయ్యప్ప గుడిలో భజనలు చేశారు బయలుదేరే ముందు ఎన్ సి సి విద్యార్థులు కుట్టికృష్ణన్‌కి పూలమాలలు వేసి నుదుట బొట్టు గుర్తు పెట్టి లడ్డూలు పంచి పెట్టారు కానీ వాళ్ల ఆనందం ఆట్టేసేపు నిలవలేదు ! ★

''ఎందుకంటే?— ఏ స్త్రీ కూడా తన భర్త మరొక స్త్రీతో కలిసి వుండడం సహించదు కాబట్టి !''

''మీ మాట నేను కాదనను కానీ కథానాయిక సాధారణమైన స్త్రీ గాదు ఆమె చదువుకొన్నది సంస్కారం కలిగింది పైగా ఒక రచయిత్రి అట్లాటప్పుడు అందరిలాగా ఆమె కూడా భర్త అభిరుచుల్ని, అభిప్రాయాల్ని గౌరవించకుండా — అతని క్షణికోద్రేకానికి ఆహుతి అయిన ఒక అబలను చేరదీస్తానంటే కాదని ఆమె ప్రాణాల్నే బలిగొనడానికే దోహదం చేయడం స్త్రీజాతికే కళంకమంటాను ''

ఆమె ముఖం రంగులు మారుతూ ఉంది అసలు సిసలైన అపరంజిలో కాస్త ఎక్కువ మోతాదులో రాగి కలిపినట్లు తయారయింది

''మహాత్మా ! స్త్రీ స్వాతంత్ర్యము, స్త్రీ స్వాతంత్ర్యము అని గొంతెత్తి నినదిస్తూనే, నేటి సాహిత్యము కానీ చలన చిత్రాలు కానీ స్త్రీని మళ్ళీ సంప్రదాయానికే కట్టబెట్టడానికి యత్నిస్తున్నారు ఆమెను 'సెక్స్'కే పరిమితంచేసి గుణగణాల్ని లెక్కకడుతున్నారు అంతకంటే సార్థకత లేదా ఆడజన్మానికి ?''

''లేదని నేననడం లేదు భర్తవలన జరిగిన పొటుమ భార్య సర్దుకుపోయే తత్త్వం కలిగిందిగా ఉండాలను తద్వారా తనలాంటి మరొక ఆడజన్మకు అన్యాయం జరగదు కాబట్టే !''

''ఇంతకూ మీరనేదేవిటి ?'' రెట్టించిందామె ఉద్యోగి వైపు !

''ప్రపంచమే ఆమెలో పుట్టింది కాబట్టే—

మిసెస్ మూర్తి

ఆమె సహనమూర్తి కావాలంటాను ''

''అంటే ఒక మగవాడు యిద్దరు ముగ్గురు స్త్రీలతో జీవితం గడపవచ్చుననేకదా మీ అభిప్రాయం ?''

అప్పుడు చూడాలి ఆమె మొగాన్ని !— కలకత్తా కాళీమాతలా, బెజవాడ కనకదుర్గలా జ్వలిస్తూ ఉంది

''ఈ సత్యాన్ని మన పురాణాలు చాటుతున్నాయి ఇతర మతాలు కొన్ని ప్రోత్సహిస్తున్నాయి కూడా !''

అప్పుడు నేను కేవలం శ్రోతగానేమిగిలినాను

''తప్పుచేసేది మగవాడు ఆ తప్పును జీవితాంతం సహించవలసింది ఆడది అదేతప్పు ఆడది చేస్తే — ఆమె పతిత, కులట, వేశ్య — ఎన్ని బిరుదులు ? ఎన్నెన్నిసత్కారాలు ?— వీటన్నింటిని చిరునవ్వుతో సహించగలశక్తి ఆడదానికిఉండాలి అందుకే మీకా సినిమాముగింపు నచ్చింది అదే నేనైతేనా ''

ఆమె మొగం కోపంతో కొంకర్లుతిరుగుతూ ఉంది అయినా నేను కలుగచేసుకొన్నాను

''అదే మీరైతేనా ? పూర్తిచేయిలేదే !''

''క్షణికోద్రేకమనేది ప్రతివ్యక్తిలో ఉంటుంది ఏ క్షణికోద్రేకంతో అతడాతప్పు చేసినాడో అదే క్షణికోద్రేకంలో నేనతన్ని నిలువునా కాల్చిచంపుదును ''

ఆమె తీరు చూస్తుంటే అంతపని చెయ్యకలిగిన ఆడదిగానే కనుపిస్తూఉంది అయినా ఉండబట్టక అడిగినాను

''ఈలాంటిపరిస్థితి మీకే ఎదురయితే మీరాపని చేయగలరా ?''

''ముమ్మాటికీ, కావాలంటే రాసిస్తాను !''

ఆమెను గమనిస్తున్నాను ఆమె కేవలం వాదం కోసం వాదించడంలేదని తెలుస్తూఉంది మనస్సు ఆమె పరిచయాన్ని కోరుతూఉంది అందుకే అడిగినాను—

''ఇంతకూ తమ పేరండీ ?''

''మిసెస్ మూర్తి !''— అంటూ ఒక్కఊపులో పైకిలేచి విస విస వెళ్ళిపోయింది !

ఉద్యోగి విరగబడి నవ్వుతున్నాడు

''ఎందుకలా నవ్వుతున్నారు ?''

''తన పేరు చెప్పుకోవడానికికూడా పురుషుని మీద ఆధారపడిన ఆ హైందవ స్త్రీమూర్తిని తలచుకొని !''— వెక్కిరింపుగాఅంటున్నాడు ఉద్యోగి

అంతవరకు తన చూపుల్నిమాత్రం మా ముగ్గురిమీద కేంద్రీకరించి, 'రివాల్వింగ్ చేర్'లో తన శరీరాన్నిమాత్రం అటు యిటూ తిప్పుతూ ఈ సభలో శ్రోతగామిగిలిన'ఎడిటర్' ఉన్నట్లుండి పకపకా నవ్వుతున్నాడు అతని నవ్వుకుకూడా అర్థం తెలుసుకొందామని ఆతురతగా అడిగినాను— 'ఎందుకండీ అట్లా నవ్వుతున్నారని ?'

ఎడిటర్‌గారు నవ్వుతూనే—

''ఆమె మూర్తిగారి రెండవ భార్యండీ !'' అన్నారు

ఉద్యోగినవ్వులతో గది మారుమోగింది

నా తల నాకు తెలియకనే వాలిపోయింది ! ★


ఇప్పుడు ప్రవేశపెట్టుచున్నాము
ఈ ఏడాది ఫ్యాను 'ఆర్కటిక్'
Kedia®
ఫ్యానులు ఒక చల్లని వాగ్దానం


ప్రజా ప్రభంజనం
సాధించిన విజయం!
దోపిడీ శక్తులపై నిజమైన ధ్వజం!
తప్పక చూడండి!
మాదాల రంగారావు సారధ్యంలో
నవతరం పిక్చర్స్
ప్రజాశక్తి
దర్శకత్వం నవతరం యూనిట్
సంగీతం చక్రవర్తి
రిలీజ్ నవయుగ పిక్చర్స్
A

సీరియల్

జీవన్మృతులు

ఇంగ్లీషు మూలం: బ్రామ్ స్టోకర్

స్వేచ్ఛానువాదం. కొలను వెంకట దుర్గాప్రసాద్



(డాక్టర్ సెవార్డు డైరీ ...)

''జాక్ స్ట్రాస్‌కాజిల్'లో ఇద్దరం భోంచేశాం అక్కడంతా జనంతో గోలగా వుంది షుమారు పది గంటల ప్రాంతంలో అక్కడ్నించి బయలుదేరాం బయటంతా చీకటిగా వుంది అక్కడక్కడా దీపాలు వెలుగుతున్నాయి దీపాల వెలుగు ప్రసరిస్తున్నమేర వరకు బాగానే వుందిగానీ, వెలుగు లోంచి చీకటిలోకి వెళ్ళడం వల్ల మరింత చీకటి అనిపించసాగింది ప్రొఫెసర్ వాన్‌హెల్సింగ్ వెళ్ళవలసిన దారి బాగా గుర్తుపెట్టుకున్నట్లుంది, తడుముకోకుండా నడుస్తున్నాడు అదేం ప్రాంతమో తెలీక నాకు తడుముకున్నట్లుగానే వుంది మేం ముందుకు వెళుతున్నకొద్దీ జనం పల్చబడసాగారు కొంతదూరం నడచిపోగా గుర్రాలమీద పోలీసులు ప్రక్క పల్లె ప్రాంతాల్లో కాపలాకోసం వెళుతూ కనిపించారు అయితే చాలా దూరం వచ్చాం అన్నమాట చివరకు చర్చివున్న ప్రాంతం చేరుకున్నాం చర్చి ఆవరణ గోడ కనిపించింది ఇద్దరం గోడ ఎక్కాం బాగా చీకటిగా వుండటం వల్ల, చీకట్లో ఆ ప్రాంతం కొత్తగ కనిపించటంవల్ల, లూసీ సమాధి కనుక్కోడం కాస్త కష్టమయింది ప్రొఫెసర్ తన దగ్గరున్న తాళంతో సమాధి తలుపు తీసాడు అది 'కిర్రు' మంది అతను నా వెనక నిలబడి ఎంతో సౌమ్యంగా నన్ను ముందు పద మన్నాడు ఇటువంటి భయంకర సందర్భంలో నాకు ముందువెళ్ళే అవకాశం ఇవ్వడం ఏమిటోగా వుంది అతనూ నా వెంట త్వరగా వచ్చాడు వెనక్కి తిరిగి తలుపు గడియ దానికంతట అదే పడకుండా చూసుకుని వచ్చాడు గడియ పడితే మాగతి అంతే! అతను గబగబా తన సంచీలో చెయిపెట్టి తడిమి ~ కొవ్వొత్తి తీసాడు దాన్ని వెలిగించాడు పూలతో సువాసనలతో

(గత సంచిక తరువాయి)

నిండివుంది, కానీ చాలా రోజుల తర్వాత ఇప్పుడు ~ తెల్లటి పూలు వాడిపోయి కమిలిన రంగు దాల్చాయి పచ్చని ఆకులు ఇటికరంగులో మారాయి సాలె పురుగులు, కుమ్మరి పురుగులు దానిమీద రాజ్యం చేస్తున్నాయి శవపేటిక రూపు మారిపోయింది దానికి వేసిన వెండిపూత తేలిపోయింది అక్కడి దృశ్యం అనుకున్నదానికంటే ఎంతో విషాదంగావుంది మనిషి ప్రాణమే కాదు, వస్తువుల్లో కూడా జీవం పోతుంది అని అనుకోక తప్పలేదు

వాన్‌హెల్సింగ్ తనపనిలో నిమగ్నుడయ్యాడు కొవ్వొత్తి పట్టుకుని దాని వెలుగులో శవపేటికమీద రాసివుంచిన అక్షరాలను చదువుతున్నాడు కొవ్వొత్తి కరిగి జారిన చుక్కలు శవపేటికమీదపడి తెల్లటి మచ్చలు ఏర్పడ్డాయి లూసీ శవపేటికను గుర్తించాడు సంచీలో వెతికి ఈసారి 'టర్న్‌స్క్రూ' తీసాడు

'ఏం చేస్తారిప్పుడు'' అడిగాను

''శవపెటిక తెరుస్తాను అప్పుడు నువ్వే అర్థం చేసుకుంటావు'' అన్నాడు అతను శవపేటిక స్క్రూలు తీయడం మొదలెట్టాడు శవపేటికపై మూత తెరిచాడు రేకు అర కనపడింది ఆ దృశ్యం ఏవిటో నాకు చాలా భరించరానిది అయ్యింది అక్కడ విడిచేసిన బట్టలున్నాయి మనిషి బ్రతికుండగా బట్టలు పూర్తిగా విప్పేసి అక్కడ పడేసినట్టువుంది అతని చెయ్యి పట్టుకొని ఆపాను కానీ అతను ''ఇంకా చూద్దువుగాని'' అంటూ మళ్ళీ సంచిలో వెతికి రంధ్రం చేసే పనిముట్టు తీసాడు స్క్రూ వున్న రంధ్రంలో ఆ పనిముట్టు వుంచి, రంధ్రాన్ని మరింత పెద్దది చేసాను దాదాపు వారంరోజుల క్రితం శవంగాఒట్టే అందులోంచి 'గాస్' విపరీతంగా వస్తుందని అనుకున్నాను మా డాక్టర్లకు ఇటు వంటి ప్రమాదాల గురించి అలవాటే అందుకనే వెనక్కి పరుగుగెట్టాను కానీ ప్రొఫెసర్ వాన్ హెల్సింగ్ ఇంకా పని చెయ్యటం మానలేదు శవ పేటికకు క్రింది భాగంలో రంధ్రం చేసాడు తర్వాత పైన రంధ్రం చేసాడు ఇంకొకటి మరో ప్రక్క భాగంలో చేసాడు కొవ్వొత్తిని ఎత్తి పట్టుకుని రంధ్రంలోగుండా లోపలికి చూపిస్తూ, నన్ను చూడమన్నాడు నేను దగ్గరగా వెళ్ళి రంధ్రంగుండా శవపేటిక లోపల చూసాను అది ఖాళీగా వుంది!

నిజంగా చాలా ఆశ్చర్యమయిన విషయం నాకు నోటమాట రాలేదు వాన్‌హెల్సింగ్ కదలకుండా నిలబడి వున్నారు తన పనిమీద తనకెంతో నమ్మకం వున్నట్టుగా సూచిస్తూ ''ఇప్పటికైనా నమ్మకం ఏర్పడిందా, జాన్?'' అడిగాడు

నాకు తలతిక్కగా వాదించే గుణం వుంది అది మేల్కొంది ''లూసీ శరీరం శవపేటికలోలేదు దానివల్ల ఓ సంగతి తెలుస్తోంది'' అన్నాను

''మిత్రమా జాన్! ఏవిటది?''

''లూసీ శరీరం అందులో లేదు గాబట్టి, లేదు''

''మంచి తర్కమే, కానీ లూసీ శవం ఇందులో వుండకుండా ఏమయివుందంటావు?'' అన్నాడు

''ఎవరో లాగిపడేసి వుంటారు శ్మశానవాటికలో కొంతమంది ఎవరైనా శవాన్ని దొంగిలించి వుండొచ్చు కదా'' నేను చాలా తెలివి తక్కువగా మాట్లాడు తున్నానని నాకు తెలుసు కానీ నాకు అంతకంటే వేరే కారణం కనిపించలేదు ప్రొఫెసర్ నిట్టూర్చాడు 'ఓ, అదా అయితే ఇంకా సరైన రుజువు కావాలంటావు సరే, నాతో రా'' అన్నాడు

శవపేటికమీద పైమూత వుంచాడు తన పనిముట్లన్నీ తీసుకుని సంచిలో సర్దేసాడు కొవ్వొత్తి ఆర్పేసాడు దాన్నికూడా సంచిలో పడేసాడు సమాధి తలుపుతీసి బయటపడ్డాం అతను తలుపు మూసి తాళం వేశాడు తాళంచెవి నాకిస్తూ, ''ఇది నీ దగ్గరే వుంచుకుంటావా? ఎందుకంటే, నీకు ఇంకా నమ్మకంగా వుంటుంది' అన్నాడు దానికి నేను నవ్వాను నా నవ్వులో జీవం లేదు కానీ అనాలని ఒక మాట అన్నాను ''తాళం చెవి నా కిచ్చినంత మాత్రాన ఏమయింది! మారు తాళాలు వుండొచ్చు కదా అయినా అటువంటి తాళంకప్పను తీయడం అంత కష్టమేమీ కాదు'' అతను మాట్లాడకుండా తాళంచెవిని తన జేబులోనే వేసుకున్నాడు తర్వాత చర్చి ఆవరణలో ఒకవైపు

లూసీ చనిపోతుంది కానీ ఆమె ముఖం చాలా అందంగా మారిపోయి ~గానే వుంటుంది మిగతా వ్యవహారంలో వాన్‌హెల్సింగ్, డాక్టర్ ~ వాన్‌హెల్సింగ్‌కు 'మీరు ఎప్పుడు వచ్చినా చూస్తాను' అని టెలిగ్రాం ~న్ వ్రాసిన డైరీ చదివి తన అభిప్రాయాన్ని వివరించిన వాన్‌హెల్సింగ్‌కు 'వెస్ట్ మినిస్టర్ గెజెట్' పేపరులో పడిన వార్తలనుబట్టి, పిల్లల్ని తిరిగి వచ్చిన వారి గొంతు దగ్గర చర్మం చిరిగినట్లు, పిల్లలు పాలిపోవడం ~ది లూసీయే అని చెప్పిన డా॥ వాన్‌హెల్సింగ్‌మీద పట్టరాని కోపం ఈ విషయాన్ని తెలియజెప్పటానికి ముందుగా సెవార్డ్‌ని హాస్పటల్‌కి ~న్ని చూపిస్తాడు వాన్ హెల్సింగ్

నన్ను గమనించమని చెపుతూ, తను మరో ప్రక్క గమనిస్తూ నడిచాడు నేను ఒక పెద్ద చెట్టు మాను వెనక నిలబడి చూసాను అతను చీకట్లో కనుమరుగై పోయేంతవరకు అతన్ని గమనిస్తూ వుండిపోయాను

నాది ఒంటరి కాపాలా అయిపోయింది నేను నా చోటులో నిలబడ్డాను ఎక్కడో దూరాన పన్నెండు గంటలు కొట్టిన చప్పుడయింది తర్వాత ఒకటి కొట్టింది రెండు కొట్టింది చలిగా వుంది వణికిపోయాను ఇటువంటి తెలివితక్కువ పనికి తీసుకువచ్చిన ప్రొఫెసర్‌మీద, అది చేస్తున్న నామీద కోపం వచ్చింది ఓ పక్క చలిబాధ, ఓ పక్క నిద్ర ముంచుకురావటం ఇక కాపాలా ఏం కాస్తాను ? అయినా కళ్ళు మూతలుపడకుండా తెలివిగానే వుండటానికి ప్రయత్నించాను అట్లా వుండటానికి ఎంత కష్టపడ్డానో తెలీదు

హఠాత్తుగా వెనక్కితిరిగి చూసాను ఏవిటో నా కంటికి లీలగా గోచరించింది అది ఓ తెల్లటి ఆకారం అది రెండు పెద్దచెట్ల మధ్య, చర్చి ఆవరణ పక్కగా, సమాధికి దూరంగా వుంది అదే సమయంలో ఓ నల్లటి ఆకారం ప్రొఫెసర్ వున్నవేపు నుంచి వచ్చి ఆ ఆకారం వెంటబడింది నేను కూడా అక్కడ్నించి ముందుకు కదిలాను నేను గబగబా శ్మశానంలోకి వెళ్ళాను ఆకాశం మబ్బు పట్టివుంది ఎక్కడో దూరంగా కాకి అరుపు వినపడింది అక్కడ్నించి తెల్లటి ఆకారాన్ని చూసాను అది చర్చికి వెళ్ళే దారిగుండా సమాధివైపు వెళుతోంది ఆ సమాధి చెట్లచాటువల్ల కనిపించలేదు అందువల్ల ఆ తెల్లటి ఆకారం ఎటు మాయమయిందో చెప్పలేను నేను మొదట తెల్లటి ఆకారాన్ని ఎక్కడ చూసానో అక్కడికి వెళ్ళాను అక్కడ వాన్‌హెల్సింగ్‌ని చూసాను అతని చేతుల్లో పసిపాప వుంది నన్ను చూడగానే, ఆ పసిపాపను చూపించి ''ఇప్పటికైనా నమ్మకం కుదిరిందా ?'' అడిగాడు

''లేదు'' చాలా దూకుడుగా సమాధానం చెప్పాను



"నీ కంటికి ఈ బిడ్డ కనిపించడం లేదా ?" అడిగాడు

"కనిపిస్తోంది గానీ, దీన్ని ఎవరు తెచ్చారు ఇక్కడికి ? అయినా దీనికి ఏమైనా గాయాలు న్నాయా ?" అడిగాను

"అది చూద్దాం" అన్నాడు ప్రొఫెసరు నేమా, నిద్రపోతున్న పసిపాపను మోస్తూ అతనూ చర్చి ఆవరణ బయటకు వచ్చాం కాస్త దూరం వచ్చాక, దట్టంగావున్న చెట్ల మధ్య వెళ్ళి అగ్గిపుల్ల వెలిగించి చూసాం పసిపాప గొంతు దగ్గర కొరికినట్టు ఎటు వంటి గాయమూ లేదు

"చూశారా, నేను చెప్పలేదా ?" అన్నాను విజయ గర్వంతో,

"మనం సరైన సమయంలో వచ్చాం" సంతోషంగా అన్నాడు వాన్‌హెల్సింగ్

ఇప్పుడా పసిపాపను ఏం చెయ్యాలి అన్నది నిర్ణయించాలి ఇద్దరం చర్చించాం పోలీసుస్టేషను కెళ్ళితే, మీరెవరు, ఎవిటీ, ఏం చేస్తున్నారూ అవి అడిగితే, అన్ని చెప్పాల్సి వస్తుంది పసిపాప మాకు ఎక్కడో దార్లో దొరికింది అని ఏదో అబద్ధం ఆడాలి ఆ పసిపాపని 'హీత్' ప్రాంతానికి తీసుకెళ్ళాలని ఇద్దరం ఒక నిర్ణయానికొచ్చాం అక్కడ పోలీసు గస్తీ తిరుగుతున్నప్పుడు అతనికి కనపడేట్టుగా పసిపాపను నేలమీద వుంచి మేం కనపడకుండా దాక్కోవాలనుకున్నాం తర్వాత ఇంటికెళ్ళిపోవచ్చు వీలయినంత త్వరగా అంతా సవ్యంగానే జరిగింది 'హీత్' ప్రాంతంలో ఒకచోట పసిపాపను రోడ్డుమీద పడుకోబెట్టాం పోలీసు బూట్ల చప్పుడు విని పోలీసుకోసం ఎదురు చూస్తూ నిలబడ్డాం పోలీసు తన చేతిలోని లాంతరు వెలుగులో పసిపాపను చూసాడు అతను ఆశ్చర్యంతో అరవటం మేం విన్నాం వెంటనే అక్కడ్నించి మౌనంగా వెళ్ళిపోయాం అదృష్టవశాత్తు దగ్గర్లో మాకో బండి దొరికింది అది ఎక్కి వూళ్ళోకి వచ్చాం

నిద్ర రావటంలేదు అందుకే ఇదంతా రాస్తున్నాను ఏమైనా కొన్ని గంటలు నిద్రపోవాలి, మళ్ళా రేపు మధ్యాహ్నం వాన్‌హెల్సింగ్ పిలుస్తాడు తనతో పాటు మళ్ళీ ఎక్కడికో వెళ్ళాలి రమ్మని గొడవ పెడుతున్నాడు

సెప్టెంబర్, 27 మాకు సరైన అవకాశం దొరికేటప్పటికి రెండు గంటలయింది మిట్ట మధ్యాహ్నం ప్రారంభమైన అంత్యక్రియలు అప్పటికి పూర్తి అయినాయి శ్మశానంలో మృతుని తాలూకు వాళ్ళు అప్పుడే కదిలారు మెల్లమెల్లగా

అప్పుడు మేం ఇద్దరం ఒక చెట్టు చాటున నిలబడి అంతా గమనిస్తున్నాం శ్మశాన కాపలాదారు గేటుకు తాళంవేసి వెళ్ళడం చూసాం రాత్రితెల్లార్లు మేం అక్కడ వుండి మా పని మేం చేసుకోవచ్చు కావాలనుకుంటే ఎందుకంటే, ఇక మమ్మల్ని గమనించడానికి ఎవరూ లేరక్కడ. కానీ, ఒక గంట కంటే అక్కడ ఎక్కువసేపు వుండనవసరం లేదని ప్రొఫెసర్ చెప్పాడు కానీ మేం చెయ్యబోయే పనులు తల్చుకుని భయమేసింది పైగా చట్టాన్ని ఉల్లంఘించటం లాంటిది ఇదంతా అసలు అవసరమైన యాతన అనిపించింది ఒక అమ్మాయి చనిపోయి వారం రోజులు అయితే, అమ్మాయి నిజంగా చనిపోయి వుందా, లేదా, ఆమె శవం శవపేటికలో వుందా లేదా అనుకుంటూ దాన్ని తెరిచిచూడటం, అది ఖాళీగా వుండటం ఇదంతా నిజంగా వ్యర్థం కదా భుజాలెగరేసి మౌనంగా వూరుకున్నాను ఎందుకంటే, వాన్ హెల్సింగ్ ఒకదారి ఎన్నుకుని దాని వెంబడి పోతున్నాడు గట్టి నమ్మకంతో అతను సమాధి తలుపు తాళం తీసి, నన్ను ముందుగ వెళ్ళమని చెప్పాడు రాత్రి వున్నట్టుగా, ఇప్పుడు అంత భయంకరంగా లేదు లోపల కానీ పగటి వెలుగులో అక్కడి వాతావరణం మాత్రం చెప్పలేనంత రోతగా వుంది వాన్ హెల్సింగ్ లూసీ శవపేటిక దగ్గరికి వెళ్ళాడు నేను వెంట వెళ్ళాను అతను దానిమీదకు వంగి, పై మూత తెరచి పట్టి వుంచాడు లోపల దృశ్యం చూసి నాకు నోటమాట రాలేదు

అక్కడ లూసీ వుంది ఎట్లా వుందంటే, రేపు అంత్యక్రియలనగా, ఆ క్రితం రాత్రి లూసీ ఎట్లా కనపడిందో, ఇప్పుడు అచ్చం అట్లాగే వుంది ఇంకా సరిగా చెప్పాలంటే, పూర్వంకన్నా అందంగా వుంది అసలు చూస్తుంటే, శవమని నమ్మకం కుదర్టంలేదు ఆమె పెదాలు ఎర్రగా వున్నాయి ఎప్పుడూ లేనంత ఎర్రగా వున్నాయి ఆమె చెంపలు మెరుస్తున్నాయి

"ఏమిటి తమాషా ?" అడిగాను,

"ఇప్పటికైనా అర్థమైందా నీకు ?" అన్నాడు వెంటనే తన చెయ్యిని శవం పెదాలపై వుంచి, వాటిని విడదీసి చూపించాడు నాకు ఒళ్ళు గగుర్పొడిచింది, అతనలా చేస్తుంటే ఆమె తెల్లటి పళ్ళు కనిపించాయి

"చూడవయ్యా చూడు! పూర్వం కన్నా ఎంత సూదిగా వున్నాయో ఈ పళ్ళు చూడు !! ఈ పన్ను చూడు, ఈ పన్ను చూడు" అంటూ కోరల్లాంటి పై రెండు పళ్ళను, క్రింది రెండు పళ్ళను మా పి ం చి "వీటితో చంటి పిల్లల్ని కొరకవచ్చు ఇప్పటికైనా నమ్ముతావా లేదా ?" అడిగాడు మళ్ళీ ఒకసారి నాకు వాదించాలనే బుద్ధి పుట్టింది నాకెందుకో అతను చెప్పేది ఆమోదించ

కంప్యూటర్‌తో రేడియో ప్రసారాలు !

జపాను రేడియోలు రోజూ 350 రకాల కార్యక్రమాలకు ప్రసారం చేస్తాయి ఈ ప్రసారాల్లో పొరపాట్లు జరగకుండా ఆటొమేటిక్ యంత్రాలను ఉపయోగిస్తున్నారు ఈ కార్యక్రమం క్రింద అన్ని వివరాలను ఒక కంప్యూటరులో పొందు పరుస్తారు సరైన సమయంలో అవి ప్రసారం అవుతాయి అంతేగాక ప్రసారంలో అంతరాయం ఏర్పడటం లేక ఇతర పొరపాట్లు సంభవిస్తే, ఈ పరికరాలు వాటిని సరిచేస్తాయి

బుద్ధికావటం లేదు నేను వేసే ప్రశ్న నాకు అవమానం కలగించేదయినా వాదనకోసం అడిగాను

"రాత్రి ఎవరో ఈమెను ఇక్కడికి తీసుకువచ్చి వుంటారు"

"నిజంగానా ? అట్లా అయితే ఎవరు తెచ్చి వుంటారంటావు" అడిగాడు

"ఏమో నాకు తెలీదు ఎవడో ఒకడు చేసి వుంటాడు" అన్నాను

"పైగా ఈమె చనిపోయి వారం రోజులవుతోంది చనిపోయిన వారం రోజుల తర్వాత చాలా మంది ఇట్లా కనిపించరు" అన్నాడు జవాబు ఏం చెప్పాలో తోచక మౌనంగా వున్నాను నేను మౌనంగా వుండటం అతను పట్టించుకోలేదు అతను కూడా పెద్ద బాధపడ్డట్టుగానో, విజయం సాధించినట్టుగానో కనపడలేదు అతను మాత్రం శవాన్నే చూస్తున్నాడు, ఆమె కనురెప్పలు తెరచి, కళ్ళను పరిశీలిస్తూ, పెదాలను తెరచి పళ్ళను పరీక్షిస్తూ మళ్ళీ నావంక తిరిగి అన్నాడు

"ఇప్పటి వరకూ రికార్డు చేసిన విషయాలు చూస్తే, ఒకటేదా కనిపిస్తోంది" అదేమిటంటే ఇక్కడ రెండు ప్రాణాలున్నాయి ఇది చాలా అసాధారణమయిన విషయం ఆమె మగతలో వున్నప్పుడు, నిద్రపోతూ నడుస్తున్నప్పుడు, పిశాచి ఆమెను కొరికి వుంటుంది ఓ, ఏమిటలా విస్తుపోతున్నావు ? నీకిదంతా తర్వాత తెలుస్తుందిలే జాన్ ! అట్లా మగతలో వున్నప్పుడు పిశాచి ఎక్కువ రక్తం తీసుకోగలుగుతాడు ఈమె మగతలో వుండగా చనిపోయింది కానీ ఈమె మగతలో బ్రతికే వుంది అదీ తేడా మామూలుగా బ్రతికున్న వాళ్ళు ఇంటి దగ్గర పడుకుంటారు అప్పుడు వాళ్ల మొహంలో ఎటువంటి మార్పూ వుండదు ఈమె చూడు, ఎంత కళగా వుందో అదే ఈమె చనిపోయి వుంటే, అందరి శవాల్లాగే కనిపిస్తుంది అందులో తప్పేంలేదు కానీ, తప్పనిసరిగా ఈమెను చంపాలనుకోవటం కష్టమే" అన్నాడు నా కాళ్ళూ చేతులూ చల్లబడిపోయాయి వాన్ హెల్సింగ్ చెప్పేవన్నీ నమ్మాల్సి వస్తోంది అయినా ఆమె నిజంగా చనిపోయి వుంటే, ఆమెను మళ్ళీ చంపే ఆలోచనలో ఎక్కువ భయపడాల్సిందే వుంది ? అతను నా మొహంలోకి చూసాడు నాలో మార్పు గమనించి కాస్త సంతోషంగా అన్నాడు, "ఓ, నమ్మకం కుదిరిందన్న మాట ?"

"నన్ను మరీ సతాయించకండి మిమ్మల్ని నమ్మడానికి ఒప్పుకుంటున్నాను కానీ ఇంత దారుణం ఎట్లా చేస్తారు ?" అడిగాను

"మొదట ఆమె తల నరికేస్తాను నోటిని వెల్లుల్లిపాయతో నింపేస్తాను నన్నటి పుల్లను ఆమె శరీరంలోకి పొనిస్తాను" అన్నాడు అతను మాటలు విని కంపించిపోయాను నేను ప్రేమించిన పడతి శరీరాన్ని ముక్కలు ముక్కలుగా జేయుటమా ? కాస్సేపటికి తమాయించుకున్నాను వాన్ హెల్సింగ్ చెప్పినట్టు జీవన్మృతుని చూస్తుంటే వణుకు ప్రారంభమవుతోంది అసహ్యంకూడా కలుగుతోంది

వాన్ హెల్సింగ్ తను చెప్పిన పని ప్రారంభిస్తాడేమోనని ఎదురుచూసాను అతని ఆలోచన మార్చుకున్నట్టుగా మౌనంగా నిలబడ్డాడు పరికరాలున్న తన సంచీని చటుక్కున మూసేసాడు

"బాగా ఆలోచించి, ఏది చేస్తే బాగుంటుందో నిశ్చయించుకున్నాను ఇప్పుడు నేను అనుకున్నది చెయ్యగానే సరికాదు దాని వెంబడే చెయ్యవలసిన పనులు కొన్ని వున్నాయి అవి ఈ పనికన్నా వేల రెట్లు కష్టతరమయినవి ఆమెకు ప్రాణం పోలేదు ఇప్పుడు మనం ప్రయత్నించి ఆమెను ప్రమాదం నుండి కాపాడవచ్చు కానీ దీనికి ఇప్పుడు ఆర్థర్ వుండటం అవసరం అయితే, ఆర్థర్‌కి ఇవన్నీ ఎట్లా చెప్పటం ? లూసి గొంతు క్రింద గంట్లు నువ్వు చూసావు హాస్పటల్లో వున్న కుర్రాడికి కూడా ఇట్లాంటి గంట్లే వున్నాయి శవపేటిక నిన్న ఖాళీగా వుండటం నువ్వు చూసావు ఇవాళ అదే శవపేటికలో, ఎప్పుడో వారంరోజుల క్రితం చనిపోయిన మనిషిని, అదే స్థితిలో అంతకంటే అందంగా వున్న స్థితిలో చూస్తున్నావు ఇవన్నీ నీకు తెలుసు రాత్రి పసిపాపను చర్చి ఆవరణలోకి తీసుకొచ్చిన తెల్లటి ఆకారాన్ని గురించి తెలుసు అయినా నువ్వు నమ్మలేకపోతున్నావు ఇక అలాంటప్పుడు, ఇవన్నీ తెలియని ఆర్థర్‌ని ఎలా నమ్మించటం ? లూసీ చనిపోతున్నప్పుడు ఆమెను ముద్దు పెట్టుకోబోతున్న ఆర్థర్ని వారిస్తే, అతనికి నా మీద అనుమానం వచ్చింది అతను నన్ను మరొక విధంగా అర్థం చేసుకుని వూరుకున్నాడనుకో కానీ ఇప్పుడు అలాగే, ఆమెను బ్రతికుండగానే సమాధి చేసాం అనుకుంటాడు ఆమె చావుకోసమే మనం అన్నీ చేసుకుంటూ వచ్చాం అని అపోహ పడతాడు అతనికి బాగా నచ్చచెప్పాలి ఇప్పుడు నేనొకటి నిర్ణయించుకున్నాను ఇక్కడ్నించి వెళ్లపోదాం పద నువ్వు ఈ రాత్రికి నీ ఆశ్రమానికి చేరు పనులన్నీ చక్కబెట్టుకో ఈ రాత్రికి నేను ఈ చర్చి ఆవరణలోనే ఎట్లాగో గడిపేస్తాను రేపు రాత్రి పది గంటలకు బర్కిలీ హోటల్ దగ్గర నన్ను కలుసుకో ఆర్థర్‌ని రమ్మనమని కబురు చేస్తాను అతన్ని కూడా, ఎవరు లూసీకి రక్తాన్నిచ్చిన ఆ అమెరికా మనిషి, రప్పిస్తాను తర్వాత పని ప్రారంభిద్దాం నీతోపాటు పికడిల్లీవరకు వచ్చి భోజనం చేస్తాను సూర్యాస్తమయంలోపు మళ్లా నేను ఇక్కడికి చేరుకోవాలి" అన్నాడు

సమాధికి తాళం వేసి బయటకు వచ్చేశాం చర్చి గోడ ఎక్కి ఇవతలపడ్డాం పికడిల్లీ వైపు సాగిపోయాం


పోర్టుమాంటూ బర్కిలీ హోటల్ నుంచి వాన్‌హెల్సింగ్ జాన్‌సెవార్డు ఎం డి., కి రాసిపెట్టిన చిటి.


(ఇది అందజేయబడలేదు)

సెప్టెంబర్, 27

మిత్రమా జాన్,

ఏమైనా జరుగుతుందేమోనని ఇది రాసి వుంచుతున్నాను చర్చి ఆవరణలో వుండి చూడటానికి నేనొక్కడ్నే వెళుతున్నాను చావని మిస్ లూసీ ఈ రోజు రాత్రి కదలటానికి వీల్లేకుండా చేసే ఆలోచన నాకు సంతోషంగా వుంది ఇవాళ రాత్రి కదలదు గాబట్టి రేపు రాత్రి ఆమెకు ఆరాటం





కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతి కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగా వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి

★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవదని మనవి

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు

– సం॥

జీవన్ మృతులు

ఎక్కువవుతుంది అందువల్ల ఆమెకు ఇష్టంలేనివి కొన్ని వుంచుతాను అవి, వెల్లుల్లిపాయలు, శిలువ తర్వాత సమాధి తలుపు బంధించేస్తాను చావని లూసి యవ్వనంలో వుంది కాబట్టి చురుగ్గా వుంటుంది ఇవన్నీ ఆమెను బయటకు రానివ్వకుండా చేయడానికే ఆమెను బయటనుంచి లోపలికి రావడానికి ఉపయోగపడవు చీకటిపడ్డ దగ్గర్నుంచి, సూర్యోదయం అయ్యేదాక నేను అక్కడే అందుబాటులో వుంటాను ఏదైనా కొత్త విషయాలుంటే తెలుసుకోగలుగుతాను మిస్ లూసీ అంటే నాకేం భయంలేదు కానీ లూసీ కోసం వచ్చేవాడు ఒకడున్నాడు వాడు ఈ సమాధి దగ్గరకొస్తాడు వాడు జిత్తులమారి ఇదంతా మిస్టర్ జోనాథన్ దగ్గర్నుంచి తెలుసుకున్నాను లూసీ ప్రాణాల కోసం మొన్నటివరకు మనల్ని ఎన్నో తిప్పలు పెట్టాడు కూడా చివరికి ఆమె ప్రాణాలు మనకి దక్కలేదు. చాలా రకాలుగా ఈ 'చావని మనుషులు' చాలా శక్తివంతులు వాడి చేతిలో ఇప్పుడు ఇరవైమంది వరకూ వుంటారు లూసీకి రక్తం ఇచ్చిన మన నలుగురంకూడా వాడి బలగంక్రిందే లెక్క, పైగా తన తోడేలును ఎప్పుడు పడితే అప్పుడు పిలవగలడు కాబట్టి, ఒకవేళ వాడు వస్తే నన్ను తప్పకుండా చూస్తాడు ఇంకెవ్వరూ నన్ను కనిపెట్టలేరు, ఏదైనా పొరపాటు జరిగితె తప్ప ఒకవేళ వాడు అక్కడికి రాకపోయినా రాకపోవచ్చు వాడు అక్కడికి రావాలనే అవసరం వాడికి లేదు, వాడికంతా బోల్డు చోట్లున్నాయి వేటాడ్డానికి అంతేగానీ, ఈ చర్చిప్రాంతానికి, నిద్రపోతున్న ఈ 'చావని లూసీ'ని చూడటానికి ఎందుకు వస్తాడు?

అందుకే ఈచీటి రాస్తున్నాను ఈ చీటితో పాటువున్న జోనాథన్ డైరీలు, మిగతా కాగితాలు అన్నీ చదువు వీడు ఎక్కడున్నాడో కనిపెట్టు, వాడి తల నరికేయ్ వాడి గుండె తగలెట్టు మొండెం లోంచి పుల్లదూర్చు ఆ విధంగా ఈ ప్రపంచాన్ని వాడి బారినుండి రక్షించు

ఏదైనా జరిగితే ఇదే నా వీడ్కోలు

— వాన్‌హెలింగ్స్

డాక్టర్ సెవార్డు డైరీ

సెప్టెంబర్, 28 ఒక్కరాత్రి కంటినిండా నిద్రపోతే తర్వాత ఎంత హాయిగా వుంటుందో గమనిస్తే ఆశ్చర్యంగా వుంటుంది నిన్న వాన్ హెల్సింగ్ ఆలోచనలన్నీ దాదాపు ఆమోదించాము కానీ ఇప్పుడు వాటిని తల్చుకుంటే చాలా దారుణం అనిపిస్తోంది ఇటువంటి విషయాల్లో అతనికి బాగా నమ్మకం ఎక్కువని నాకు తెలుసు ఈ అంతుపట్టని విషయాలకు గల కారణాలన్నీ అతను చెప్పగలడు అసలు ఇవన్ని వాన్‌హెల్సింగ్ తనంతట తానే చేస్తున్నాడేమో? అతను చాలా తెలివైనవాడు తను చెయ్యదల్చుకున్న పనులేవో చాలా అద్భుతంగా చేయగల సమర్థుడు నాకు ఇట్లా ఆలోచించడం ఇష్టం వుండదు కానీ ఇట్లా ఆలోచించి అతను ఒక పిచ్చివాడు అని తెలుసుకోడంలో గొప్ప హుషారువుంది అయినా అతన్ని బాగా కనిపెడుతూ వుండాలి అంతుపట్టని సంగతులు కొన్ని వెలుగులోకి రావచ్చు

సెప్టెంబర్, 29 ఉదయం రాత్రి పది గంటలకు కాస్త ముందు ఆర్థర్, క్విన్సీమోరిస్ ఇద్దరూ వాన్‌హెల్సింగ్ వున్న గదిలోకి వచ్చారు అతను మేం అంతా ఏం చేయ్యాలో చెప్పాడు అతను అట్లా చెపుతున్నప్పుడు ముఖ్యంగా ఆర్థర్‌కేసి తిరిగి చెప్పాడు, అందరం ఆర్థర్ కోసం చేస్తున్నట్టుగా 'మీరంతా నాతోపాటు వస్తారని అనుకుంటాను' అంటూ మొదలెట్టాడు 'నా ఉత్తరం చూసి ఆశ్చర్యపోయారా?' అని ఆర్థర్‌ని అడిగాడు

'అవును కొంత మనసు వికలమయింది విషయమేమిటో తెలుసుకోవాలన్న కాంక్ష కూడా బయలుదేరింది క్విన్సీ నేనూ దాని గురించి చర్చించాం ఇద్దరూ నడుస్తూ మాట్లాడుకున్నాం గానీ, మాకేమీ పాలుపోలేదు మీరు చెబితే తెలుసుకోవాలని వుంది'' అన్నాడు ఆర్థర్

''నేనూ అంతే'' అన్నాడు క్విన్సీమోరిస్

''ఓ, అయితే మీరు దగ్గరి దారిలోకొచ్చారన్న మాట జాన్ కన్నా మీ ఇద్దరు నయం జాన్ ఇంకా చుట్టూతిరిగి, అసలు దారికి ఆలస్యంగా చేరుకుంటాడు'' అన్నాడు వాన్‌హెల్సింగ్

దాన్నిబట్టి నన్ను ఒక సందేహాల మనిషి క్రింద జమకట్టాడని తెలుస్తోంది వాన్‌హెల్సింగ్ వాళ్ళిద్దరి వేపు తిరిగి అతి గంభీరంగా అన్నాడు,

''మీ అనుమతితో నేను ఈ రాత్రి నేను అనుకున్న పని మొదలెడదామనుకుంటున్నాను మీరు చాలా అడుగుతారని నాకు తెలుసు పని ఏమిటో మీకు తెలిశాక, ఎంతెంత పని చేయాలో కూడా మీకు తెలుస్తుంది ఈ చీకట్లో మీరు నాకు ప్రమాణం చెయ్యాలి ఎందుకంటే తర్వాత మీరు కోపం తెచ్చుకోకూడదు ఒక్కసారి అట్లాంటి పరిస్థితి రావచ్చు మీకు. మీరు తిట్టుకునే స్థితి రాకూడదు''

|ఇంకా వుంది|

జర్మనీలో సినిమా మ్యూజియం!

పశ్చిమ జర్మనీలోని ఫ్రాంకుఫర్టు నగరంలో ఒక ఫిల్మ్ మ్యూజియమ్ ఏర్పాటు చేసేందుకు సన్నహాలు చేస్తున్నారు చిత్ర రంగానికి చెందిన వివిధ పరికరాలను ఇందులో ప్రదర్శిస్తారు సుమారు 2 వేల కెమెరాలు, సినిమాటోగ్రఫీ చరిత్రను తెలిపే 55 వేల రకాల పరికరాలను ఇందులో ప్రదర్శిస్తారు చలనచిత్రాలు సాధ్యం కాగలవని 1895లో కనుగొన్నారు ఒక మాటలో చెప్పాలంటే, నాటి నుండి నేటి వరకు చిత్రసీమకు చెందిన అన్ని రకాల పరికాలను ఈ మ్యూజియమ్‌లో ఉంచుతారు!


శ్యాంమోహన్
పరీక్షలొస్తున్నాయ్...
రమ
పరీక్షలకి ప్రిపేర్ అవుతున్నారా...
ఈసారి మా పిల్లలందరికీ పరీక్షలు ఒకేసారి వచ్చాయొదినా!!
కత్తులు, చాకులు కొనండి సార్!
COLLEGE
ఈ పరీక్షల సీజన్లో వాడికి భలే గిరాకీ ఉంటుందోయ్!
పరీక్షలొస్తున్నాయట పుస్తకాలకు పట్టిన దుమ్ము దులుపుతున్నాడు!!
పరీక్షలొస్తున్నాయిగా మాపిల్లలు చదవడం మొదలు–పెట్టారు!!
జంతర్ మంతర్ టైలర్స్
ఇచ్చట పరీక్షలకై ప్రత్యేకముగా ప్యాంటులు షర్టులు కుట్టబడును
రమ

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

టి. వి. ఆర్. – సికింద్రాబాదు

శ్రీశ్రీతో మీవారికి తగువెందుకు ?

★ బాగా చెప్పారు ! మావారి కెవరితోనూ తగువులేదు– శ్రీశ్రీతో సహా పిచ్చివాడ్ని ప్రేలాపనకి నేనే అప్పుడప్పుడు బాధపడుతున్నాననుకుంటాను

శ్రీశ్రీ అగ్నిపర్వతమా !

★ అది కాంతారావుగారినే అడగాలి !

ఆర్భాద తండ్రికి అన్నం పెట్టలేదన్న శ్రీశ్రీ మాటను ఖండించలేదెందుకు ?

★ సహజంగా ఆడవాళ్ళ 'మురికి' గుడ్డలు బహిరంగంగా వుతకడానికి సిగ్గుపడతారు ! మగవాళ్ళకది వుండదని శ్రీ శ్రీ నిరూపిస్తున్నాడంతే (మనలో మాట– శ్రీశ్రీ కానీ వారి భారం మోశాడా ? అది చెప్పడేం ? చచ్చిపోయిన వారి గురించి చౌకబారుగా మాట్లాడేవాడు– ఎంత పెద్దమనిషి అయినా– అల్పుడే మా మామగారూ, అత్తగారూ, నారాయణబాబూ కూడా కీ శే లే)

డి ఆర్ – బళ్లారి

జీవించడం కోసం సంపాదనా సంపాదించుకోవడం కోసం జీవిస్తున్నామా ?

★ బ్రతుకు సగౌరవంగా వెళ్ళమార్చాలంటే– సంపాదించుకోక తప్పదు అందుచేత అందుకే జీవితం అనుకుంటే ఎలా ? జీవితంలో సంపాదించిడం అన్నది అతి ముఖ్యమైన భాగం– మాత్రమే– తన బ్రతుకు తను బ్రతుకుతూ, ఎదుటివారి బ్రతుకులకు భారం కాకుండా వుండకల్గడమే– దాని పరమావధి

వి. యు ఎమ్. - కాశీబుగ్గ

ఈ సువిశాల ప్రపంచంలో 'నాది' అన్న వస్తువేది ?

★ ఏదీ లేదు

ప్రస్తుతం వున్న బాబాలపై మీ అభిప్రాయం?

★ ఇన్ని రకాల అమ్మలు, అయ్మలు వుండగా లేంది– యీ బాబాలేం భారం మన పవిత్ర భారతంలో ?!

వారు నమ్మమని ఆర్డినెన్సు జారీ చేయించనంతవరకు– మనకేం అభ్యంతరం ?! ఎవరి వృత్తికి వారికి స్వేచ్ఛను కల్గిస్తూంది– మన రాజ్యాంగం

టి. జె ఆర్. – బరంపురం

కొంతమంది స్త్రీ పురుషులు పెద్దవారి మాట వినడం తమకు చాలా చిన్నతనంగామా, హీనంగామా భావిస్తారు జీవితసారం కాచి వడబోసిన వారి మాట వినక తరచు పప్పులో కాలేసే యీనాటి వారికి మీరిచ్చే సలహా ?

★ "వారి మాట వినండి వారి చాదస్తం వదలండి" అంటాను జీవితసారం కాచి వడపోసామన్న దీమాతో పెద్దలు తరుచుగా సలహా యిచ్చినట్టు కాక శాశించినట్టు చెప్తారు "శాశించబడడం" అన్నది– ఎవరిలోనైనా "తిరుగుబాటు" తనాన్ని తలెత్తిస్తుంది

కె. ఎస్ ఆర్ – గుంటూరు

మనిషి హృదయంలో దాగిన కళను ఆరాధించి ప్రోత్సహించేవారు లేకుంటే– వ్యర్థమే కదా ? నాలో దాగిన కళ (కార్టూనులు గీయడం, కవితలు రాయిడం) వెలుగులోకి వచ్చే మార్గము లేదా !

★ అంబలి తాగేవాడికి మీసాలు ఎత్తేవాడెందుకయ్యా– దండుగ కర్చు ! ఎవరో గుర్తించి 'వెలికి' తేవాలని చూడడం అత్యాశ నిరుత్సాహ పడకుండా– రాస్తూండడం, గీస్తూండడం ఒక్కటే – దారి

బి. ఎస్ వి. కె. - రాజేంద్రనగరం

నేనొక అమ్మాయిని ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించాను పసరానివాళ్ళచేత తిట్లు తిన్నాను అన్నీ తెలిసి – ఆమే నన్ను వదలి వెళ్లిపోయింది

★ దూరదృష్టి కల పిల్ల క్షమించేయండి !

కె. టి. ఎస్ కె – కువ్వం

నేటి రచయిత్రులకు మీరిచ్చే సందేశం ఏమిటి?

★ సందేశాలు వినేటంత టైముంటే - రెండు ఛాప్టర్లు రాస్తారు మన రచయిత్రులు వారికి ఎవరూ సందేశం యివ్వక్కరలేదు వారిని చదివితే చాలు

ఎమ్. ఎమ్. నర్సీపట్నం

కనిపించిన ప్రతి అమ్మాయినీ ప్రేమించానంటాడు మగాడు మరి అమ్మాయి అలా అనదు ఎందుకు ?

★ బాధ్యత తెలిసినది కనుక అందుకే అంటాను పాతికేళ్ళు వచ్చినా అబ్బాయిలలో హుందాతనం రాదు పదారేళ్ళు దాటేసరికి ఆడపిల్లలు – హుందా నేర్చుకుంటారు

డి ఎస్. – తగరపువలస

మీకు మూఢ విశ్వాసాలమీద నమ్మకముందా ?

★ 'మూఢ' విశ్వాసాలమీద లేదు సంప్రదాయికమైన కొన్ని విలువలను నేను నమ్ముతాను

జె. ఎస్ కె - ప్రొద్దుటూరు

మంత్రి చనిపోతే భక్తి పాటలు వస్తాయి దీని అర్థం ?

★ (1) ఆలిండియా రేడియో ప్రభుత్వం వారిదని (2) మంత్రులు పుణ్య జీవులు కారని !


మీరు ముఖ్యమంత్రి అయినట్లు తెల్లవారు ఝామున కల వచ్చింది !


★ కర్మ, యీ కలికాలంలో తెల్లారుజాముున వచ్చినా– కలలు ఫలించడం లేదు–కలతనిదరకేగాని !

బి వి. – అనంతపురం

నలుపు రంగు విషాదానికి గుర్తు కదా మరి వివాహమైన తరువాత మంగళ సూత్రాలతోపాటు నల్లపూసలు ధరించడంలో అర్థం ఏమిటి ?

★ ఏం లేదు ఎవరి కళ్ళూ పడకుండాను – పెళ్లికూతురిపై (లేక పెళ్లి విషాదానికి గుర్తుగా నిలబడిపోడానికే – యీ నల్లపూసలు అనుకుంటున్నారా ?) ★





దిన
ఆంధ్రపత్రికలో
త్రిక

★ మవ పివిమాలు
★ దివవారఫలాలు
★ ఇదివారీదృక్పథం

★ డాక్టరుకబుర్లు
★ పల్లెసీమ
★ యుద్ధకాండ

★ కలైడోస్కోపు కార్టూన్
★ శ్రీకృష్ణభాగవతం
★ వింతయధార్థం

★ ఇంకా — వ్యాసాలు,

గేయాలు, కార్టూన్లు

ఎప్పటికప్పుడు ఆంధ్రపత్రికలో

సరికొత్త ఆకర్షణలు

ప్రవేశపెడుతూనే ఉంటాము !

వెంటనే ఆంధ్రపత్రిక

చందాదారుగా చేరండి !

* * *

వివాహ వేదిక

(ప్రకటనదారులకు కొత్త అవకాశం)

రోజు రోజుకు సాంఘిక వ్యవస్థ, వివాహ తీరుతెన్నులు మారుతున్నవి మారుతున్న ధోరణులకనుగుణంగా వివాహ సంబంధాల గూర్చి తగు సమాచారము సేకరించుటలో క్లిష్టత, త్రిప్పట, వ్యయం అధికమవుతున్నవి

వధూవరుల కొరకు సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కొంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు ఈ దృష్టితోనే ఆంధ్రపత్రిక (దినపత్రిక) లో వధూవరులను గూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురించదలచినాము మామూలుగా అయ్యే చార్జీలపై 50/ రాయితీతో అంటే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రూ.6లు చార్జీకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున చార్జీ వుంటుంది (లైనులో సుమారు 15-16 అక్షరములు ఇమడగలవు) నాలుగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన వుండాలి.

మీ ప్రకటన విషయము + చార్జీలను మని ఆర్డరు/ డ్రాఫ్టు ద్వారా జతపరచి (బాక్సు నెంబరు కోరేవారు అదనంగా రూ 5 లు చెల్లించాలి)

ఆంధ్రపత్రిక

గాంధీనగరం, విజయవాడ-3

లేదా

బషీర్ బాగ్, హైదరాబాద్-29కు

పంపవచ్చును





ఆంధ్రపత్రిక
తాజా వార్తలతో....
చిత్ర విచిత్ర
శీర్షికలతో
అందరినీ
అలరించే
ప్రజలపత్రిక....
GEETHA
మహిళలను ఆకర్షించే విశేషాలు
మహిళలు పాల్గొనే శీర్షికలు ఎన్నో వున్నాయి

ఫాలాక్షుని డైరీ

వంద గంటల గానం!

మాం్రడెడ్ నగరంలో బెల్యాండినో అనే వో గాయక శిఖామణి ఏకధాటిగా నూరు గంటల కాలం 869 పాటలు పాడి, శ్రోతలను ఆశ్చర్య పరచడమే గాక, యావద్దేశాన్నీ కూడా చకితులను చేశాడట ఈ నూరు గంటల కాలంలో కాల కృత్యాలు తీర్చుకునే కాలాల్లో తప్ప మిగతా సమయాల్లో అలా గొంతు విప్పి పాడుతూనే వున్నాడట అందుకే — కృత్వాపిగార్ధభరోదనమ్ — ఏ పని చేసి అయినాసరే పేరు తెచ్చుకోవాలి అని పెద్దలన్నారు

సంతానం పెరిగితే సంపాదనలో కోత!

చైనాలో కుటుంబ నియంత్రణ అమలుకు వో చక్కని పథకం రూపొందించారట ఒక సంతానంతో పుల్‌స్టాపు పెడితే ఆ పురుషునికి ఇంక్రిమెంటూ, ఆవిడ పని చేస్తూంటే ఆవిడకూ వో ఇంక్రిమెంటూ ఇస్తారట ఇద్దరు పిల్లలయితే వో ఇంక్రిమెంటు, మూడో సంతానమయితే జీతంలో సగంశాతం కట్ నాలుగో సంతానమయితే పదిహేను శాతం కట్ అయిదయితే పాతిక శాతం కట్ ఇలా పోయిందట లిస్టు

లొంగిపోయిన బందిపోటు రాణి పూలన్‌దేవి!

తనను అమానుషంగా, సామూహికంగా మానభంగం చేయడమే గాక, బానిసలకన్నా హీనంగా చూసి, హింసించిన ఠాకూర్‌ల మీద పగబూనిన అమాయకురాలు పూలన్ తప్పని బందిపోటుగా మారి, యు. పి. మధ్యప్రదేశ్‌లను గజగజ లాడించి, అంతతో ఆగక భారతదేశానికే వో సవాలై, ప్రపంచానికో వార్తయి, ఎవరికీ దొరకక, కనీసం ఆమె రూపురేఖ విలాసాలే దొరకక అందర్నీ ముప్పతిప్పలు పెట్టి ఆనక తనకు తానే తన ప్రియుడు మాన్‌సింగ్‌తోనూ, అనుచరుల తోనూ లొంగిపోయింది ఆమె తలకు లక్షరూపాయల విలువ నేపాలు ప్రభుత్వమూ, పదిహేను వేలు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వమూ విలువకట్టి ప్రకటనలు చేశాయి ఆమె యు. పి లో 63 భయంకరమైన నేరాలు, మధ్యప్రదేశ్‌లో ఆరు నేరాలూ, నేపాలులో వో దోపిడీచేసి సుప్రసిద్ధురాలయ్యింది పట్టుబడనప్పుడు దేశ సమస్యఅయిన ఈమె తనంతట తానే లొంగిపోయి, ఉత్తరప్రదేశ్ — మధ్యప్రదేశ్‌ల మధ్య వో సమస్యగా తయారయింది —

రాజధానిలో రంగుల దీపాలు

కార్ల హారన్లతో సమాశ్లేషించి
అపస్వరాలు పలుకుతూన్న కవి సమ్మేళనాలు
సెకెండ్‌హేండు పుస్తకాల పేవ్‌మెంటు దుకాణాల్లో
దుమ్ము కొట్టుకుపోయిన సంభాషణలు


ఆచార్యవర్యులకు అర్భక కవులు సమర్పించిన
కవితా సంపుటాలు పేవ్‌మెంటు షాపుల కమ్మకాలు
దుకాణవారు బాతాఖానీలో పడ్డం చూసి
పుస్తకాల నెత్తుకుపోయి కమ్మగా తింటున్న గాడిదలు

ప్రభుత్వ సారా దుకాణాల్లో దూరిన
ట్రాఫిక్ పోలీసు స్థానంలో ఠీవిగా నిలిచిన
వృషభాలు; వృషభాలంటే గోవులూ మహిషాలు వగైరా!
మురికివాడల్లో సెంటీ తిరిగే బొందు కాకులు ...

మాటకీ చేతకీ మధ్య అఖాతం వెడల్పెంత ?
గోడకీ నీడకీ నడుమ అవకాశం నిడువెంత ?
లారీ డ్రైవరుకీ మనిషి బ్రతుక్కీ వ్యవధాన మెంత ?
అన్నీ ప్రశ్నలే! జవాబులు మాత్రం విధానసభ ఆవరణలో
పోగులు పెట్టిన చిత్తు కాగితాల్లో దొరుకును!

— సోమసుందర్

మీకు బేబీ/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలందు విరాళి చెందిన సోదరీమణులు అనేకులు మా మందులచే సంతానవతులైరి ఇచ్చినయోగ్యతా పత్రములు గలవు స్త్రీ పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయం వీధి, తెనాలి—2. | 2వలైను, కెదారేశ్వర పేట, విజయవాడ-3

కార్టూన్‌లు పంపేవారికి మనవి

కార్టూన్‌లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరు పెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3 అన్న చిరునామాకి టపాలో పంపాలి వీటి పరిశీలనకు కనీసం 6 నుంచి 8 వారాలు పట్ట వచ్చును. ఈలోగా, నేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావు ఉండదు కార్టూన్‌లు 'టపా' లో పోయినా, దారితప్పిపోయినా సంపాదకునిబాధ్యత వుండదు ప్రత్యేక సంచికలకు కార్టూన్‌లు పంపేవారు కవరుమీద ఆ సంచిక పేరు ఉదహరించాలి. ఈకార్టూన్‌లకి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

—సం.

'వెండి కంచం'

[10వ పేజీ తరువాయి]

కుండా జాగ్రత్త పడుతూ, తనకి పుస్తకాలూ బట్టలూ లోటు లేకుండా అమర్చిన అమ్మ! తనికి ఆ విషయం తెలిసి 'తిండి మానేసి నాకీ చదువు చెప్పించకపోతే నేనమ్మా' అని తల బాదుకొని ఏడిస్తే —

"నా తండ్రి పెద్ద చదువులు చదివి, పెద్ద ఉద్యోగం చేస్తే పంచభక్ష్య పరమాన్నాలతోనే భోంచేస్తా'నని నిండుగా నవ్విన అమ్మ! అటువంటి అమ్మ ఇప్పుడు మంచంలో ఉంటే తాను చేస్తున్నదేమిటి? మందులు కూడా కొనియ్యలేక పోతున్నాడు!

"అసమర్థుడ్ని, ఉత్త అసమర్థుడ్ని" గొణుక్కొన్నాడు

ఎస్సెల్సీ పాసయ్యాక అమ్మ ఎంత మొత్తుకొన్నా వినక ఓ చిన్న ఉద్యోగంలో చేరిపోయాడు ఇప్పటినించీ ఉద్యోగం ఏమిటిరా అని అమ్మ నెత్తి నోరూ బాదుకొన్నా వినక మొండిగా ఆ చిన్న ఉద్యోగంలో చేరిపోయాడు 'ఉద్యోగం చేస్తూనే బియ్యేకి కడతాన్లేమ్మా' అని నచ్చ చెప్పాడు

ఓ బట్టల కొట్లో పద్దులు రాసే ఉద్యోగమది కొట్టువాడు మూట జెప్పే రెండువందల రూపాయలకీ ఊపిరి తిరగని చాకిరీ ఎలాగో టైపింగ్ లోయర్, హైయర్ అయిందని పించాడు బి ఏ కి కట్టడం మాటటుంచి పుస్తకం పట్టుకొందికే తీరిక లేని పని! టైపింగ్ హైయర్ పాసవగానే ఓ చిన్న ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం దొరకడమే గగన కుసుమమై పోయింది ఆ తర్వాత అనుకోని పరిస్థితుల్లో సుశీలతో పెళ్ళి పెళ్ళయిన ఏడాదికే పిల్ల ... అప్పటినించి ఆ సంసార ఝంఝాటంలో పడి అలా కొట్టుకుపోతూనే ఉన్నాడు.

*   *   *

"పిచ్చి సన్నాసులు ఇద్దరికిదరే" అనుకొంది పార్వతమ్మ పక్కమీద అటునించి ఇటు దొర్లుతూ.

ఇంట్లో ఉన్నది ఒక్కటే ఖరీదైన వస్తువు! వెండికంచం! కాని అదో వస్తువు కింద వాళ్ళా భావించడం లేదు. తానూ భావించడం లేదు అవును అది వస్తువు కాదు.

అమ్మాయిలూ జాగ్రత్త!

అమ్మాయిలూ జాగ్రత్త!
నవ్విస్తూ ఉంటారు
కవ్వింపు కళతో
కట్టు కథలె చెప్తేరు
జాగ్రత్త! జాగ్రత్త!! జాగ్రత

ప్రేమ అమృత తుల్యం
చల్లనిది తెలుసుకో
ప్రేమ ఉన్న వారినే
మనసిచ్చి నమ్ముకో ॥

కామం విషపూరితం
తేలు కుట్టే వమ్మా
శరీర మాద్యంతం
విషపూరిత మయ్యేను ॥
కామిని నమ్మకు
గండ ముంది కాచుకో
బురద చల్లి పోయేను
మర్మమెరిగి తప్పుకో ॥

— కాణిపాకం లి

అది తన ప్రాణంలో ... తన రక్తంలో ఒక భాగం! అది ఓ కంచం కాదు తన భర్త అనురాగానికీ, ప్రేమకీ ప్రతిరూపం! పెళ్ళయిన కొత్తలో...

కుడికాలు ముందు పెట్టి తాను కాపురాని కొచ్చిన మొదటిరోజు! తనవెంట మరెవ్వరూ రాలేదు భర్తని పెంచుకొన్న ఆయన మేనమామగారింట్లో ఆయనతో బాటు మూడురోజులు గడిపి ఆ ఇంటికి వచ్చేసింది ఆయనతోపాటు. ఇంట్లో తాను, ఆయనా ఇద్దరే ఉన్నారు

మధ్యాహ్నం ఆయనకా వెండికంచంలో భోజనం వడ్డించి తాను తలుపు కానుకొని నిల్చొంది

"ఇదుగో పారూ! నా కొక్కడికే ఇలా వడ్డించేసి నువ్వుహాయిగా అలా నిల్చుంటె నేను అన్నం తినను తెలుసా!" ఆయన చిలిపిగా అన్నారు.

తాను సిగ్గుపడుతూనే మరోకంచం తెచ్చి ఆ కంచం పక్కన వేసింది.

"అలా ఇంకో కంచం వేసుకొంటె కుదరదమ్మోయ్! ఇంట్లో మనిద్దరమే! ఇకనించి ఒకే కంచం . ఒకే .."

"పోండి" అంది తాను చిరుకోపంగా ఆయన మాట పూర్తి కాకుండానే ఆ రోజు ఆయనతో బాటు అదే కంచంలో తింటే కాని ఊరుకోలేదు. అన్నం తింటూనే తమ కుటుంబ విషయాలు ఎన్నెన్నో చెప్పారు.

"పారూ! చిన్నప్పుడే అమ్మనీ, నాన్ననీ పోగొట్టుకొన్నాను మామయ్య ఇంట్లో ఆప్యాయతంటే ఏమిటో తెలియకుండా పెరిగాను ఇకనించీ నాకు నువ్వూ, నీకు నేనూ.. మనిద్దరమే ఒకరికొకరం అన్నీనూ— మరి నన్నెలా చూసుకొంటావో! నన్ను నీ చేతుల్లో పెటేసుకొంటున్నాను" తనలో అనురాగం పెల్లుబకగా కొత్త పెళ్లి కూతుర్నన్న విషయం కూడా మర్చిపోయి అన్నం తింటూనే ఎడంచేత్తో ఆయన తలని గుండెల కదుముకొంది అంతే! ఆ రోజు నించి ఇద్దరూ వేరువేరు కంచాల్లో తిన్లేదు. ఆయన తిననియ్యలేదు!

ఆ తర్వాత ఎన్నో పగళ్లు ఎన్నో రాత్రులు ఇద్దరూ ఆ కచంలోనే తింటూ ... అలా తింటూనే ఎదిగే బాబుకి గోరు ముద్దలు తినిపిస్తూ

అలా తింటూనే ఎన్నో కష్టాలనీ, కన్నీళ్లనీ, ఆనందాల్నీ, అనురాగాల్ని ఒకరి కొకరు పంచుకొంటూ ..

ఆరేళ్లు ఆరు క్షణాల్లా గడిపేశారు.

ఏకో ఏదు విధి తన పాలిట పామై తన జీవితాన్నే కాటేసింది పొలానికెళ్లిన ఆయన పాము కాటు వేయగా ఇంటిక్కూడా తిరిగి రాకుండా అక్కడి కక్కడే మరణించారు!

ఆయన పోయాక నాలుగు రోజులు తాను తచి, మంచినీళ్ళు కూడా ముట్టక ఏడ్చి ఏడ్చి సొమ్మసిలి పోగా అయిదోరోజు ఎవరో ఆ వెండి కంచంలో ఇంత మజ్జిగన్నం కలిపి తెచ్చారు. బలవంతంగా తినిపించ బోయారు.

"ఒద్దు నాకీ అన్నమొద్దు! ఆయన తినకుండా ఒక్కరోజు కూడా నేనీ కంచంలో తినలేదు తీసుకుపొండి ఆ కాటేసిన పాము విషాన్నే కాస్త ఈ పళ్లెంలో పోసి తీసుకు రండి! హాయిగా తాగేసి ఆయన దగ్గరికే వెళ్లిపోతాను" అంది తాను భోరున ఏడుస్తూ ఆ పళ్ళెన్ని దూరంగా తోసేస్తూ—దూరంగా తోసేసిన పళ్లెంలోంచి ఆయన కళ్లు తీక్షణంగా చూస్తున్నట్లనిపించింది.

"నువ్విలా మూర్ఖంగా ప్రవర్తిస్తే ఎలా పారూ! నాకు ప్రతిరూపం మన బాబు ఉన్నాడు కదా! వాడికి అన్యాయం చేసేస్తావా? నే నెక్కడికి పోతాను! నీ గుండెల్లోనే ఉంటాను. నువ్వీ కంచంలో తిన్నప్పుడల్లా నీ అనుభూతుల్ని పంచుకొంటాను అలా వెర్రివాన్లా చూస్తూనే గబగబా తినేసింది. ఆ రోజే కాదు ఆ రోజు నించి ఈ రోజు దాకా భోజనం చేస్తున్న ప్రతిసారీ ఆ కంచం లోంచి ఆయన తన వైపు ఆప్యాయంగా చూస్తున్నట్లే ఉంటుంది. అలా చూస్తూనే తన అనుభూతులన్నీ పంచుకొన్నట్లే ఉంటుంది

కాని ఇప్పుడు ?

ఇంట్లో డబ్బుకి కటకటగా ఉన్నప్పుడు .. ఆ కంచం అమ్మడం వల్ల ఇంటి పరిస్థితులు బాగయ్యే అవకాశాలున్నప్పుడు . కేవలం తన స్వార్థం కోసం దాన్ని అట్టే పెట్టేసు కోడమా!

రేపోమాపో రాలిపోబోయే పండుటాకు తాను అందమైన భవిష్యత్తంతా ముందున్న వాళు వారిద్దరూ తన అనుభూతి గురించి వాళ్ల భవిష్యత్తుని బలి పెట్టడమా ?

ఏమిటి తన కర్తవ్యం ? అర్ధరాత్రయ్యే సరికి పార్వతమ్మ ఓ నిశ్చయాని కొచ్చింది

* * *

నీరసంగా బంగారం కొట్టు మెట్లు దిగాడు గోపాలం. వంద తులాల వెండికంచం అమ్మగా వచ్చిన డబ్బు జేబులో వంద కిలోల బరువుగా తోస్తోంది

ఎలాగైనా ఈ రోజు ఆ కంచం అమ్మేసి వచ్చిన డబ్బుతో కుట్టుమిషను కొనేయమని అమ్మ ఎందుకంత మొండి కేసిందో అతని కర్థం కాలేదు.

వెండికంచం తీసుకొని పదిహేను వంద లిచ్చాడు శెట్టి.

జీవితమంతా కలిసి కలబోసుకొన్న అనుభూతుల ఖరీదు పదిహేను వందలు! రక్తంలో రక్తం ప్రాణంలో ప్రాణం అయి బతికిన రెండు హృదయాల ప్రేమ ఖరీదు పదిహేను వందలు! ఎన్నో కష్టాలనీ, కన్నీళ్లనీ, ఆనంద భాష్పాలనీ తనలో కరిగించు కొన్న ఆ వెండికంచం ఖరీదు 1500! జేబులోని డబ్బుతో తల్లికి పళ్ళూ, టానిక్కులూ, మందులూ కొని సాయంత్రం మిషిన్ కొనచ్చులెమ్మని ఇంటికి బయల్దేరాడు గోపాలం

* * *


ఇంటికి అల్లంత దూరంలో ఉండగానే ఇంటిముందరి గుంపునిచూసి గోపాలం గుండె గుభిల్లు మంది. అప్రయత్నంగానే చేతిలోని సంచీ జారిపోయింది సంచిలోని పళ్ళన్నీ చెల్లాచెదురై పోయాయి మందు సీసాలు పగిలి మందులు మట్టిలో ఇంకి పోయాయి. దడదడలాడే గుండెతో ఇంట్లో కడుగు పెట్టాడు గోపాలం

"ఏమండీ!" ఇంట్లోంచి పరిగెత్తుకు వొచ్చి చుట్టుకుపోయింది సుశీల.

వీధరుగు మీద అమ్మ! మెడ వరకు తెల్లటి దుప్పటి కప్పుకొని తండ్రిని చేరుకొన్నానన్న నిశ్చింతతో ఆకాశం వైపు చూస్తూ— భోరుమంటూ అమ్మ కాళ్ళమీద వాలిపోయాడు.

అరగంట తర్వాత ఇద్దరికీ దుఃఖపు ఉధృతం కాస్త తగ్గాక ఎక్కిళ్ళ మధ్య చెప్పింది సుశీల.

"ఏమండీ, కంచం తీసుకొని మీరు బజారుకి వెళ్లారుగా! అత్తయ్యగారికి భోజనానికి టైమైన వెంటనే మామూలు గానే భోజనానికి రమ్మని పిలిచాను. ఇవాళ



గ మ ని క

వ్యక్తుల పేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరు పైన లేదా కార్డుపైన ఉదహరిస్తూ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి పంపండి.

సం.

తడిగుడ్డ – ఆకురాయి

ఊరకే పొగిడేవాడు –
తడిగుడ్డతో గొంతు కోసేవాడు !

అణువణువునా విమర్శించే వాడు –
ఆకురాయిలో సాన పట్టేవాడు !!

– దొడ్లంకి వెంకట్రావ్

'వెండి కంచం'

ఆకలి లేదమ్మా, అజీర్తి చేసిందమ్మా అంటూ ఏవేవో సాకులు చెప్పి తప్పించుకో జూశారు. నేనే బలవంతంగా వంటింట్లోకి లాక్కొచ్చి మన కంచు కంచంలో అన్నం వడ్డించాను. అన్నం కలుపుకొని ఎలాగో బలవంతంగా ఎత్తినట్టు చెయ్యెత్తి ముద్ద నోట్లో పెట్టుకొన్నారు అంతే!

"ఏమండీ అలా కోపంగా చూడకండీ! మీరు పక్కన లేకుండా నేను తిండెలా తింటాననుకొన్నారండీ! అలా వెళ్ళిపోకండి" అని వెక్కివెక్కి ఏడవడం మొదలెట్టారు. నోట్లో అన్నముందిగా! పలమారింది .... ఉక్కిరిబిక్కిరయి పోయారు. నేను గాభరా పడి చల్లటి నీళ్ళు తేడానికి వాకిట్లోకి పరిగెత్తాను నే నలా వెళ్ళగానే రెండు ఎక్కిళ్ళ శబ్దం వినిపించింది పరిగెత్తుకు వొచ్చేసరికి ఆవిడ పీట పక్కన పడిపోయి ఉన్నారు ఆ తర్వాత . ఆ తర్వాత .." చెప్పలేనట్టు సుశీల భోరుమంది

* * *

"బాబూ!" మోకాళ్ళలో తల దాచుకొని నిర్జీవంగా కూర్చొన్న గోపాలం తలెత్తాడు

ఆ రోజుతో పదకొండు రోజుల కర్మకాండ పూర్తయింది కర్మకాండ జరిపించిన బ్రాహ్మణుడు ఎదురుగా నిల్చొని ఉన్నాడు.

'ఓహో మీకు డబ్బులియ్యాలి కదూ!' జేబులోంచి వందరూపాయల నోటు తీసి అందించాడు. బ్రాహ్మడు నిష్క్రమించాడు అది పదిహేను వందల రూపాయల్లో ఆఖరి నోటు!

గోపాలం తేలిగ్గా నిశ్వసించాడు కళ్ళు తుడుచుకొంటూ! ★

శ్రీరస్తు – శ్రీ త్రిపురసుందరీ పరశివాభ్యాంనమః



ఆంధ్రపత్రిక



రుధిరోద్గారినామసంవత్సరపూర్ణశాస్త్రీయపంచాంగము



'దైవజ్ఞచిన్తామణి' శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి,

'భాషాప్రవీణ' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణించబడినది

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో వెలువడినది

ఏజంటుద్వారా విడిప్రతి వెల రూ. **4-00**

రిజిస్టర్డు బుక్ పోస్టులో పంపుటకు రూ. **7-00** లను

ఈ దిగువ చిరునామాకు **M. O.** పంపండి.

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధినగరం, విజయవాడ – 3

హైదరాబాదు నోట్‌బుక్

కాంగ్రెసేతర ప్రభుత్వం తొలిబడ్జెట్ :

ఒక తరం పైగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ నుంచి అధికారాన్ని హస్తగతం చేసుకున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మార్చి 9 న రాష్ట్ర విధాన మండలిలో తొలి బడ్జెటును ప్రతిపాదించింది. ఆర్థికమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు ఉభయ సభలలో బడ్జెటును ప్రతిపాదించారు. ఈబడ్జెటులో రాబడి 2228 78కోట్లు వ్యయం 2324,18 కోట్లు. లోటు 95 40 కోట్లు. రెవెన్యూ లంచ నాల్లో లోపాలను సవరించి వసూళ్లను సక్రమంగా చేసి, ఖర్చు తగ్గించి, అనవసరులను సమీకరించడం ద్వారా లోటును భర్తీ చేయ దలచామని ఆర్థిక మంత్రి తెలిపారు. జాతీయ అంతర్జాతీయస్థాయిలో తెలుగువారికి మున్నెన్నడూ లేనిగుర్తింపు, గౌరవం 1983 వ సంవత్సరంలో కలిగాయని, ఇది ప్రజాస్వామ్య చరిత్రలోనే అపూర్వమని ఆయన అన్నారు. హరిజన, గిరిజన, బలహీన వర్గాల సంక్షేమంకోసం గత ప్రభుత్వం కేటాయించిన నిధులను ఇబ్బడిగా పెంచడమే కాక విద్యకు, వైద్యానికి, పాఠశాలలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకానికి, తమ ప్రభుత్వం పదిహేను సూత్రాల కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్య మిస్తామని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ ఐకి భీమన్న గుడ్‌బై :


రాష్ట్ర విధాన పరిషత్తులోకాంగ్రెస్ ఐ సభ్యుడు, కవి, పద్మశ్రీ డాక్టర్ బోయి భీమన్న కాంగ్రెస్ ఐ పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెసును అంటిపెట్టుకొన్న 72 సంవత్సరాల డాక్టర్ భీమన్న కాంగ్రెస్ నుంచి వైదొలగారంటే ఎంత ఆవేదనకు గురి అయి వుంటారో మనం ఊహించుకోవచ్చు. స్వాతంత్ర్యోద్యమంతో గాని, జాతీయతతోగాని ఏలాటి సంబంధమూ లేని మధ్యంతర రాజకీయా జీవులు కాంగ్రెస్‌లో ప్రవేశించి పెత్తనం చెలాయించడం డాక్టర్ భీమన్నలాటి అప్పటమైన గాంధీయునికి కష్టంగా వుండడం సహజం. కనుకనే కాంగ్రెస్ ఐ నుంచి వైదొలగి ఇండిపెండెంటుగా కూర్చోడానికి నిర్ణయించుకొని, తదనుగుణంగా తమకు విడిగా స్థానం కేటాయించాలని పరిషత్తు అధ్యక్షునికి అభ్యర్థన పంపారు.

పద్మావతీ పరిణయం :

వేంకటేశ్వరుని వైభవాన్ని కళాకారులు వివిధ రూపాలతో, వివిధ నాట్యరీతులతో కీర్తిస్తున్నారు. ఫిబ్రవరి 25 న త్యాగరాజ గానసభలో శ్రీమతి సి. సుందరమ్మ అన్నమాచార్య కీర్తనలతోనే 'శ్రీనివాస వైభవం' అనే సంగీత రూపకాన్ని వీనుల విందుగా వినిపించారు. శ్రీమతి వేదవతి ప్రభాకరరావు సుమధుర కంఠంతోడయింది. విజయనగర్ కాలనీ నృత్యాంజలి బాలికలు 16 వ వార్షికోత్సవం సందర్భంగా మార్చి 2 వ తేదీన రవీంద్రభారతిలో 'పద్మావతీ పరిణయం' నృత్య నాటికను ప్రదర్శించి ప్రేక్షకులను ఆనందపరిచారు. ప్రదర్శనానంతరం జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ పి ఎస్. ఆర్. అప్పారావు, ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి శ్రీ కె. పున్నయ్య ఆశీర్వదించిన ఆస్థాన నాట్యాచార్యులు నటరాజ రామకృష్ణ నృత్యాంజలి బాలికల నైపుణ్యం ప్రశంసిస్తూ, వారు రాష్ట్రమంతటా మెప్పుపొందాలన్నారు. నృత్యాంజలి నాట్య నిర్దేశకురాలు కుమారి జి. విశాలాక్షి ఈ సందర్భంలో తమ నాట్య గురువు శ్రీ నటరాజ రామకృష్ణను సన్మానించగా, ఆయన కళాకారులను సత్కరించారు. శ్రీ నటరాజ రామకృష్ణ 22 సంవత్సరాల క్రితం కార్వేటినగరంలో తమ బృందం ప్రదర్శించిన పద్మావతీ కల్యాణాన్ని ప్రస్తావించి, పద్మావతి తమ రాజవంశం ఆడపడుచు గనుక, రాజవంశ్యుల నగలతో పీతాంబరాలతో పద్మావతీ పాత్రధారిణి నృత్యం చేయాలని శ్రీ బి రామకృష్ణంరాజుగారు పట్టుబట్టారని మధుర స్మృతులు తెలిపారు. ప్రారంభంలో నృత్యాంజలి కార్యదర్శి శ్రీ జి. వి రామమూర్తి తమ సంస్థ 16 సంవత్సరాల ప్రగతిని వివరించారు. సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది శ్రీ కె వి. రమణారావు ధన్యవాదాలు సమర్పించారు. నృత్య నాటికను శ్రీ జి. వి రామమూర్తి గారు రచించారు. షడ్రుతువుల నృత్యాలను ఆయన కొత్తగా ప్రవేశ పెట్టారు. పద్మావతీ వేంకటేశ్వరుల పరిణయాన్ని ఆయన చెలికత్తెలతోనే చేయించారు. ఈ నృత్య నాటికలో పాల్గొన్న బాలికలందరూ ముఖ్యంగా కె వేనక (శ్రీనివాసుడు) పెద్దజ (పద్మావతి), కె. ప్రభాతలక్ష్మి (వకుళ) జి. అలకనంద (యక్షిణి) రాధికాయాదవ్ (యక్షుడు) తమ పాత్రలను చక్కగా నిర్వహించారు. శ్రీమతి విజయలక్ష్మి కన్నారావు మధురగానం, శ్రీ బాబూరావు బృంద ఆహార్యం ప్రదర్శనకు మరింత ఆహ్లాదం చేకూర్చాయి.

సరస్వతీదేవికి కిన్నెర సత్కారం :

కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ మార్చి 6 న తేదీన త్యాగరాజ గాన సభలో జరిగిన సమావేశంలో ప్రముఖ రచయిత్రి శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిని, ఆమె కథా సంపుటి 'స్వర్ణకమలాలు' కేంద్ర సాహిత్య అకాడమి బహుమతి పొందినందుకు సత్కరించింది అధ్యక్షత వహించిన డాక్టర్ దివాకర్ల వేంకటావధాని శ్రీమతి సరస్వతీదేవి సరళ శైలిని ప్రశంసించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి అమరేశ్వరి కిన్నెర ఆర్ట్స్ థియేటర్ ప్రచురించిన "పాతికేళ్ల తెలుగు సాంస్కృతిక రంగం" అనే 12 వ్యాసాల సంపుటాన్ని ఆవిష్కరించారు. ఆచార్య తిరుమల శ్రీమతి సరస్వతీదేవి రచించిన పిల్లల కథలను గురించి ప్రసంగించారు. శ్రీ కళా సుబ్బారావు ప్రసంగిస్తూ, దుండగులు త్యాగరాజ గానసభలో సీట్లను కోసి వేస్తున్నారని, ఇది చాల విచారకరమని, త్యాగరాజ గానసభ ప్రజల, ముఖ్యంగా కళాభిమానుల నిర్మాణాత్మక సహకారం కోరుతున్నదని ఆయన అన్నారు. శ్రీమతి సరస్వతీదేవి సన్మానానికి సమాధానం చెబుతూ, ప్రజల్లో సద్భావన కలిగించడమే తన రచనల లక్ష్యమని, నిజాం పాలనలో తెలుగుకు జీవితం అంకితం చేసి తెలుగు గ్రంథాలయాలు స్థాపించిన పెద్దల జీవితాలను, తేజోమూర్తులు, కరదీపికలు—అనే గ్రంథాలలో చిత్రించానని అన్నారు. కార్యదర్శి శ్రీ మద్దాలి రఘురాం వందన సమర్పణ పిదప, పద్మావతి, శశికళ శివ కూచిపూడి నృత్యం ప్రదర్శించారు.



హైదరాబాద్ నోట్‌బుక్

శీతల పానీయాలు :

ఇంకా ఉగాదే రలేదు. అప్పుడే ఎండలుమండి పోతున్నాయి. ఈ మండి ఎండలలో చల్లని పానీయాలతో గొంతు,కడుపూ చల్లబరచుకొందామని ఎవరైనా అనుకొంటారు. కాని ఆ అనుకోడం అంతతోనే ఆగి పోతుంది ఎందుకంటే సామాన్యుడు శీతలపానీయాలు తాగడానికి నోచుకోడు ఇక. వాటి ధరలు ఎండలతో పాటే మండిపోతాయి మరి! వాటి ధరలు వింటే కేవలం గొంతు కడుపే గాదు వళ్లంతా చల్లబడి పోతుంది. గోల్డ్ స్పాట్, లిమ్కా, థంమ్స్ అప్, థ్రిల్ వంటి పానీయాలు ఇక తాగాలంటే రెండు రూ రూపాయలకు పైగా చెల్లించవలసి వుంటుంది. 200 మిల్లి మీటర్ల ప్రతి సీసాకు బాటలింగ్ కంపెనీ 10 పైసలు పెంచుతుంది ఇదే సందు గదా అని చిల్లర వర్తకులు సీసాకు 50 పైసలు పెంచుతారు. ఎండకాలంలో జంట నగరాలల్లోను, తెలంగాణా ప్రాంతంలోను శీతల పానీయాలు రోజుకు లక్షా ఇరవై వేల సీసాలు, బిస్లెరీ సోడా సీసాలు 50 వేలు అమ్ముడు పోతాయుట. కొత్త కేంద్ర బడ్జెటు విధించిన పన్నువల్ల శీతల పానీయాలపై సుంకం 60 పైసల వరకు, సోడాపై 20 పైసల వరకు పెరుగుతుంది. కాని ఒక అదృష్టం గోలీ సోడా ఈ సుంకం పరిధిలోకి రాదు గనుక పెద్దలు కూడ సామాన్యుడి లాగ గోలీసోడా తాగే స్థితికి వస్తారు అప్పుడు గిరాకీ ఎక్కువ కావడంవల్ల దాని ధర కూడ పెరగవచ్చు. రాజకీయాలలో ఫెయిలయినవారికి ఇది మంచి అవకాశం.

ఉపశ్రుతి :

ఏమి సార్! నన్నయ భారతం అనువాదమను కున్నాం స్వతంత్ర గ్రంథమటగదా ఆస్థాన కవి చెప్పారు ఢిల్లీలో! — అనడిగారు నన్నోక ఢిల్లీ మిత్రుడు నేనేదో రహస్యం దాచానన్నట్టు నిష్ఠూరంగా అనువాదమని నన్నయ భట్టే అన్నారు. అవతారికలో తన అనువాద పద్ధతినంతా చెప్పుకొన్నారు. భారతం వ్యాసోపజ్ఞమనే అన్నారు. ఎరి స్వతంత్ర మెట్లాగండీ? — అనడిగాను వినయంగా. బోనులో నిలబడ్డ నిందితుడిలా అయితే ఆస్థాన కవి అబద్ధమాడుతా రంటారా?—అని ఆయనమరింత గట్టిగా అడిగాడు. అందుకే అన్నాడండీ శ్రీశ్రీ. ఏది సత్యం, ఏదసత్యం ఓ మహాత్మా, ఓ మహర్షీ? అని. నిజం తేల్చడం కష్టం— అన్నారు మా ఉభయమిత్రులు నొరొకరు.

—తిరుమల రామచంద్ర

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు

తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

– సంపాదకుడు

అవీ... ఇవీ... అన్నీ...

శ్రీ సాయీ శతకము

రచయిత :— శ్రీ నందనవనం వెంకట సుబ్బరామయ్య శర్మ, 21 పేజీలు. ప్రతులకు : రచయిత పేర, నందనవనం (పో ఆ)—523121 అన్న చిరునామాకి వ్రాయాలి.

శ్రీ వీరబ్రహ్మేంద్ర సుప్రభాతమ్

రచయిత: — డా. కొండవీటి వేంకట కవి. 34 పేజీలు. ప్రతులకు : బ్రహ్మంగారి మఠము, కందిమల్లయ పల్లె, బద్వేలు తాలూకా— కడప జిల్లా — 516503.

చీకటి మెరుపులు

కవితా సంపుటి :— రచన : శ్రీ ఆచార్య తిరుమల. వెల : పది రూపాయలు. ప్రతులకు : రచయిత పేర, చైతన్య కళాశాల, సుల్తాన్‌బజార్, హైదరాబాదు—1 అన్న చిరునామాకు వ్రాయాలి.

సంఘ జీవి శతకము

రచన :— శ్రీ సవ్వప్ప గారి ఈరన్న. వెల : రెండు రూపాయలు. 26 పేజీలు. ప్రతులకు : రచయిత పేర, మొలగవల్లి కొట్టాల — ఆలూరు తా. కర్నూలు జిల్లా.

శ్రీ సాయినాథ కరావలంబ స్తోత్రమ్

రచన :— శ్రీ బాపట్ల వేంకట పార్థసారధి. వెల : ఒక్క రూపాయి. పేజీలు : 14. ప్రతులకు : రచయిత పేర, శ్రీ సాయి నిలయమ్, చెరువు — 522113 అన్న చిరునామాకు వ్రాయాలి.

భగవాన్ శ్రీ రమణ జీవకారుణ్యము

సేకరణ :— శ్రీ కస్తూరి వెంకట రామారావు. వెల : ఒక్క రూపాయి. 38 పేజీలు. ప్రతులకు : శ్రీ కస్తూరి వెంకట రామారావు, విద్యానగర్, విశాఖపట్నం—3.

గ ప్ చి ప్

చిలక పలుకులు : సంపాదకుడు : శ్రీ చొక్కాపు వెంకట రమణ. 23 పేజీలు. వెల: 4 రూపాయలు. ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ బాలల అకాడెమి, బర్కత్ పురా, హైదరాబాదు — 27.

వేగుచుక్క

కీ. శే. కందుకూరి వీరేశలింగం పంతులుగారి జీవిత పరిచయం. రచన. ఎన్. మంగాదేవి. వెల: రెండు రూపాయలు. 36 పేజీలు. ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ బాలల అకాడెమీ, బర్కత్‌పురా, హైదరాబాదు —27.

నెఫ్జా నాటకోత్సవాలు

నెఫ్జా నాటకోత్సవాలు, ఏప్రిల్ 20 నుండి 24 వరకు అఖిల భారత స్థాయిలో జరుగుతాయి. నాటకాలు, నాటికలు ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తారు. ప్రముఖ పాత్రికేయులకు, సినీ నటీ నటులకు సన్మానాలు జరుగుతాయని తెలియ చేస్తున్నారు. వివరాలకు నెఫ్జా, వియర్ అనితా హాల్, నెల్లూరు—3.

నాటిక, ఏకపాత్రాభినయముల పోటీలు

శ్రీ నవ్యకళానికేతన్ అధ్యక్షులు శ్రీ కోటా నరసింహ్మారవ్, శ్రీ యల్ డి ప్రభాకర్‌గార్లు ఖుటీవల అత్యవసర సమావేశము ఏర్పాటుచేసి, రాష్ట్ర స్థాయి కళాపరిషత్ జరపాలని నిర్ణయించారు ఈ పోటీలో స్థానికులకు ప్రవేశం లేదు. మే నెల మొదటివారంలో జరిగే ఈ పోటీలలో పాల్గొన దలచినవారు కార్యదర్శి, శ్రీ నవ్యకళా నికేతన్, 13/7, బి. కె యం. స్ట్రీట్, కడప కు రాయాలి.

బరంపురం 'వికాసం' వార్షికోత్సవం

బరంపురంలోని ప్రఖ్యాత సాహితీ సంస్థ వికాసం తన పన్నెండో పుట్టిన్రోజు పండుగని 27 ఫిబ్రవరి '83 వ తేదీన శోభాయమానాగా జరుపుకుంది.

ఉదయం వికాసం సభ్యులు, సాహితీమిత్రుల ప్రత్యేక సహితీ సమావేశానికి అధ్యక్షులు శ్రీ దేవరకొండ సహదేవరావు స్వీయ రచనా పటనంతో పాటు శ్రీ యండమూరి వీరేంద్రనాద్, శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తిగార్లతో ఇష్టాగోష్ఠి జరిగింది

స్వీయరచనా వికాసాన్ని శ్రీ స్వామి నిర్వహించేరు. శ్రీమతి విజయలక్ష్మి, శ్రీ కాంతారావులు పాటలు పాడి ఉల్లాసాన్ని కలిగించేరు.

సాయంత్రం బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగింది. కార్యదర్శి శ్రీ స్వామి వార్షిక నివేదిక సమర్పించారు. సభ్యురలు దేవి వ్యాఖ్యాతగా వ్యవహరించేరు. సహ కార్యదర్శి శ్రీ కె. నా. రా. ధన్యవాదా లర్పించారు.

బరోడా ఆంధ్ర సమితి


బరోడా ఆంధ్ర సమితి కాలేజీ విద్యార్థుల కోసం 1982 డిసెంబరులో నిర్వహించిన కథల పోటీలో క్రింద ఉదహరించిన కథలు బహుమతులకు ఎన్నిక చేయబడ్డాయని సమితి అధ్యక్షులు డా. కూకట్ల కోటేశ్వరరావు తెలియ చేస్తున్నారు.

మొదటి బహుమతి :—(300 రూపాయలు) "గురు దృష్ణ" శ్రీ జి. విజయ సారధి, గుంటూరు మెడికల్ కాలేజి, గుంటూరు.


రెండవ బహుమతి :— (200 రూపాయలు) 'కూటికి కొరగాని విద్య' కుమారి ఎస్ ఉమాదేవి గవర్నమెంట్ కాలేజి, మంచిర్యాల.

కన్సొలేషన్ బహుమతి :— (100 రూపాయల) 'హోట్లన్నీ పోలయినాయ్' శ్రీ జె. ప్రేమచంద్. శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్శిటీ, అనంతపురం.

కన్సొలేషన్ బహుమతి :— (100 రూపాయలు) 'ఎక్కడున్నావు గొంగళీ' కుమారి ఎ. పద్మజ, వి. ఆర్. కాలేజి, నెల్లూరు. ★



Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.



రూ. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి
ఏవన్ మిక్సర్-గ్రైండర్ క్విజ్ పోటీ
1వ బహుమతి టి.వి. లేదా రూ 2,500/- నగదు.
2వ బహుమతి టేప్ రికార్డర్ లేదా రూ. 1000/- నగదు.
3వ బహుమతి 100 ఏవన్ బహు ఉపయోగకారి కిచెన్ మెషీన్‌లు 280/-కి తగ్గింపు రేటుపైన లేదా 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్లు 180/-
ఇది అమ్మకాల ప్రోత్సాహక పథకం భారత దేశమంతటా మా ఏవన్ మిక్సర్‌ని ప్రజాదరణ పొందేట్టు చేయడమే దీని ధ్యేయం.
ఈ క్రింది మూడు లైనులలో మేము పదకొండునుంచి 19 వరకు అంకెలను, ఎటునుంచి కూడినా మొత్తం నలభైఅయిదు వచ్చే విధంగా ఉపయోగించాము.
పన్నెండు పదిహేడు పధహారు
పందొమ్మిది పదిహేను పదకొండు
పధ్నాలుగు పదమూడు పద్దెనిమిది
మీరు చేయవలసినది :-
అదే విధంగా మీరు పన్నెండు నుంచి ఇరవై వరకు అంకెలను మూడు లైనులలో, ఎటు వైపు నుంచి కూడినా నలభై ఎనిమిది వచ్చే విధంగా ఉపయోగించవచ్చును. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి
AVON
మిక్సర్
గ్రైండర్
గ్రేటర్
విప్పర్
నిబంధనలు, షరతులు : ఒక కుటుంబం నుంచి కేవలం ఒక ఎంట్రీ మాత్రమే ఆమోదిస్తారు తెల్ల కాగితం మీద లేదా పోస్ట్ కార్డు మీద కూడా వ్రాసి ఎంట్రీ పంపించవచ్చును. సరియైన సొల్యూషన్‌లకు బహుమతి యిస్తారు ఫలితాలు నిర్ణయమైన వెంటనే విజేతలకు తెలియబరుస్తారు యాజమాన్యం వారి నిర్ణయం తుది నిర్ణయం మీ ఎంట్రీని 15 రోజుల్లోగా పంపించండి
మీ చిరునామా ఇంగ్లీషులో లేదా హిందీలో మాత్రమే వ్రాయండి
NATIONAL TRADING COMPANY
8996, Shidipura Karol Bagh New Delhi - 5.

దావణగెరె

అందించిందే సమ్మేళనతో నూతన సరళి కల్పన!



*టెరీన్ — కేళీవారి రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్

దావణగెరె

ఫ్యాషన్ వస్త్రములు

ది దావణగెరే కాటన్ మిల్స్ లిమిటెడ్
హనుమంతప్ప బిల్డింగ్స్, చిత్రదుర్గ రోడ్,
దావణగెరే 577 002.

షోరూములు :
కావేరి భవన్, బెంగుళూరు-560 009.
దాజీబాన్ పేట్, హుబ్లి-580 020.
చిత్రదుర్గ రోడ్, దావణగెరే-577